నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 15 నవంబర్ 2025 23 పేజీలు

సూర్య www.suryaa.com 19వ వసంతంలోకి







# మూగబోయిన పల్లెలు

- అశావాహుల ఆశలపై నీళ్లు
- నిరాశలో ఆశావాహులు
- ఎలక్షన్ నోటిఫికేషన్ కోసం ఎదురుచూపులు

సూర్య కోనరావుపేట

స్థానిక ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు ఆమోదించి, గవర్నర్ ఆమోదించడానికి బిల్లు పంపడంతో పెండింగ్ ఉన్న విషయం పాఠకులకు విదితమే.దీంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీవో నెంబర్ 9 ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు సిద్ధమైంది. మొదటి రోజు నామినేషన్లు నమోదు కాగా ఎట్టకేలకు హైకోర్టు నాలుగు వారాల పాటు స్టే విధించడంతో పల్లెల్లో అప్పుడే మొదలైన ఎన్నికల సందడి తుస్సుమంది. దీంతో ఒక్కసారిగా పల్లెలు మూగబోయాయి. ఒక పక్క ఆశావాహుల్లో నిరుత్సాహం నెలకొంది. దీంతో గ్రామాల్లో ఒక్కసారిగా నిశ్శబ్ద వాతావరణం ఏర్పడింది.

- ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై ఉత్కంఠ..

ప్రస్తుతం ప్రభుత్వం బీసీలకు 23 శాతం ఉన్న రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ జీవో జారీ చేసి దానికనుగుణంగా సీట్లు ప్రకటించింది. తాజాగా కోర్టు తీర్పు నేపథ్యంలో గతంలో బీసీలకు ఉన్న 23 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలు నిర్వహిస్తే 19శాతం మేర బీసీలకు సీట్లు తగ్గనున్నాయి.పాత రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు నిర్వహిస్తే బీసీల్లో 19శాతం సీట్లు తగ్గి అంతే మొత్తంలో జనరల్ సీట్ల (మిగతా 2లో)

## లక్ష్యసాధనకు కఠోరంగా శ్రమించాలి..

- ధ్యాస అంతా చదువుపైనే కేంద్రీకరించాలి..
- అనవసర విషయాలను పట్టించుకోవద్దు..
- బాలల దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాన్ని సాధించేందుకు నిత్యం కఠోరంగా శ్రమించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. బాల బాలికలు నిత్యం చదువుపైనే ధ్యాస పెట్టాలనీ, అనవసర విషయాలను పట్టించుకోవద్దనీ సూచించారు.కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాజీ ప్రధాని స్వర్గీయ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాలల దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై ఇంట్రెస్ట్ చూపాలని బాధ్యతయుతంగా క్రమశిక్షణతో చదువుతూ మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. లక్ష్యాన్ని సాధించేవరకు పట్టుదలతో ముందుకెళ్లాలని పేర్కొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ చిన్నారులు (మిగతా 2లో)



## అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- జీజీహెచ్ సిరిసిల్లపై సమీక్ష సమావేశం

2లో

సూర్య రాజన్న సిరిసిల్ల



బ్లూ కోల్ట్స్ విభాగంలో పురుషులతో సమానంగా

## రాణిస్తున్న మహిళా పోలీసు కానిస్టేబుళ్లు

- ఆత్మస్థైర్యంతో ముందుకు సాగుతున్న మహిళా పోలీసులు
- కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం

సూర్య కరీంనగర్ ప్రతినిధి 8లో



# మూగబోయిన పల్లెలు

**(మొదటి పేజీ తరువాయి)**

సంఖ్య పెరుగనుంది. మొత్తంగా స్థానిక ఎన్నికలపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది.

### - నిరాశలో ఆశావహులు..

స్థానిక సంస్థల ఎన్నికలకు హైకోర్టు బ్రేక్ వేసిన నేపథ్యంలో ప్రధాన పార్టీల కేడర్ ఆశావాహుల్లో తీవ్ర నైరాశ్యం నెలకొంది. పంచాయతీ పాలకవర్గాలు, జడ్పీటీసీ, ఎంపీటీసీల పదవీ కాలం పూర్తయ్యి యేడాదిన్నర కాలం గడిచింది.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ జీవో విడుదల చేయడంతో బీసీ సుధీర్ఘకాలంగా ఎన్నికలకు కోసం ఆశావాహులు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం వర్గాలకు దక్కేస్థానాల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. ఎన్నికల నోటిఫికేషన్ సైతం విడుదలకావడంతో పెద్ద సంఖ్యలో ఆశావాహులు ఎన్నికలకుసిద్ధమయ్యారు. తాజాగా ఎన్నికల నిర్వహణ నిలిచిపోనుండటం ఆశావాహులు,ప్రధాన పార్టీలు కేడర్ లో నైరాశ్యాన్ని నింపింది. కోర్టు తీర్పు ప్రకారం కనీసం నెల రోజుల తర్వాతే ఎన్నికల నిర్వహణపై స్పష్టత వచ్చే అవకాశం కనిపిస్తోంది.ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా బీసీలకు రిజర్వేషన్లపై కోర్టులో తేలేవరకు వేచి చూస్తారా.. అన్నదానిపైనే ఆసక్తి నెలకొంది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందోనన్న చర్చ గ్రామాల్లో కొనసాగుతోంది.తమఆయా గ్రామాల్లో ఎన్నికల వాతావరణం నెలకొంది. దీంతో ఆశావాహులు తమ తమ మద్దతుదారులతో కలిసి నామినేషన్లు కూడా వేశారు. దీంతో స్థానిక సంస్థలఎన్నికలకు బ్రేక్ పడిపోయింది. రెండేళ్లుగా స్థానిక సంస్థల ఎన్నికల బరిలో నిలువాలనుకున్న వారి ఆశలపై నీళ్లు చల్లినట్లయ్యింది. కొద్దిరోజులుగా అధికారయంత్రాంగం ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, సిబ్బందికి శిక్షణ, రిజర్వేషన్ల ప్రకటన, ఎన్నికల షెడ్యూల్ పై కసరత్తు చేసి పెట్టారు. హైకోర్టుతీర్పుతో ఆశావాహుల ఆశలకుమరోసారి నిరాశ ఎదురైంది. ప్రభుత్వంనిర్ణయం కోసం ఆశవాహులు ఎదురుచూడక తప్పడం లేదు.

# లక్ష్యసాధనకు కఠోరంగా శ్రమించాలి..

**(మొదటి పేజీ తరువాయి)**

ఎంజాయ్ చేస్తూ చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల నమ్మకాన్ని మమ్ము చేయకుండా మంచి పేరు తీసుకురావాలని కోరారు. అత్యుత్తమ ఫలితాలను సాధించాలని సూచించారు.ఈ వేడుకల్లో బాలభవన్ బాలసాధనం కేజీబీవీ సంక్షేమ ట్రస్ట్ విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు కలెక్టర్, పోలీస్ కమిషనర్, జడ్జ్, టీచరు, రైతు, డాక్టరు, అడ్వకేట్ వృత్తి నిర్వహించి ప్రజలకు వారు ఏ విధంగా సేవలందిస్తారో అవగాహన కల్పించారు. అద్భుతమైన ప్రతిభ కనబరిచి ఆహుతులను ఆకట్టుకున్నారు. ఇందులో ప్రతిభ చూపిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే జిల్లా సంక్షేమ అధికారి సబిత సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ ధనలక్ష్మి జెసిబిఓ కృపారాణి డి సి పి ఓ పర్వీన్ 1098 జిల్లా కోఆర్డినేటర్ ఆవుల సంపత్ సిడిపివోలు పలువురు అధికారులు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల లక్ష్యం పూర్తి చేయాలి

## - అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఆదేశం

**సూర్య తిమ్మాపూర్**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని మానకొండూర్ ఎమ్మెల్య డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిపై వివిధ శాఖల అధికారులపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మానకొండూర్ నియోజకవర్గం పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల ప్రగతిని మండలాల వారీగా సమీక్షించారు. పనుల్లో జరుగుతున్న జాప్యంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జరిగేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. గ్రేడింగ్ పూర్తయిన ఇళ్లను వెంటనే ప్రారంభించి లబ్ధిదారులకు అందించాలని అధికారులను ఆదేశించారు. పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, ఇళ్ల నిర్మాణాల దశల ప్రకారం లబ్ధిదారుల ఖాతాల్లో బిల్లులు జమ చేయాలన్నారు. సాంకేతిక సమస్యలేవైనా ఉంటే వెంటనే వాటిని పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు. ఈ సమావేశం లో తహసీల్దార్లు టి.నరేందర్ గన్నేరువరం, ఎంఏ ఫారుఖ్ (ఇల్లంతకుంట), కె.శ్రీకాంత్ (బెజ్జంకి), ఎంపీడీలు వరలక్ష్మి, ఎన్.ఆర్.మల్హోత్ర, ఏ.శ్రీనివాస్, కె.ప్రవీణ్, వై.శశికళ, మానకొండూర్, శంకరపట్నం మండలాల డెప్యూటీ తహసీల్దార్లు ఎం.సమ్మయ్య, కె.పార్థసారథి, గృహనిర్మాణ సంస్థ సిద్దిపేట జిల్లా పీడీ టి.శ్రీనివాస్, డిప్యూటీ ఈఈలు శంకర్, కె.ముజాఫరుద్దీన్,ఎం.రవళి,పి.శ్రీజా, డి.మహేశ్, కె.రాజు తదితరులు పాల్గొన్నారు.





# అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ చేపట్టిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ (జీజీహెచ్) పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ రోజూ ఓపీ, అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వివిధ వార్డుల్లో రూఫ్ లీకేజీకి మరమ్మత్తు పనులు, పోస్ట్ ఆపరేటివ్ వార్డు ఆధునీకరణ, పెయింటింగ్, ఏసీ, మరుగుదొడ్ల మరమ్మత్తు, మెష్ డోర్స్ ఏర్పాటు, మెటర్నిటీ వార్డులోని ఓపీ వద్ద పెయింటింగ్, మెష్ డోర్స్ ఏర్పాటు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఇంకా ఔట్ పేషెంట్ మేల్ వార్డు మందులు తీసుకునే వద్ద షెడ్ ఏర్పాటు, అదనంగా నల్లా కనెక్షన్లు, ఆక్సిజన్ స్టోరేజ్ గదిలో పలు అభివృద్ధి పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. టీజీఎంఎస్ఐడీసీ ఆధ్వర్యంలో ఆయా అభివృద్ధి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఖాళీగా ఉన్న గైనకాలజిస్ట్ పోస్టులను భర్తీ చేయాలని సూచించారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. సభ్యత్వ నమోదు పెంచాలని, వైద్యులు, సిబ్బంది, ఆయా శాఖల అధికారులతో నమోదు చేయాలని సూచించారు. సమీక్షలో జీ జీ హెచ్ సూపరిండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరి, డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ చికోటి సంతోష్ కుమార్, డీఎంహెచ్ఓ డాక్టర్ రజిత, డీసీ హెచ్ ఎస్ డాక్టర్ పెంచలయ్య, వైద్యులు ఆవాస్ గౌరీ, ఎం లక్ష్మీనారాయణ, సుగుణ ప్రసాద్, ఐఎంఏ ప్రెసిడెంట్ శోభారాణి, ఆర్ ఎం ఓ డాక్టర్ కపిల్ సాయి, లయన్స్ క్లబ్ బాధ్యులు నాగుల సంతోష్, రెడ్ క్రాస్ బాధ్యులు వేణు, టీజీఎంఎస్ఐడీసీ ఈఈ విశ్వ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


**NOTICE**

Before the Sole Arbitrator appointed under section 84 of the Multistate credit Co-op Society Act 2002 Shri**. A.R.RATHI.**

Disputant: Godavari Urban Multistate Credit Co-Op Society Ltd, Nanded M.S.C.S/C.R/818/2013.

**VERSUS**

**Opponents:Mukundu Srinivas s/o: Ramulu and Others**

| Sr.No. | Case No | Name of Opponent | Name and Address of opponent to whom summons has been served | Date | Amount of Claim |
|---|---|---|---|---|---|
| 1. | ARBI/JGT296/2024 | **1. Mukundu Srinivas s/o: Ramulu** R/0.8-1-91, Peddamma wada, Mallial Mandal, Tq, Dist:Jagityal. | **2. Mukundu Kavya w/o: Srinivas** R/0.8-1-91, Peddamma wada, Mallial Mandal, Tq, Dist:Jagityal. **3. Uppula Naresh kumar s/o:Arjun** R/0.8-1-10, Peddamma wada, Mallial Mandal, Tq, Dist: Jagityal. | **22/11/2025** | **Rs.31,89,933/-** |

It is to inform you that Central Government of India under their Notification has empowered State of Maharashtra by Commissioner for Co-operation. I have been appointed as Sole Arbitrator for Godavari Urban Multistate Credit Co-operative Society Ltd; Nanded, State of Maharashtra under the powers conferred by notification on dated 24/02/2003. You are directed to appear on 22/11/2025 at 12:00 o'clock in the afternoon and file defence in person or through Advocate before Arbitral Officer Godavari Urban Multistate Credit Co-operative Society Ltd, Nanded, Sahakarsurya, 2nd Floor, Opp. MSEB Stores, Purna Road, Taroda Naka, Nanded-431605.

By virtue of this paper proclamation it is to inform you (opponent) that, on or before above mention date of proceeding the opponent should change their respective address as required. If you do not appear and fail to file your defence on or before on the above date, the claim will be heard and decided ex-parte in your absence.

**A.R.RATHI.**
**ARBITRATOR**

Seal of Arbitral Tribunal



**NOTICE**

Before the Sole Arbitrator appointed under section 84 of the Multistate credit Co-op Society Act 2002 Shri**. A.R.RATHI.**

Disputant: Godavari Urban Multistate Credit Co-Op Society Ltd, Nanded M.S.C.S/C.R/818/2013.

**VERSUS**

**Opponents:Chella Mallesham s/o: Rajam and Others**

| Sr.No. | Case No | Name of Opponent | Name and Address of opponent to whom summons has been served | Date | Amount of Claim |
|---|---|---|---|---|---|
| 1. | ARBI/MET304/2024 | **Chella Mallesham s/o: Rajam** R/o.4-139/1, Rangapeta, Sarangapur Mandal, Dist:Jagityal. | **3.Mohammad Faqruddin ahamad ali** R/o.2-77, Latchakkapet, Nagnur | **22/11/2025** | **Rs.18,42,930/** |

It is to inform you that Central Government of India under their Notification has empowered State of Maharashtra by Commissioner for Co-operation. I have been appointed as Sole Arbitrator for Godavari Urban Multistate Credit Co-operative Society Ltd; Nanded, State of Maharashtra under the powers conferred by notification on dated 24/02/2003. You are directed to appear on 22/11/2025 at 12:00 o'clock in the afternoon and file defence in person or through Advocate before Arbitral Officer Godavari Urban Multistate Credit Co-operative Society Ltd, Nanded, Sahakarsurya, 2nd Floor, Opp. MSEB Stores, Purna Road, Taroda Naka, Nanded-431605.

By virtue of this paper proclamation it is to inform you (opponent) that, on or before above mention date of proceeding the opponent should change their respective address as required. If you do not appear and fail to file your defence on or before on the above date, the claim will be heard and decided ex-parte in your absence.

**A.R.RATHI.**
**ARBITRATOR**

Seal of Arbitral Tribunal



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

శనివారం 15 నవంబర్ 2025



# యూ డైస్, అపార్ అప్డేట్ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలి

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ - కేజీబీవీల్లో కావాల్సిన వసతులపై ఆరా**



**సూర్య, రాజన్న సిరిసిల్ల**

అన్ని విద్యాలయాల్లో యూ డైస్ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. యూ డైస్, అపార్, రెసిడెన్షియల్ విద్యాలయాలు, కేజీబీవీలు తదితర అంశాలపై కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు.జిల్లాలో వివిధ విద్యాలయాలు 628 ఉన్నాయని, అన్ని స్కూళ్లలో యూ డైస్ ప్రక్రియ, అపార్ అప్డేట్ 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. బర్త్ సర్టిఫికెట్ జారీలో ఏమైనా ఇబ్బందులు ఉంటే సంబంధిత ఆర్డీవో, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ ప్రక్రియ వంద శాతం పూర్తి చేస్తే ప్రతి ప్రభుత్వ పథ కం అమలు, వసతుల కల్పన, సిబ్బంది నియా మకం, నిధుల మంజూ రుకు ఎంతో కీలకమని తెలిపారు. స్కూల్స్, కాలేజీల బాధ్యులు ప్రణాళిక ప్రకారం పనిని పూర్తి చేయాలని ఆదేశించారు. ఇటుక బట్టీలు, రైస్ మిల్లులు, క్వారీలు తదితర స్థలాల్లో పనిచేస్తున్న కూలీల పిల్లలకు వర్క్ సైట్ స్కూల్స్ ఏర్పాటు చేయాలని, ఆ పిల్లలకు విద్యను అందించాలని, కావలసిన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. బాల కార్మికులు, బిక్షాటన చేస్తూ పిల్లలు కనిపించకూడదని స్పష్టం చేశారు. కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో విద్యార్థుల సంఖ్యపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? కావాల్సిన వసతుల పై ఆరా తీశారు. పూర్తి స్థాయిలో ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని సూచించారు. ప్రతి విద్యాలయంలో సీసీ కెమెరా పెట్టాలని పేర్కొన్నారు.సమావేశంలో జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్, డీటీ డబ్ల్యూఓ సంగీత, జీసీడీఓ పద్మజ, మైనార్టీ సంక్షేమ అధికారి భారతి, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, కేజీబీవీల ఎస్ఓలు, ఈఎంఆర్ఎస్ ప్రిన్సిపాళ్ళు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో బిఆర్ఎస్ నాయకుల కుట్రలు కుతంత్రాలు తిప్పి కొట్టిన ప్రజలు

**- నవీన్ యాదవ్ గెలుపుపై... బోయినపల్లిలో సంబరాలు జరిపిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం...**

**సూర్య, బోయినపల్లి**

జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలిచిన సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టపాసులు పేల్చి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ జూబ్లీహిల్స్ సీట్ తమది కాకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 22 నెలల ప్రజా పాలనలో ప్రజలు ఆకర్షితులై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమానికి అండగా నిలబడి బిఆర్ఎస్ పార్టీ ఎన్ని దుష్ప్రచారం కుట్రలు కుతంత్రాలు చేసిన జూబ్లీహిల్స్‌లో రేవంత్ రెడ్డి నాయకత్వంలో నవీన్ యాదవ్ 24 వేల ఓట్ల పై మెజారిటీతో గెలిపించిన జూబ్లీహిల్స్ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. రానున్న కాలంలో అనేక



సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకాలు చేస్తూ ప్రజల్లో ఉంటామని అన్నారు. గత పాలకుల నిరంకుశ నియంతృత్వ పాలనకు అసెంబ్లీ ఎన్నికల్లో పార్లమెంట్ ఎన్నికల్లో చరమగీతం పాడిన ప్రజలు ఉప ఎన్నికల్లో ఇంటి బాట పట్టించారని అన్నారు. రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగిస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో మరో పదేళ్లపాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్,మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ముదిగంటి సురేందర్ రెడ్డి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్,మాజీ జెడ్పీటీసీ పులి లక్ష్మీ పతి గౌడ్, ముత్యం శంకర్,ఏఎంసి వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, కొడగాని వెంకటేష్,నాయకులు అక్కనపల్లి ఉపేందర్,ఉయ్యాల శ్రీనివాస్, ఏనుగుల కనకయ్య, సంభ లక్ష్మి రాజం,నాగుల వంశీ,జోగు రవీందర్,ఏమిరెడ్డి సురేందర్ రెడ్డి,భరత్ రెడ్డి, మెరుపుల మహేష్,కన్నం మధు,నగేష్, నల్ల మోహన్, మొహమ్మద్ హుస్సేన్,మెరుపుల జలంధర్, గంగిపెల్లి మొండయ్య, బోయిని పరశురాములు, నల్లగొండ శ్రీనివాస్,అనంతుల సాయి, మునీందర్ తదితరులు ఉన్నారు.

# అవగాహనతోనే వరదలు, నీటి ముంపు నుంచి రక్షణ

**- అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ - ఎన్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ మాక్ డ్రిల్**

**- సిరిసిల్ల మానేరు తీరంలో అవగాహన సదస్సు**

**సూర్య, రాజన్న సిరిసిల్ల**

అవగాహనతోనే వరదలు, నీటి ముంపు నుంచి రక్షణ పొందవచ్చని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పేర్కొన్నారు.కమ్యూనిటీ అవేర్ నెస్‌లో భాగంగా భారత ప్రభుత్వం, హోమ్ శాఖ ఆదేశాల మేరకు ఎన్డీఆర్ఎఫ్ బెటాలియన్, సిరిసిల్ల అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని మానేరు తీరంలో మాక్ డ్రిల్ నిర్వహించగా, ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా విహారయాత్ర లకు వెళ్లే పర్యాటకులు, సరదాగా నదీ తీరాల్లో విహరించే వారు, ఈత రాని వారు నీళ్లల్లో మునిగి పోయినప్పుడు డ్రిల్ చూపించిన విధంగా చేస్తే ప్రాణాలు ఎలా కాపాడుకోవచ్చో వివరించారు. వరదలు సంభవించినప్పుడు, ఆకస్మాతుగా నీరు పట్టణాలు, గ్రామా





ల్లోకి వచ్చినప్పుడు అందుబాటులో ఉన్న ఖాళీ బాటిల్స్, క్యాన్స్, థెర్మాకోల్ షీట్స్, ప్లాస్టిక్ బిందెలు ఎండిన కొబ్బరి బొండాలు మొదలగునవి ఉపయోగించి నీటిలో తెలియాడే పద్ధతులు తెలియజేశారు. నీటిలో మునిగి పోతున్న వ్యక్తిని ఎలా లాక్కు రావాలి అని వివిధ పద్ధతులలో చూపించారు. బయటకు తీసుకు వచ్చిన వ్యక్తికి సీపీఆర్, కృత్రిమ శ్వాస ఎలా కల్పించాలి, నీరు ఎలా బయటికి రప్పించాలో ప్రాక్టికల్‌గా చూపించారు.అనంతరం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడారు.ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఆపద సమయంలో ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. అవగాహన పొందిన వారు తమ కుటుంబ సభ్యులు, సమీప ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. చాలా చక్కగా మాక్ డ్రిల్ చేసిన ఎన్డీఆర్ఎఫ్ బెటాలియన్, సిరిసిల్ల అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బందిని అభినందించారు.కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, ఎన్డీఆర్ఎఫ్ కమాండెంట్ గౌతం, జిల్లా అగ్ని మాపకశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డీఏఓ అఫ్జల్ బేగం, సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, అధికారులు, సిబ్బంది, ఎన్ఎస్ఎస్ స్టూడెంట్స్, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఇన్చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**సూర్య, గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇన్చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం పరిశీలించారు. ధాన్యం నిల్వలు పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఇప్పటిదాకా ఎన్ని క్వింటాళ్ల ధాన్యం రైస్ మిల్లులకు తరలించారో అధికారులతో ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మారుతీ రెడ్డి, జిల్లా సమాక్య అధ్యక్షురాలు భాగ్యారెడ్డి ఐకెపి సీసీ, సిఏలు తదితరులు పాల్గొన్నారు.

## వాణి విద్యాలయంలో ఘనంగా చిల్డ్రన్ డే వేడుకలు

**- ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు**

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలోని వాణి-విద్యాలయం హైస్కూల్‌లో శుక్రవారం పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయ పాత్రను పోషించి, చక్కగా విద్యార్థులకు బోధించారు. ప్రతి రోజు దీపాధ్యాయులు ఏ విధంగా శ్రమిస్తారనే విషయాన్ని గుర్తించామని విద్యార్థులు తెలిపారు. వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థుల వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ బద్దం అనంతరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా గౌరవంతో కూడుకున్నదని, ఉపాధ్యాయులను గౌరవిస్తూ, క్రమశిక్షతో మెలగాలని, సంఘంలో మంచి పేరు సంపాదించుకునేలా చదవాలని విద్యార్థులకు సూచించారు. ఈ వేడుకల్లో పాఠశాల డైరెక్టర్ పిల్లి మహేశ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు తప్పదు

**- సిరిసిల్ల టౌన్ సిఐ కృష్ణ**

**సూర్య, రాజన్న సిరిసిల్ల**



మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదని సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ హెచ్చరించారు. సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 57 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడగా, వారిని శుక్రవారం కోర్టులో ప్రవేశపెట్టారు. కేసు విచారించిన న్యాయమూర్తి డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ 57 మందికి జరిమానాలు విధిస్తూ తీర్పు చెప్పారు. కోర్టుకు హాజరు పరిచిన వారికి 1,18,000 రూపాయల జరిమానాలు విధిస్తూ మేజిస్ట్రేట్ తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ కృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల తమకే కాకుండా ఇతరులకు కూడా హాని చేసిన వారు అవుతారన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చట్టరీత్యా నేరమని అలాంటి వారికి శిక్ష తప్పదని హెచ్చరించారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు

**సూర్య, రుద్రంగి**



రుద్రంగి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో స్వయం పరిపాలన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో చిన్నారులు ఉపాధ్యాయ వృత్తిలో తోటి విద్యార్థులకు పాఠాలను భోదించడం పలువురిని ఆకట్టుకుంది. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులు ఉపాధ్యాయ వృత్తిలో తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. ఈ సందర్భంగా ప్రిన్సి పాల్ హరినాథ్ రాజ్ మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం పురస్కరించుకొని పాఠశాలల్లో స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకుంటారన్నారు. బాల్యం నుండే కష్టపడి చదివితే పెద్దయ్యా కా ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

జగిత్యాల

శనివారం 15 నవంబర్ 2025 4


## నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

### - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

### - ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి

**సూర్య కోరుట్ల**

ఆధునిక యుగంలో నేరాల నియంత్రణ, కేసుల ఛేదన, ప్రజా భద్రత పరిరక్షణలో సీసీ కెమెరాల వినియోగం అత్యంత కీలకమని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ తెలిపారు. ప్రతి పట్టణం, ప్రతి గ్రామం సీసీ కెమెరాలతో నిండినప్పుడు పోలీసింగ్ మరింత సమర్థవంతంగా మారుతుందని అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేసిన 123 నూతన సీసీ కెమెరాలను ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "ప్రజల రక్షణకు, నేరాల అరికట్టడానికి సీసీ కెమెరాలు అమూల్యమైన సాధనాలు అని. ప్రతి వీధి, ప్రతి మూలలా కెమెరాలు అమర్చడం వలన నేరం జరిగిన వెంటనే గుర్తించడం, నిందితులను పట్టుకోవడం చాలా వేగంగా జరుగుతోంది అన్నారు. సీసీ కెమెరాలు లేకపోయి ఉంటే కేసులు ఛేదించడంలో ఆలస్యం జరిగేది, కానీ ఇప్పుడు వాటి సహాయంతో విచారణ చాలా వేగంగా జరుగుతోంది" అని అన్నారు. ఇప్పటికే జగిత్యాల ,మెట్ పల్లి, ధర్మపురి,ఈరోజు కోరుట్ల లో పెద్ద



మొత్తంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని సీసీ కెమెరాల ఏర్పాటు వలన దొంగతనాలు, చోరీలు, గొడవలు, రోడ్డు ప్రమాదాలు వంటి ఘటనల్లో నిందితుల కదలికలు రికార్డ్ అయి పోలీసులు వెంటనే గుర్తించి అరెస్టులు చేయగలిగిన అనేక ఉదాహరణలు ఉన్నాయని అన్నారు. "కెమెరాలు పోలీసుల 'మూడో నేత్రం'. ఏ సమయంలోనైనా, ఏ చోటైనా నేరాలు జరగకుండా ముందుగానే హెచ్చరికగా పనిచేస్తాయి అని, ఇవి ఉన్నాయన్న భయం నేరస్థుల్లో ఉంది అని పేర్కొన్నారు. ప్రజలు తమ ఇళ్లకు, వ్యాపార సంస్థలకు, అపార్ట్‌మెంట్లకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే వ్యక్తిగత భద్రతతో పాటు సమాజ భద్రత కూడా బలోపేతం అవుతుందని సూచించారు. ప్రత్యేకంగా ప్రధాన రహదారులు, క్రాస్ రోడ్లు, బిజీ సెంటర్లు, మార్కెట్ ఏరియాల్లో కెమెరాల ఏర్పాటు తప్పనిసరి అవసరం అని తెలిపారు. కొత్తగా కోరుట్లలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన స్థానిక డాక్టర్లు డాక్టర్ రేగుంట రాజేష్, డాక్టర్ అనూప్ రావు, డాక్టర్ మనోజ్ ప్రజాప్రతినిధులు, అన్నం అనిల్ వ్యాపారవేత్తలు, ఇతర సంస్థల ప్రతినిధులను ఎస్పీ గారు అభినందించారు. "ఈ వ్యవస్థ ప్రజల సహకారం లేకుండా చేయడం చాలా కష్టం అని, మీరు చూపిన చొరవ అభినందనీయం. ఇదే స్ఫూర్తితో కోరుట్ల పరిసర ప్రాంతాల ప్రజలు కూడా ముందుకు రావాలి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి డీఎస్పీ రాములు,కోరుట్ల సీ.ఐ సురేష్ బాబు, ఎస్.ఐ లు చిరంజీవి, రామచంద్రం, స్థానిక డాక్టర్లు, విద్యావేత్తలు, ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, పాల్గొన్నారు.



## బ్యాంకింగ్ రంగంలో డిజిటలైజేషన్ ది ప్రముఖ పాత్ర

### - గాయత్రి బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణాధికారి వనమాల శ్రీనివాస్

### - సహకార వారోత్సవాల సందర్భంగా పాతాకావిష్కరణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

బ్యాంకింగ్ రంగంలో డిజిటలైజేషన్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని గాయత్రి బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణాధికారి వనమాల శ్రీనివాస్ అన్నారు. 72వ అఖిల భారత సహకార వారోత్సవాలను పురస్కరించుకొని జగిత్యాలలోని ది గాయత్రి సహకార అర్బన్ బ్యాంక్‌లో శుక్రవారం సహకార పతాకాన్ని ఆవిష్కరించినారు. అనంతరం బ్యాంకు సమావేశమందిరంలో ప్రమోటింగ్ డిజిటలైజేషన్ అనే అంశంపై జరిగిన సమావేశంలో, సహకార శాఖ అధికారులు, బ్యాంకు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు, ముఖ్య కార్యనిర్వాహణాధికారి వనమాల శ్రీనివాస్, జనరల్ మేనేజర్లు శ్రీలత, బోగ రవీంధర్, పి.టి.ఎస్. శ్రీనివాస్, సి.హెచ్. కృష్ణా రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు ముఖ్య కార్యనిర్వాహణాధికారి వనమాల శ్రీనివాస్ మాట్లాడుతూ వినియోగదారులకు డిజిటల్ విధానం ద్వారా పేమెంట్స్‌ను సులభతరం చేయడం వల్ల మాత్రమే నిజమైన ఫైనాన్సియల్ ఇంక్లూజన్‌ను సాధించగలుగుతామని అన్నారు. ముఖ్యంగా సహకార రంగంలో డిజిటలైజేషన్ను ప్రమేట్ చేయడం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు బ్యాంకింగ్ సేవలను విస్తరించవచ్చని అన్నారు. అలాగే సహకార వ్యవస్థలో భాగం గా, బ్యాంకింగ్ రంగంలో యూనిట్ బ్యాంకుగా 2000 సంవత్సరంలో జగిత్యాల కేంద్రంగా ప్రారంభించబడిన గాయత్రి బ్యాంకు నిరంతర కృషితో నేడు తెలంగాణలో కో- ఆపరేటివ్ బ్యాంకులలో రూ 3647.67 కోట్ల వ్యాపారంతో మొదటి స్థానానికి చేరుకున్నామని, 8 లక్షల 53 వేల మంది వినియోగదారులను కలిగి దక్షిణ భారతదేశంలో కష్టమర్లలో మొదటి స్థానానికి చేరుకున్నామని అన్నారు. సభ్యుల ఆర్థిక తోడ్పాటుకై వ్యాపార రుణాలను, మార్ట్ గేజ్ రుణాలను, బంగారు ఆభరణాలపై రుణాలను, హౌసింగ్ రుణాలను, తదితర అన్నిరకాల రుణాలను తక్కువ వడ్డీకే అందిస్తున్నామని అన్నారు. ప్రస్తుతం 67 బ్రాంచీలతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా విస్తరించామని, త్వరలో మరో 14 బ్రాంచీలను ప్రారంభించుటకు ఏర్పాట్లు చేస్తున్నామని తద్వారా 81 బ్రాంచీలతో 800 మందికి ఉద్యోగ కల్పన చేయగలుగుతున్నామని అన్నారు. బ్యాంక్ అభివృద్ధికి సహకరిస్తున్న కేంద్ర మరియు రాష్ట్ర సహకార మంత్రిత్వశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.




## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి

### - జిల్లా అదన కలెక్టర్ బి రాజా గౌడ్

**సూర్య పెగడపల్లి**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తిచేయాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజా గౌడ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పనులను అదన కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణాల పనుల జాప్యం చేయకుండా త్వరితగతిన పూర్తి అయ్యే విధంగా చూడాలని, నిర్మాణ పనులలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలన్నారు. సంబంధిత అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. అనంతరం ఆదర్శ పాఠశాలను



సందర్శించి, విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, నాణ్యమైన విద్యను అందించే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించ కూడదన్నారు. భోజనశాలను తనిఖీ చేసి, నాణ్యమైన పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలు అందించేలా, చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఇ. ప్రేమ్ సాగర్, ఎంపీఓ పి శశి కుమార్ రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి, హౌసింగ్ ఏఈ జ్యోతి, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, ఓరుగల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రతపై ప్రత్యేక దృష్టి సారించిన పోలీసులు

**సూర్య మేడిపల్లి**



జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మేడిపల్లి ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి శుక్రవారం రోజు నార్కోటిక్ డాగ్, బాంబ్ డిస్పోజల్ టీం తో కలిసి పాన్ షాపులు, స్వీట్ షాపులు, బస్టాండ్ ప్రాంతాలలో అనుమానాస్పద బ్యాగులు, వస్తువులు, ప్యాకేజీలు భద్రతకు ముప్పు కలిగించే వాటిపై ప్రత్యేక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ భద్రతకు ముప్పు కలిగించే అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా వాహనాలపై తిరిగినట్లు అనుమానం వచ్చినట్లయితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు, లేదా 100కు డయల్ చేసి సమాచారాన్ని ఇవ్వాలని అన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, కొన్న చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



నవంబర్ 14న శుక్రవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల బి.రాజ గౌడ్ పర్సన్ ఇంచార్జ్ జిల్లా గ్రంథాలయ సంస్థ జ్యోతి ప్రజ్వలన చేసి వారోత్సవములను ప్రారంభం చేసినారు. ఇట్టి కార్యక్రమానికి స్థానిక వయోజన విద్య ఎస్.ఓ. శ్రీనివాస్‌తో పాటు జమున, తరంగిణి, అనిత, సరోజిని,చందన వివిధ పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో గ్రంథాలయ పుస్తక పఠనంపై అవగాహన చేసి న్యాయ నిర్ణేతలు వ్యవహరించినారు. ఇట్టి కార్యక్రమానికి స్థానిక పాఠకులు వివిధ పాఠశాల కళాశాల విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉద్యోగులు శకుంతల, మోహన్ రెడ్డి,,జె వసంత్,బి.కవిత, కే కవిత,ఏ.స్వరూప, అనిల్ కుమార్,రాజు, స్వామి, కృష్ణ, విజయ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపుపై సంబరాలు

**సూర్య పెగడపల్లి**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక అంబేద్కర్ చౌక్ వద్ద బాణాసంచాలు కాలుస్తూ ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు ఓట్లు వేసి బీసీ బిడ్డ నవీన్ కుమార్ యాదవ్ అత్యధిక మెజారిటీ గెలిపించుయాన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపిటిసి, జడ్పిటిసి అభ్యర్థులను ప్రజలు గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాయికల్ పట్టణంలో గణాంక సర్వే

**సూర్య, రాయికల్**

రాయికల్ పట్టణంలో జాతీయ గణాంక శాఖ సర్వే, కేంద్ర గణాంక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అధికారులు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయేతర చిన్న వ్యాపారాల ఆర్థిక పరిస్థితి,వాటి పనితీరును తెలుసుకోవడం,అసంఘటిత భవనాల నిర్మాణాలకు అయ్యే ఖర్చులపై సర్వే నిర్వహించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణాంక శాఖ అధికారులు గుర్రం శ్రీనివాస్ గౌడ్,ఆరే లక్ష్మీ నారాయణ,మున్సిపల్ కమిషనర్ మనోహర్, మేనేజర్ వెంకటి, వార్డు ఆఫీసర్ ఆడెపు అశ్విని, బిల్ కలెక్టర్ మందుల ప్రసాద్, మెప్మాఆర్పీ రమ్య తదితరులు పాల్గొన్నారు.





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# పెద్దపల్లి

శనివారం 15 నవంబర్ 2025



## మహిళా సంఘాలను బలోపేతం చేయాలి

### - కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలోని స్వశక్తి మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సెర్ప్ కార్యకలాపాలపై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళ సంఘాలు బలోపేతం ఏవిధంగా అవసరమైన చర్యలు చేపట్టాలని, ప్రతి మహిళా సంఘం ఆదాయ మార్గాలు పెంచుకునేందుకు కృషి చేయాలని అన్నారు. నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం బ్యాంకు లింకేజీ రుణాల లక్ష్యాలను పూర్తి చేయాలని



అన్నారు. మహిళా సంఘాల ద్వారా చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ధాన్యం కొనుగోలు సజావుగా జరిగేలా చూడాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ట్యాబ్ లో ఎంట్రీ చేయాలని అన్నారు. బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి రుణాల రికవరి వసూలు 100 శాతం చేయాలని, జిల్లాలో ఎన్.పి.ఏ ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరైన లబ్దిదారులకు బ్యాంకు లింకేజీ రుణాల అందించాలని, ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించేందుకు సహకరించాలని అన్నారు. స్త్రీనిధి రుణాల పంపిణీలో రాష్ట్రంలోని ప్రథమ స్థానంలో పెద్దపల్లి జిల్లా నిలిచినందుకు ఏపిఎం, డిపిఎం లను కలెక్టర్ అభినందించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జి గ్రామీణ అభివృద్ధి అధికారి నరేందర్, అదనపు డిఆర్డిఓ రవీందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు కృషి చేయాలి...

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### - కొత్తపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన పేరెంట్ టీచర్స్ మీటింగ్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**సూర్య - పెద్దపల్లి రూరల్**

పిల్లల ఉజ్వల భవిష్యత్తు కల్పించేందుకు మన మంతా కలిసి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పేరెంట్ టీచర్స్ మీటింగ్ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు కోసం ప్రణాళికాబద్ధంగా మనమంతా కలిసి పనిచేయాలని అన్నారు. పిల్లల హాజరు, పాఠశాలలో నాణ్యమైన బోధన, ఆంగ్ల బోధన, కెరియర్ గైడెన్స్ వంటి వివిధ అంశాలలో విద్యార్థులకు తోడుగా ఉండాలని తెలిపారు. పిల్లలు పాఠశాలకు రెగ్యులర్‌గా హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, పాఠశాలకు విద్యార్థులు రాని పక్షంలో వెంటనే ఫాలో అప్ చేయాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందించే బోధనలో నాణ్యత పెంచేందుకు



ప్రభుత్వం చర్యలు తీసుకుందని, పిల్లలకు పాఠ్యాంశాలు, అర్థమయ్యే విధంగా బోధన పద్ధతులలో కూడా మార్పులు చేస్తున్నామని అన్నారు. పిల్లలు ఎదిగి సమాజంలో గౌరవప్రదమైన జీవితం సాధించేందుకు అవసరమైన అన్ని రకాల సహకారాలు అందించాలని, జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగేందుకు ఆంగ్ల భాష పరిజ్ఞానం, కమ్యూనికేషన్ స్కిల్స్, కెరియర్ గైడెన్స్, ఎక్స్పోజర్ విజిట్స్ చాలా అవసరమని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలోని విద్యార్థులకు దీటుగా మన పిల్లలకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. పేరెంట్ టీచర్స్ మీటింగ్ లకు తల్లిదండ్రులు రెగ్యులర్‌గా హాజరు కావాలని కలెక్టర్ కోరారు. పిల్లలపై శ్రద్ధ వహిస్తూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో పాటు ఇంటి వద్ద తల్లిదండ్రులు కూడా కొంత బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ కోరారు. అనంతరం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలోని అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి పిల్లలకు నాణ్యమైన భోజనంతోపాటు విద్యను కూడా అందించాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్య కమిటీ చైర్మన్ సబ్బు రాజకుమారి, బాలసాని క్రాంతి, సబ్బు సతీష్, రమేష్, కలవేణి మల్లయ్య, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఈ నెల 25న కరీంనగర్‌లో జరిగే మత్స్యకారుల రాష్ట్ర బహిరంగ సభ పోస్టర్‌ను శుక్రవారం పెద్దపల్లి జిల్లా మత్స్య సహకార సంఘాల సమైక్య చైర్మన్ కొలిపాక నరసయ్య ఆవిష్కరించారు. మత్స్య వృత్తి రక్షణ, ఉపాధి, సామాజిక భద్రత సాధనకై 25న జరిగే రాష్ట్ర బహిరంగ సభను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అనంతరం మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమం భద్రతకై బడ్జెట్లో 5000 కోట్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ మాట్లాడుతూ ఈనెల 25, 26, 27 తేదీలలో నిర్వహించే నాలుగో మహాసభలలో రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుండి 500 మంది ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. గత 25 సంవత్సరాల నుండి మత్స్యకారుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. మత్స్యకారులకు ఆరు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా, నాణ్యమైన ఉచిత చేప పిల్లలు అందజేయాలని, గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న చెరువులు, కుంటలను మత్స్య శాఖ పరిధిలోకి తేవాలని, ప్రతి మత్స్యకారుడికి ద్విచక్ర వాహనాలు, మొబైల్ మార్కెటింగ్ వాహనాలు అందించాలని, పెరిగిన చెరువులు కుంటల లీజు రేట్లను తగ్గించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు దగ్గుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బొల్లారం రమేష్, మత్స్య కార్మిక సహకార సంఘం డైరెక్టర్ బోయిని శ్రీకాంత్, నాయకులు లక్ష్మణ్, సొతకారి రవీందర్, గుమ్ముల నర్సయ్య, ఏంపల్లి ప్రవీణ్ పాల్గొన్నారు.

## గెలుపుపై కాంగ్రెస్ సంబరాలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపొందడంతో శుక్రవారం పెద్దపల్లి పట్టణంలో జెండా చౌరస్తా వద్ద ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి గెలుపు సంబరాలు జరుపుకున్నారు. బాణా సంచా పేల్చి, మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నవీన్ యాదవ్ 24,729 ఓట్ల మెజారిటీతో ఘనవిజయం సాధించడంతో పార్టీకి మరింత జోష్ పెరిగిందని అన్నారు. సానుభూతికి తావు లేకుండా ప్రజాసేవ చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ఆదరించి నవీన్ యాదవ్‌కు ఓట్లు వేసిన ప్రజానీకానికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. కాగా ఈ ఉప ఎన్నికలలో నవీన్ యాదవ్ కు 98,988 ఓట్లు రాగా, బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతక 74259 ఓట్లతో రెండో స్థానంలో నిలిచారు. ఇక బిజెపి పార్టీ అభ్యర్థి దీపక్ రెడ్డి 1761 ఓట్లతో డిపాజిట్ కోల్పోయారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం కునారం పిఎసిఎస్ ఆధ్వర్యంలో మంగపేట, ఎదులాపూర్, జాఫర్ ఖాన్ పెట్ గ్రామాల్లో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తమ వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించే ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్‌లు గజవెల్లి పురుషోత్తం, చదువు రామచంద్రారెడ్డి, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు జనవేన సదయ్య, మాజీ సర్పంచులు ఎండి కలిముద్దీన్, మాదాసు సతీష్, జిన్న రామచంద్రారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్లు, సీఈఓ బోడకుంట విజేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో లాభదాయకం

### - ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్య-సుల్తానాబాద్**



రైతులు పంటల మార్పిడిపై శ్రద్ధ చూపాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ సింగిల్ విండో ఆధ్వర్యంలో శనివారం సహకార వారోత్సవాలను పురస్కరించుకొని సహకార జెండాను ఎమ్మెల్యే ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ, తరచూ వడ్ల సాగు వల్ల రసాయనిక ఎరువుల వాడకం పెరిగి భూసారం దెబ్బతింటున్నదని,. పంటల మార్పిడి వల్ల భూములు సౌడు భూములుగా మారే అవకాశం లేదని చెప్పారు. ఆయిల్ ఫామ్ వేసుకుంటే మూడు సంవత్సరాల శ్రమ అనంతరం సుదీర్ఘ కాలం రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, విపరీతమైన లాభాలు వస్తాయని చెప్పారు. ఫామ్ ఆయిల్ ను ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకోకుండా మన దేశంలోనే ఉత్పత్తి అయ్యేవిధంగా రైతులు ముందుకు రావాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాలనుండి కూడా ఆయిల్ ఫామ్ పంట తట్టుకుంటుందని చెప్పారు. రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి నానో యూరియా, నానో డీఏపీ వాడాలని ఆయన రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, డైరెక్టర్లు, మండల అధికారులు పాల్గొన్నారు.

## ఎలిగేడులో కాంగ్రెస్ నాయకులు సంబురాలు

**సూర్య ఎలిగేడు**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలుపొందడం పట్ల శుక్రవారం ఎలిగేడులో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. టపాసులు పేల్చి, స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర యువజన సంఘం కార్యదర్శి దుగ్యాల సంతోష్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి, ఎలిగేడు సింగిల్ విండో చైర్మన్ గోపు విజయభాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అరసనపల్లి వెంకటేశ్వర్ రావు, మాజీ ఉపసర్పంచ్ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు బూర్ల వెంకట సత్యం, అమ్ముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో బాలల దినోత్సవానికి ముఖ్య అతిథిగా జడ్జి గణేష్

**సూర్య ఓదెల**

ఓదెల కేజీబీవీలో శుక్రవారం బాలల దినోత్సవ కార్యక్రమంలో సివిల్ జడ్జ్ మెజిస్ట్రేట్ సుల్తానాబాద్, ఓదెల డి గణేష్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ జెండర్ ఈక్విటీ మన నుండి మొదలైతేనే భావితరాలకు అందించగలుగుతామని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలను ఉద్దేశించి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. చదువు, చట్టం పట్ల అవగాహన ఏర్పాటు చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని ఆకాంక్షించారు. విద్యార్థినిలకు బిస్కెట్లు పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్జి వెంట బార్ కౌన్సిల్ మెంబర్స్, ఎంఈఓ వై రమేష్, పాఠశాల ప్రత్యేక అధికారిని కె జ్యోతి, ఉపాధ్యాయ బృందం సిబ్బంది, విద్యార్థినిలు ఉన్నారు.

# కొనుగోలు చేసిన వరి ధాన్యం వెంటనే రైస్ మిల్లులకు తరలించాలి

## - జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ - వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

**సూర్య ఇబ్రహీంపట్నం**



ధాన్యం కొనుగోలు కేంద్రాలకి వచ్చిన ధాన్యం నాణ్యత ప్రమాణాలకు రాగానే త్వరగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం రోజున మెట్ పల్లి మండలంలోని ఆత్మ నగర్, ఆత్మకూరు, జగ్గసాగర్, మరియు ఇబ్రహీంపట్నం మండలంలోని అమ్మక పేట గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలను పరీక్షించి నాణ్యమైన ధాన్యాన్ని తేమశాతం 17% వచ్చిన వెంటనే కొనుగోలు చేయాలని,కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్‌లో నమోదు చేయాలని, రైతులకు 24/48 గంటల లోగా చెల్లింపులు జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. టార్పాలిన్, తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు అవసరమైన మేరకు అందుబాటులో ఉండాలని నిర్వాహకులకు సూచించారు. రైస్ మిల్లుల వద్ద ఎటువంటి జాప్యం లేకుండా వాహనాల నుండి అన్ లోడింగ్ అయ్యేలా చూడాలని, హమాలీల సమస్య లేకుండా తగు జాగ్రత్తలు వహించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. గ్రేడ్ 'ఏ' రకానికి 2389/-,సాధారణ రకానికి 2369/-,సన్నరకం ధాన్యానికి క్వింటకు 500/-బోనస్ ప్రభుత్వం అందిస్తుందని రైతులకు తెలిపారు. అధికారులు ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలను సందర్శించి సెంటర్ నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ ఎటువంటి ఇబ్బందులు జరుగగకుండా కొనుగోలులు సజావుగా జరిగే విధంగా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన వెంటనే నిర్వాహకులకు రైతు వివరాలు అందించాలని తెలిపారు. ఈ పర్యటనలో మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్, డి ఆర్ డి ఓ రఘువరన్, ఎమ్మార్వోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల ఆరోగ్యమే ప్రథమం

## - సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి - ఐఎంఏ ఆధ్వర్యంలో డయాబెటిస్ స్క్రీనింగ్ శిబిరం

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ మున్సిపల్ కార్మికుల శ్రమతోనే నగరాభివృద్ధి సాధ్యమవుతుంది. వారి ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వం, సంస్థలు మరింత చురుకుగా ముందుకు రావాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా ఐఎంఏ కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత మధుమేహ పరీక్షల శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు ఇలాంటి సామాజిక ఆరోగ్య కార్యక్రమాలు కార్మికులకు ఎంతో ఉపయోగకరమని, భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలని ఐఎంఏ, మున్సిపల్ శాఖలను అభినందించారు. డాక్టర్ ఆకుల శైలజ మహిళల్లో మధుమేహ ప్రభావాలు, సమయానికి గుర్తింపు అవసరాన్ని వివరించగా, ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ ఎన్. మహేశ్‌బాబు మధుమేహం, చెవి ఇన్‌ఫెక్షన్ల సంబంధాన్ని శాస్త్రీయంగా వివరించారు. ఐఎంఏ ట్రెజరర్ డాక్టర్ వి. నీలిమ ఈ ఏడాది థీమ్ డయాబెటిస్ అక్రాస్ లైఫ్ స్టేజెస్"ను వివరిస్తూ, ఇది ప్రతి వయస్సులోనూ కనిపించే సమస్య అని తెలిపారు. ఎండి జనరల్ మెడిసిన్ నిపుణులు డాక్టర్ శ్రీకర్ మధుమేహం లక్షణాలు, సంక్లిష్టతల గురించి అప్రమత్తం చేయగా, డాక్టర్ విద్య నివారణ పద్ధతులు, జీవనశైలి మార్పులపై సూచనలు ఇచ్చారు. మున్సిపల్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ శిబిరానికి మంచి స్పందన తెలిపారు. ఈ శిబిరంలో 500 మందికి పైగా మున్సిపల్ కార్మికులకు మధుమేహ పరీక్షలు నిర్వహించి, వైద్యులు వ్యక్తిగత సూచనలు అందించారు. డిప్యూటీ కమిషనర్ వేణుగోపాల్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సుమన్, ఐఎంఏ థానా కార్యదర్శి డాక్టర్ బండారి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

### శ్రీ వేదం ఉన్నత పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

**సూర్య కరీంనగర్ టౌన్**




స్థానిక లక్ష్మీపురం లోని శ్రీ వేదం ఉన్నత పాఠశాలలో చిల్డ్రన్స్ డే సెలబ్రేషన్స్ చాలా ఘనంగా జరిగాయి. విద్యార్థిని విద్యార్థులు పండిట్ జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా వివిధ వేషధారణలో వచ్చి చూపర్లను ఆకట్టుకున్నారు. పాఠశాలలోని విద్యార్థినిలు భరతనాట్యంతో పండిట్ జవహర్లాల్ నెహ్రూ జీవిత వృత్తాంతాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో భారతదేశ మొట్టమొదటి ప్రధాని నెహ్రూ చేసిన సేవలు గురించి, వారి హయాంలో కట్టిన ప్రాజెక్టుల గురించి, ఎందుకు బాలల దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము దాని ప్రాముఖ్యత గురించి పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బొమ్మ శ్రీనివాస్ గౌడ్ విద్యార్థిని విద్యార్థులకు చక్కగా వివరించారు. నెహ్రూ జీవితంపై వ్యాసరచన పోటీలు,చిత్రలేఖనం నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు.

### బీహార్‌లో ఎన్డీఏ కూటమి గెలుపుతో మానకొండూరులో సంబరాలు

**సూర్య - మానకొండూర్**



బీహార్ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి కి 200 కు పైగా సీట్లు గెలుచుకోవడాన్ని హర్షిస్తూ శుక్రవారం బిజెపి మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో మానకొండూరు పల్లె మీద చౌరస్తాలో గెలుపు సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి హాజరై మాట్లాడుతూ బీహార్ ఎన్నికలలో 200 కు పైగా సీట్లు సాధించడం గొప్ప విషయమని అన్నారు. ఈ సందర్భంగా బీహార్ రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. దేశ ప్రజలందరూ నరేంద్ర మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలంగాణలో కూడా రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.

### నెలలోపే హై లెవెల్ బ్రిడ్జిలు పూర్తి చేయాలి

**- రైతు కూలి సంఘం**

**సూర్య గన్నేరువరం**



కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం జంగాపల్లిలో వరదలతో తొమ్మిది చోట్ల రోడ్లు తెగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో తెలంగాణ రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో కరపత్ర ఆవిష్కరణ జరిగింది. నెలరోజుల్లోపే హై లెవెల్ బ్రిడ్జిల నిర్మాణం పూర్తిచేయాలని, లేని పక్షంలో ధర్నాలు-రాస్తారోకోలు చేపడతామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భామండ్ల రవీందర్, జిల్లా కార్యదర్శి మాసం ఆంజనేయులు, అలాగే రైతులు ప్రభాకర్, మల్లయ్య, వెంకటరెడ్డి, ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అంగన్ వాడిలో పోషకాహారంపై అవగాహన

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండలంలోని ముత్తారం అంగన్ వాడి కేంద్రంలో శుక్రవారం ఐసిడిఎస్ సూపర్ వైజర్ అరుణ ఆధ్వర్యంలో పోషకాహారంపై అవగాహన సభ జరిగింది. గర్భిణీలు, బాలింతలు అనుబంధ పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలని ఆమె సూచించారు. రోజువారీ ఆహారంలో చక్కెర, నూనె వినియోగాన్ని తగ్గించాలని ఆరోగ్య సూచనలు అందించారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణకు అంగన్ వాడి సేవలను సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. సభ అనంతరం బాలల దినోత్సవాన్ని సాదరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, అంగన్ వాడి టీచర్లు భాగ్య, కవిత, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

### బియన్ రావు ఫౌండేషన్ ద్వారా ఉచిత మోకాళ్ళ కీళ్ల మార్పిడి

**సూర్య కరీంనగర్**



మల్యాల మండలం రాంపూర్ గ్రామము చెందిన స్వరూప (63) గత ఏడాది కాలం నుండి బియన్ రావు దగ్గర మోకాళ్ళ నొప్పులకు ట్రీట్మెంట్ తీసుకోవడం జరిగింది. కాని నొప్పి పూర్తిగా తగ్గలేదు. చివరకు ఆమెకు మోకాలు కీలు మార్పిడీ తప్పదు అని బియన్ రావు చెప్పారు. అయితే అంతా ఆర్థిక స్తోమత లేదని పేషంట్ స్వరూప చెప్పింది. బియన్ రావు వారి ఫౌండేషన్ సహాయంతో ఈ నెల 10వ తేదీ నాడు కరీంనగర్ ఆదర్శ ఆసుపత్రిలో ఉచితంగా ఎడమ కాలు కీళ్ల మార్పిడి చేయించారు. డాక్టర్ అనీల్ ఈ ట్రిక్ సర్జరీ చేశారు. వారికి, ఆదర్శ ఆసుపత్రి సిబ్బందికి డాక్టర్ బియన్ రావు ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం పేషంట్ స్వరూప డిశ్చార్జ్ అయింది. ఇప్పటి వరకు బియన్ రావు ఫౌండేషన్ ద్వారా 28 పేద వారికి ఉచిత మోకాళ్ళ కీళ్ల మార్పిడి చేయించారు.

### సాధన స్కూల్‌లో ఘనంగా "స్పోర్ట్స్ మీట్ - 2025"

**సూర్య కరీంనగర్ టౌన్**





స్థానిక కరీంనగర్ జ్యోతినగర్‌లోని సాధన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో "స్పోర్ట్స్ మీట్ 2025" వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ సి. హెచ్. శ్రీనివాసరావు జ్యోతి ప్రజ్వలన చేసి స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించారు. ఆ తరువాత విద్యార్థులు మార్చ్ పాస్ట్, అరబిక్ డాన్స్, ఏరోబిక్ వ్యాయామాలు, చీర్ డాన్స్, పిరమిడ్స్ ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఆకట్టుకున్నాయి. స్పోర్ట్స్ లీడర్లు, హెడ్ బాయ్, హెడ్ గర్ల్ క్రీడా ప్రతిజ్ఞ చేసి, అందరి విద్యార్థులతో క్రీడా స్ఫూర్తి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఒలింపిక్ టార్చ్ ను డాక్టర్ సి. హెచ్. శ్రీనివాసరావు ప్రజ్వలన చేసి స్పోర్ట్స్ మీట్‌ను అధికారికంగా ప్రకటించారు. హైడ్రోజన్ బెలూన్లు విడుదల చేసి ఉత్సవ వాతావరణం సృష్టించారు. పాఠశాల ఆవరణమంతా క్రీడా ఉత్సాహంతో నిండిపోయింది. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ సి. హెచ్. శ్రీనివాసరావు మాట్లాడుతూ"క్రీడల్లో గెలుపు-ఓటములను సమానంగా స్వీకరించాలి. ఓటమి గెలుపుకు నాంది. క్రీడా స్ఫూర్తి, స్నేహభావం ప్రతి విద్యార్థిలో ఉండాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రిన్సిపల్ వి. కుమారస్వామి, ప్రైమరీ ప్రిన్సిపల్ ఆర్. ధనలక్ష్మి, క్రీడా ఉపాధ్యాయుడు గోలి నరేందర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

### భగవతి, ఆర్విన్ ట్రీ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్**



14 నవంబర్ బాలల దినోత్సవం పురస్కరించుకొని భగవతి, ఆర్విన్ ట్రీ పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ముందుగా పాఠశాల చైర్మన్ బి రమణ రావు నెహ్రూ చిత్రపటాన్ని పూలమాలలతో అలంకరించి దీప ప్రజ్వలన తో ప్రారంభించారు. అనంతరం వేదికపై ఉపాధ్యాయులు విద్యార్థులుగా నైపుణ్య వికాస కార్యక్రమంలో భాగంగా నాటక ప్రదర్శన, నృత్య గానం, మెజీషియన్లుగా విద్యార్థులను నవ్వించగా, స్వయం పరిపాలన దినోత్సవంలో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా తరగతి గదులలో బోధించారు. పాఠశాల చైర్మన్ బి రమణా రావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులుగా చేసి తమ బాల్య స్మృతులను గుర్తు చేసుకున్నారని అదేవిధంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించడం వల్ల వారికి ఉపాధ్యాయుల యొక్క పాత్ర గురించి అర్థమవుతుందని తెలియజేశారు. విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు తన అభినందనలు తెలియజేస్తూ అందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

### సీఎంకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శుభాకాంక్షలు

**సూర్య, వేములవాడ**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించడంపై ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి, సంతోషాన్ని పంచుకున్నారు.

# పారమిత హెరిటేజ్ పాఠశాలలో కనువిందు చేసిన ఆర్ట్ ఎగ్జిబిషన్

**సూర్య కరీంనగర్**

స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో జరిగిన బాలల దినోత్సవం పురస్కరించుకుని ఆర్ట్, క్రాఫ్ట్ ఎగ్జిబిషన్‌ను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.ఇనుగంటి ప్రసాదరావు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పారమిత హెరిటేజ్ పాఠశాలలో 6 నుండి 10వ తరగతి వంకు చదువుతున్న విద్యార్థులచే మరియు ఉపాధ్యాయులచే చిత్రించబడిన దాదాపు 700కి పైగా కళాకృతులను ప్రదర్శిస్తున్నారు. ఈ కళాకృతులలో ముఖ్యంగా మహిళా సాధికారత, ప్రకృతి, పర్యావరణం, వివిధ అంశాలపై వేసిన పెన్సిల్ స్కెచ్‌లు, పెయింటింగ్‌లు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. అలాగే విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల అధినేత డా. ఇనుగంటి ప్రసాదరావు మాట్లాడుతూ మాటలతో వ్యక్త పరచలేని భావాలను ఆర్ట్ ద్వారా మాత్రమే కళాత్మకంగా వ్యక్త పరచగలమని, ఆర్ట్ ద్వారా మాత్రమే ఎంతటి క్లిష్టమైన అంశాన్నైనా ప్రస్ఫుటంగా వ్యక్త పరచగలమని, అలాగే బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ ప్రసూన,అనూకర్ రావు, రష్మిత,వి.యు.యం.ప్రసాద్,వినోద్ రావు,హన్మంత రావు, ప్రిన్సిపాల్ గోపికృష్ణ, సమన్వయ కర్తలు నాగరాజు, రాము, ఆర్ట్ టీచర్ అజింక్యా, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## పాస్ పోర్ట్ పోయినది

నా యొక్క పాస్ పోర్ట్ నం.P 6487463 కలది. జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామం నుండి జగిత్యాల వస్తుండగా మార్గ మధ్యంలో పాస్ పోర్ట్ పోయినది.దొరికిన వారు ఈ నెంబర్ కి కాల్ చేసి అప్పగించగలరు.

**గంగధర రాజేందర్**
S/O **గంగధర రవి,**
M/O **గంగధర మంజుల**
H NO : **4/7.**
**గ్రామం: ముత్యంపెట, మండలం: మల్యాల**
**జిల్లా: కరీంనగర్. 505 452 తెలంగాణ.**
**ఫోన్: 6281783112**


## గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## జోష్‌గా . . . ఉషారుగా
## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో బాలల దినోత్సవ సంబరాలు

**సూర్య కరీంనగర్**

అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలు రంగరంగంగా జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ సేవలు దేశ అభివృద్ధికి అపూర్వమని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు వినోదాత్మక కార్యక్రమాల్లో ప్రతిభను పెంపొందించుకోవాలని సూచించారు. పిల్లలు నెహ్రూ వేషధారణలో పాల్గొని అందరిని అలరించారు. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## అద్విత ఇంటర్నేషనల్ స్కూల్‌లో అద్భుతమైన చిల్డ్రన్స్ డే కార్నివల్

**సూర్య కరీంనగర్**



అద్విత ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహించిన ఐదు రోజుల ఫాంటాబ్యులస్ చిల్డ్రన్స్ డే కార్నివల్ ఈ రోజుతో విజయవంతంగా ముగిసింది. ఈ ఐదు రోజుల వేడుక ప్రతి విద్యార్థిలోని ఆనందం, సృజనాత్మకత, నేర్చుకునే ఉత్సాహాన్ని అద్భుతంగా ప్రతిబింబించింది.ఎర్లీ ఇయర్స్ లర్నర్స్ చేసిన AD MAD ర్యాంప్ వాక్ ఈరోజు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్నారులు తమ కాన్సెప్ట్‌లు, డ్రెస్‌లు, క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో అందరినీ అలరించారు.గ్రేడ్ 1 నుంచి పై తరగతుల వరకు విద్యార్థులు తయారుచేసిన థీమ్-బేస్డ్ క్లాస్‌రూమ్ ఎగ్జిబిట్స్, సర్కిల్ టైమ్ ప్రెజెంటేషన్స్, సృజనాత్మక లెర్నింగ్ కార్నర్స్, ప్రతి విద్యార్థుల ఆలోచనా శక్తి, సృజనాత్మకతకు అద్దం పట్టాయి. రోజులో అత్యంత సంచలన క్షణం టీచర్ల ఫ్లాష్ మాబ్. గురువులు ఇచ్చిన ఈ సడెన్ ప్రదర్శనతో విద్యార్థులంతా ఉత్సాహంతో నిండిపోయారు. అందరూ కలిసి చేసిన పాట్ లక్ ఈ వేడుకకు మరింత స్నేహపూర్వకత మరియు ఆనందాన్ని జోడించింది.ఈ సందర్భంగా గౌరవాధ్యక్షులు చైర్మన్ కొమరయ్య సౌగాని మాట్లాడుతూ “అద్వితలో ప్రతి పిల్లవాడే మన హృదయం. వారు ధైర్యంగా, జిజ్ఞాసతో, ప్రపంచ స్థాయి విలువలతో ఎదగడానికి మేము ఎల్లప్పుడూ తమతో ఉంటాము” అని ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు. డైరెక్టర్ అనుదీప్ సౌగాని విద్యార్థులను అభినందిస్తూ, “స్వప్నాలు పెద్దవిగా పెట్టుకోండి, నేర్చుకోవడాన్ని ఆపకుండా ముందుకు సాగండి” అని ఆకాంక్షించారు.ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ ఈ ఐదు రోజుల మహోత్సవాన్ని విజయవంతం చేసిన స్టాఫ్ అందరి సమన్వయం, కృషి, అంకితభావం పట్ల హృదయపూర్వక అభినందనలు తెలిపారు.



## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక గెలుపుతో
## అల్ఫోర్స్” డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ సంబరాలు

**సూర్య కరీంనగర్**



జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించడంతో, కాంగ్రెస్ సీనియర్ నాయకులు & వివిఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు “అల్ఫోర్స్” డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ తెలంగాణ చౌక్ వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా సాగుతున్నాయని, నవీన్ యాదవ్ గెలుపు ప్రజా ప్రభుత్వానికి ప్రజల మద్దతునకు నిదర్శనమని అభిప్రాయపడ్డారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఇదే విజయం కొనసాగుతుందని తెలిపారు.సంబరాల్లో భాగంగా డప్పులు, టపాసులు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రజిత రెడ్డి, కీం ఫహాద్, వాసు గౌడ్, శ్రీకాంత్, అజీమ్, ప్రవీణ్, అఖిలేష్ గౌడ్, రాహుల్ గౌడ్, NSUI నాయకులు, ఆనంద్ యాదవ్, సిరిశెట్టి రాజేష్ గౌడ్, ఎర్రోళ్ల మల్లేశం పాల్గొన్నారు.



**NOTICE**

Before the Sole Arbitrator appointed under section 84 of the Multistate credit Co-op Society Act 2002 Shri. **A.R.RATHI.**
Disputant: Godavari Urban Multistate Credit Co-Op Society Ltd, Nanded
M.S.C.S/C.R/818/2013.
**VERSUS**

**Opponents:Fathima Sulthana and Others**

| Sr.No. | Case No | Name of Opponent | Name and Address of opponent to whom summons has been served | Date | Amount of Claim |
|---|---|---|---|---|---|
| 1. | ARBI/PDP295/2024 | **1.Fathima Sutthana** R/o. 1-1-76, Goureddypeta road, near fire station, Peddapally. To, Dist: Peddapally | **1.Alesliwaram Srikanth** R/o.1-2-124/7, Hanuman nagar, Peddapaily, Tu, Dist Peddapally | **22/11/2025** | **Rs.4,48,429/-** |

It is to inform you that Central Government of India under their Notification has empowered State of Maharashtra by Commissioner for Co-operation. I have been appointed as Sole Arbitrator for Godavari Urban Multistate Credit Co-operative Society Ltd; Nanded, State of Maharashtra under the powers conferred by notification on dated 24/02/2003. You are directed to appear on 22/11/2025 at 12:00 o'clock in the afternoon and file defence in person or through Advocate before Arbitral Officer Godavari Urban Multistate Credit Co-operative Society Ltd, Nanded, Sahakarsurya, 2nd Floor, Opp. MSEB Stores, Purna Road, Taroda Naka, Nanded-431605.

By virtue of this paper proclamation it is to inform you (opponent) that, on or before above mention date of proceeding the opponent should change their respective address as required. If you do not appear and fail to file your defence on or before on the above date, the claim will be heard and decided ex-parte in your absence.

**A.R.RATHI.**
**ARBITRATOR**

Seal of Arbitral Tribunal




**NOTICE**

Before the Sole Arbitrator appointed under section 84 of the Multistate credit Co-op Society Act 2002 Shri. **A.R.RATHI.**
Disputant: Godavari Urban Multistate Credit Co-Op Society Ltd, Nanded
M.S.C.S/C.R/818/2013.
**VERSUS**

**Opponents:Mohammad Usman Md Rehana Begam and Others**

| Sr.No. | Case No | Name of Opponent | Name and Address of opponent to whom summons has been served | Date | Amount of Claim |
|---|---|---|---|---|---|
| 1. | ARBI/GDK287/2024 | **1.Mohammad Usman Md Rehana Begam** R/o.19-2-25, Markandeya colony, Godavari Khani, Ramagundam Mandal, Dist. Peddapalli. | **1. Bhupelli Rajalingaiah s/o: Mallaih** R/o.8-2-23, Vinobha Nagar, Godavari Khani, Ramagundam Mandal, Dist. Peddapalli. | **22/11/2025** | **Rs.24,30,968/** |


It is to inform you that Central Government of India under their Notification has empowered State of Maharashtra by Commissioner for Co-operation. I have been appointed as Sole Arbitrator for Godavari Urban Multistate Credit Co-operative Society Ltd; Nanded, State of Maharashtra under the powers conferred by notification on dated 24/02/2003. You are directed to appear on 22/11/2025 at 12:00 o'clock in the afternoon and file defence in person or through Advocate before Arbitral Officer Godavari Urban Multistate Credit Co-operative Society Ltd, Nanded, Sahakarsurya, 2nd Floor, Opp. MSEB Stores, Purna Road, Taroda Naka, Nanded-431605.

By virtue of this paper proclamation it is to inform you (opponent) that, on or before above mention date of proceeding the opponent should change their respective address as required. If you do not appear and fail to file your defence on or before on the above date, the claim will be heard and decided ex-parte in your absence.

**A.R.RATHI.**
**ARBITRATOR**

Seal of Arbitral Tribunal

సూర్య
www.suryaa.com
శనివారం 15 నవంబర్ 2025

# "నీల్ బత్తె సన్నాట" సినిమాను చిన్నారులు ఆదర్శంగా తీసుకోండి..

**- చిన్నప్పటి నుంచి మంచి సంస్కారం అలవర్చుకోవాలి.. - తల్లిదండ్రులు ఉపాధ్యాయుల నమ్మకాన్ని నిలబెట్టాలి..**

**- చిల్డ్రన్స్ ఫిలిం ఫెస్టివల్‌లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్**

"నీల్ బత్తె సన్నాట" అనే హిందీ సినిమాను చిన్నారులు ఆదర్శంగా తీసుకొని లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. ఈ సినిమాలో ముఖ్య ఉద్దేశం ఏంటంటే అందులో తల్లి పాత్రలో ఒక పనిమనిషి ఉంటుందని ఆమె కష్టపడుతూ తన కూతుర్ని ఐఏఎస్ వరకు చదివిస్తుందన్నారు. సహజంగా డాక్టర్ కూతురు డాక్టరు ఇంజనీరు కూతురు ఇంజనీరుగా అవుతుంటారని పనిమనిషి కూతురు ఐఏఎస్ వరకు చదివించడం అద్భుతమనీ, లక్ష్య సాధనకు ఈ సినిమా ప్రేరణగా నిలుస్తుందన్నారు. శుక్రవారం కరీంనగర్ ఫిలిం భవన్ లో ఫిలిం సొసైటీ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు జరిగే చిల్డ్రన్స్ ఫిలిం ఫెస్టివల్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి చిల్డ్రన్స్ ఫిలిం ఫెస్టివల్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "నీల్ బత్తె సన్నాట" అనే హిందీ సినిమాను కేజీబీవీ తో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రదర్శిస్తున్నామని దీనిపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఆ సినిమాలో కూతుర్ని చదివించేందుకు ఒక తల్లి పడ్డ కష్టం అంతా ఇంత కాదన్నారు. చదువు రాని తల్లి తన కూతురితో పదో తరగతి వరకు చదువుతుం దన్నారు. ఈ



సినిమాను విద్యార్థులు తల్లిదండ్రులు అందరూ చూడాలని కోరారు. చిన్నారులు తల్లిదండ్రుల కష్టం విలువ తెలుసు కోండి.. కలలు కనండి.. కష్టపడండి.. వాటిని సహకారం చేసుకోండి.. జీవితంలో ఉన్నత భవిష్యత్తును నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. చిన్నప్పటినుంచి విద్యార్థులు మంచి సంస్కారం అలవర్చుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు తమ పిల్లలు మంచి పొజిషన్లో ఉండాలనీ కోరుకుంటారని వారి నమ్మకాన్ని నిలబెట్టాలని సూచించారు. అదేవిధంగా ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. విద్యార్థులకు చిన్నప్పటినుంచే లక్ష్యాన్ని సాధించే వరకు నిరంతరం పరీక్ష ఉంటుందని వాటిని అధిగమిం చుకుంటూ ముందుకెళ్లాలని పేర్కొన్నారు. చిన్నారులు జీవితాన్ని ఎంజాయ్ చేయాలని చెడు అంశాలను పట్టించుకోకుండా మంచి ఆలోచనలు చేస్తూ మంచిని ఆస్వాదిస్తూ చదువుకోవాలన్నారు. చిన్న వయసులోనే లక్ష్యాన్ని సాధించి దాన్ని నెరవేర్చేందుకు క్రమశిక్షణతో ముందుకెళ్లాలన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పిల్లల ఎదుగుదల కోసం నిరంతరం కష్టపడుతుంటారని వారి నమ్మకాన్ని నిలబెట్టాలని సూచించారు. సమాజంలో మంచి సంస్కారవంతమైన పౌరులుగా ఎదగాలని పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తు బాగుండాలని తల్లిదండ్రులు ప్రతిరోజు కష్టపడుతూ చదివిస్తున్నారని వారి కష్టాన్ని గుర్తించి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా మూడు రోజులపాటు వివిధ రకాల సినిమాలను ప్రదర్శించనున్నారు.అంతకుముందుకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆలపించిన చిన్నారి పిచ్చుక వీడియో ప్రదర్శనతో పాటు పంచతంత్ర బాలల చిత్రాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో భగవతి స్కూల్ విద్యార్థులు ఈ చిత్రాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఫిలిం సొసైటీ అధ్యక్షుడు పొన్నం రవిచంద్ర, అడ్వైజర్ వరాల మహేష్, ప్రధాన కార్యదర్శి లక్ష్మీ గౌతమ్ ఉపాధ్యక్షుడు సయ్యద్ ముజఫర్ భగవతి విద్యాసంస్థల చైర్మన్ రమణారావు, అన్నవరం దేవేందర్, కందుకూరి అంజయ్య, వెంకటేశం, దశరథం, సురేష్, చెన్న అనిల్ కుమార్, పి ఎస్. రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# బ్లూ కోల్ట్ విభాగంలో పురుషులతో సమానంగా రాణిస్తున్న మహిళా పోలీసు కానిస్టేబుళ్లు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నేరాల నియంత్రణ, సమాచారం అందిన వెంటనే నేరస్థలానికి చేరుకొని సత్వర సేవలందించడం కోసం కరీంనగర్ కమీషనరేట్ లో 2016 డిసెంబర్ 04 వ తేదీన హైదరాబాద్ పోలీసు కమీషనరేట్ తరహా బ్లూ కోల్ట్స్ సేవలు కరీంనగర్ పోలీసు కమీషనరేట్ వ్యాప్తంగా అప్పటి పోలీసు కమీషనర్ అయిన వి. బి. కమలాసన్ రెడ్డి ప్రారంభించారు. ఈ విభాగం ఏర్పాటుకు ముందు ఎక్కడైనా నేరం జరిగితే , పోలీసులకు సమాచారం తెలిసి వారు సంఘటనా స్థలానికి చేరుకోవడానికి అరగంట నుండి గంట సమయం పట్టేది. ఈ సమస్యను నివారించి, ప్రజలకు అత్యవసర సమయాల్లో, క్షణాల్లో నేరాలు జరిగిన సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకునేలా బ్లూ కోల్ట్స్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చారు. అయితే ఈ సేవలు ప్రారంభించి పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చిన అనంతరం పోలీసులు అత్యవసర సమయాల్లో బాధితులను చేరుకునే సమయము దూరాన్ని బట్టి 05 నుండి 10 నిమిషాలకు తగ్గింది. ప్రస్తుతం కరీంనగర్ కమీషనరేట్ వ్యాప్తంగా బ్లూ కోల్ట్స్ పోలీసులు స్పందించి, సంఘటన స్థలానికి చేరుకునే సమయం సగటున 07 నిమిషాలుగా వుంది. ఈ బ్లూ కోల్ట్స్ విభాగానికి చెందిన పోలీసులు తమ విధుల్లో భాగంగా వారి వారి పరిధిల్లోని అన్ని వర్గాల ప్రజలను సమావేశపరిచి (కమ్యూనిటీ మీటింగ్స్) ప్రస్తుతం సమాజంలో రోజురోజుకూ పెరిగిపోతున్న సైబర్ నేరాలు వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఒకవేళ నేరానికి గురైతే వెంటనే మొదటి గంటలోపే (గోల్డెన్ అవర్ లో) 1930 కి ఫోన్ చేసి తస్కరించబడిన సొమ్మును ఫ్రీజ్ చేసేలా చర్యలు తీసుకునే అంశాలతో పాటు, మాదక ద్రవ్యాల దుర్వినియోగం వలన కలిగే నష్టాలూ , రోడ్డు ప్రమాదాల నివార ణకు ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వలన కలిగే నష్టాలూ, మహిళల భద్రత, ఒంటరిగా ప్రయాణ సమయాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సోషల్ మీడియా వేదికగా జరిగే మోసాలపై, నేరాల నియంత్రణ కొరకు పోలీసులు తీసుకుంటున్న చర్యలు మరి యు కమీషనరేట్ వ్యాప్తంగా పోలీసులు తీసు కుంటున్న సంస్కరణల గురించి ప్రజలకు వివరించడం జరుగుతుంది. అంతేకాకుండా నేరాల నిరయంత్రణ మరియు ఛేదనలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను స్థానిక ప్రజలకు వివరించడం, వాటి ఏర్పాటుకు కృషి చేస్తారు. అయితే గతంతో పోలిస్తే పోలీసుశాఖలో మహిళా పోలీసుల సంఖ్య క్రమంగా పెరగడం జరిగింది. అందుకుగాను మహిళా పోలీసుల వృత్తి నైపుణ్యం పెంపొందించేందుకుగాను పోలీసు స్టేషన్లో నిర్వహించే విధులతోపాటూ, క్షేత్రస్థాయిలో సైతం విధులు నిర్వహించాలని ప్రస్తుత పోలీసుకమీషనర్ గౌష్ ఆలం నిర్ణయించారు. అందులో భాగంగా గత సెప్టెంబర్ నెల 26వ తేదీ నుండి కమీషనరేట్ వ్యాప్తంగా మహిళా పోలీసులను బ్లూ కోల్ట్స్ విధుల్లో వినియోగించే కార్యక్రమాన్ని సీపీ అధికారికంగా ప్రారంభించారు. అయితే మహిళా బ్లూ కోల్ట్స్ పోలీసులు విధుల్లో భాగంగా నిర్వహిస్తున్న స్థానిక సమావేశాలు సత్ఫలితాలిస్తున్నవని, అన్నీ వర్గాల ప్రజలు పోలీసులకు సహకరిస్తున్నారని తెలిపారు.



మహిళా పోలీసు కానిస్టేబుళ్లు, పురుష పోలీసులతో సమానంగా రాణిస్తున్నారన్నారు. పాయింట్ బుక్ చెకింగ్స్ , రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల కదలికలపై ఆరాతీయడం, విలేజ్ పోలీసు అధికారిణిగా రాణించడం, గ్రామ పంచాయితీల వద్ద మరియు పబ్లిక్ ప్లేసుల్లో పోలీసుల ద్వారా పొందే సేవలను గోడపత్రికలు అతికించి స్థానిక ప్రజలకు తెలియజేయడం చేస్తున్నారని సీపీ తెలిపారు.

**సీపీఆర్ విధానం పై శిక్షణ:**

ఇటీవల వయసుతో సంబంధం లేకుండా గుండెపోటుకు గురై మరణిస్తున్న వారి సంఖ్య పెరుగుతున్నట్లు నిత్యం చూస్తూనే వున్నాము. అది దృష్టిలో ఉంచుకుని కమీషనరేట్ లో పనిచేస్తున్న మహిళా పోలీసు అధికారులు మరియు సిబ్బంది అందరికీ గత నెల సెప్టెంబర్ 26వ తేదీన డి. ఎం.హెచ్ . ఓ. ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యుల సమక్షంలో కమీషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ హాలు నందు అకస్మాత్తుగా గుండెపోటు సంభవించిన వ్యక్తికి ప్రథమ చికిత్సలో భాగంగా సీపీఆర్ నిర్వహించే విధానంపై పూర్తి స్థాయిలో శిక్షణ అందించామని సీపీ గౌష్ ఆలం తెలిపారు. అయితే క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించే మహిళా బ్లూ కోల్ట్స్ పోలీసులు పూర్తి స్థాయిలో సుశిక్షితులుగా తీర్చిదిద్ది విధుల్లో చేర్చామని సీపీ తెలిపారు. అటువంటి సంఘటన ఎదురైతే బాధితులకు సీపీఆర్ నిర్వహించి ప్రాణాలను కాపాడే నైపుణ్యం వారికీ ఉందని సీపీ ఆశాభావం వ్యక్తం చేసారు. రానున్న రోజుల్లో కమీషనరేట్ ప్రజలకు మరింత నాణ్యమైన పోలీసు సేవలు అందించేందుకు మరింత కృషి చేస్తామన్నారు.









# అంగన్వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**- ప్రతి ఇంట్లో మహిళలు పోషకాహారం తీసుకోవాలి**

**- గంభీరావుపేటలో రూ. 14 లక్షల నిధులతో నిర్మించిన అంగన్వాడీ కేంద్రం ప్రారంభం**

**- ఇన్చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సూర్య గంభీరావుపేట**

గర్భిణులు, బాలింతలు, పిల్లలు అంగన్వాడీ కేంద్రాలను వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. గంభీరావుపేటలో రూ. 14 లక్షల నిధులతో నిర్మించిన అంగన్వాడీ కేంద్రాన్ని శుక్రవారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రారంభించారు.అంగన్వాడిల్లో చదివే విద్యార్థులకు కుట్టించిన యూనిఫాంలను, పోషకాహారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రతి చిన్నారికి సమీప అంగన్వాడీ కేంద్రాల్లో చదవాలని, కేంద్రాల్లో అందించే కోడి గుడ్లు, బాలామృతం, అన్నం ఇతర పోషకాహారాన్ని వారికి తినిపించాలని సూచించారు. ఆరోగ్యంగా ఉన్న పిల్లలు ఆటల్లో, చదువులో రాణిస్తారని వివరించారు.పిల్లలు బడి బయట ఉండవద్దని, రోజూ అంగన్వాడీ కేంద్రాలకు రావాలని, చేతులు శుభ్రం చేసుకోవాలని, తినాలని, ఆడుకోవాలని సూచించారు. పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి, అంగన్వాడిలో మూడు నెలలపాటు పోషకాహారం ఇవ్వాలని ఆదేశించారు. గర్భిణులు, బాలింతలు మునగ ఆకు, నువ్వులు, ఇతర కూరగాయలు, కోడి గుడ్లు, పాలు ఆహారంలో భాగం చేసుకుంటే మందులు అవసరం ఉండదని స్పష్టం చేశారు. ప్రతి ఇంట్లో మహిళలు పోషకాహారం తీసుకోవాలని, వారు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం అంతా బాగుంటుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్ సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు సిడిపిఓ ఉమారాణి, ఐసిడిఎస్ సూపర్వైజర్ రేణుక అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**ఎండపల్లి సూర్య2**

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని శుక్రవారం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన సందర్భంగా సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ తెలిపారు,మండల కేంద్రంలోని ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని కొత్తపేట గోడిసెల పేట వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు తెలిపారు..గ్రామాల్లో దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, కనీస మద్దతు ధర పొందాలని రైతులను కోరారు. కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి పిఎసిఎస్ చైర్మన్ గూడ రాంరెడ్డి, తహసిల్దార్ ఏ అనిల్ కుమార్, ఎంపీడీవో, కృపాకర్, ఆర్ ఐ అన్వేష్, ఏవో, మహేష్, పంచాయతీ సెక్రెటరీ గోమాతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలేందర్ రెడ్డి, , కోటిలింగాల గుడి చైర్మన్ పుదురి రమేష్, గెల్లు శ్రీనివాస్,కందికట్ల రాజేష్,ఎమ్మార్పీఎస్ ఉమ్మడి మండల అధ్యక్షులు చెన్న కుమారస్వామి, రైతులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ర్యాగింగ్ ను తీవ్రమైన నేరంగా పరిగణిస్తాం

**- విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత - రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**

**సూర్య-గోదావరిఖని:** ర్యాగింగ్ అనేది ఒక తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుందని, విద్యార్థుల్లో ర్యాగింగ్ అనే ఆలోచన రాకుండా పూర్తిగా నిరోధించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా చెప్పారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (సిమ్స్) వైద్య కళాశాల ఆవరణలో ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇప్పటికే తమ పోలీసులు నిర్వహించిన యాంటీ ర్యాగింగ్ అవగాహన కార్యక్రమాల్లో విద్యార్థులకు సీనియర్, జూనియర్ విద్యార్థుల మధ్య సాన్నిహిత్యం, ఒకరిపై ఒకరికి గౌరవం, ర్యాగింగ్ వల్ల తీసుకొనే చట్టపరమైన చర్యలు, శిక్షలు, ర్యాగింగ్ కు పాల్పడడం వలన కలిగే వ్యక్తిగత హానికర పరిణామాల గురించి అవగాహన కల్పించడం జరిగిందని చెప్పుకొచ్చారు. విద్యార్థులు ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడడం.. అది ఏ రూపంలో ఉన్న తీవ్రమైన నేరంగా పరిగణించబడడం జరుగుతుందని, ర్యాగింగ్ కు పాల్పడితే చట్ట పరిధిలో కేసులు నమోదు చేసి, జైలుశిక్ష, కళాశాల నుండి సస్పెన్షన్, తొలగింపు లాంటి చర్యలు తీసుకోవడం జరుగుతుందని గుర్తు



చేశారు. విద్యార్థులపై వారి తల్లితండ్రులు పెట్టుకొన్న ఆశలు, కన్న కలలు, ఎంచుకొన్న లక్ష్యాలు అర్థతరంగా ముగిసిపోయి బంగారు భవిష్యత్తు నాశనం అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఎవరైనా ర్యాగింగ్కు గురైతే ఆత్మస్థైర్యం కోల్పోవడం, తరగతులకు రావడానికి భయపడడం, మానసికంగా కృంగిపోయి బాధపడకుండా ధైర్యంగా వెంటనే పోలీసులకు, యాంటీ ర్యాగింగ్ కమిటీకి సమాచారం ఇవ్వాలి సీపీ సూచించారు. దేవున్నీ ప్రార్థిస్తే వరాలు ఇస్తాడో లేదో కానీ, వైద్యో నారాయణ హరి అంటే వైద్యులు నారాయణునితో (దేవునితో) సమానమని, వైద్య వృత్తి యొక్క గొప్పతనాన్ని, ప్రాముఖ్యతను, వైద్యులు మానవ జీవితాన్ని రక్షించే దైవంతో సమానమని గుర్తు చేశారు. ఎలాంటి చెడు వ్యసనాలకు గురికావడం, ర్యాగింగ్ పేరుతో ఇతరులని మానసికంగా బాధ పెట్టడం కానీ, ఇతరులు ఇబ్బంది పడేలాగా చేయడం, గంజాయి, డ్రగ్స్ వంటివి తీసుకుంటే ఏలాంటి ప్రమాదం పొంచి ఉంటుందనే విషయాలపై విద్యార్థులకు అవగాహన ఉండాలని అన్నారు. మెడికల్ కళాశాలకు సంబంధించిన క్యాంపస్ మొత్తం సీసీ కెమెరాలతో నిఘా ఉందని, క్యాంపస్ చుట్టూ పోలీస్ ప్యాట్రోలింగ్, ప్రత్యేక నిఘా కొనసాగుతుంది పోలీస్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని చెప్పారు. విద్యార్థుల భద్రత అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, ర్యాగింగ్ ను పూర్తిగా నిర్మూలించేందుకు పోలీసు%–%కళాశాల సమన్వయంతో కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు. సైబర్ నేరాలకు సంబంధించిన ఫిర్యాదుల కోసం 1930 సైబర్ హెల్ప్లైన్ ను సంప్రదించాలని, విద్యార్థులు బాధ్యతాయుతంగా ప్రవర్తించి, డ్రగ్స్, సైబర్ ప్రమాదాల నుంచి దూరంగా ఉండాలని ఆయన కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి మడత రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి నాగేంద్ర గౌడ్ , మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ గడ్డం నరేందర్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏ.ఇంద్రసేనారెడ్డి, ఎస్జీవో సునీత, ఎస్సై అనూష, పెద్దపల్లి జోన్ షీ టీమ్ ఇంచార్జ్ ఎస్ఐ లావణ్య, షీ టీమ్ సిబ్బంది, మెడికల్ కళాశాల ప్రొఫెసర్ లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజాగౌడ్**




**సూర్య జగిత్యాల ప్రతినిధి** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజాగౌడ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రోజున జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లాలోని నియోజకవర్గం ప్రత్యేక అధికారులు,మండల స్పెషల్ అధికారులు,ఎంపీడీవోలు,మున్సిపల్ అధికారులు, ఏఈ లు, డి ఈ లు క్లస్టర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని మంజూరైనా ఇందిరమ్మ ఇండ్లను పూర్తిస్థాయిలో గ్రౌండింగ్ చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం నిర్మించుకునే ప్రతి ఇంటికి 100% సబ్సిడీ క్రింద ప్రభుత్వం 5 లక్షల రూపాయలు అందజేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల కొరకై ఉచితంగా ఇసుక లభిస్తుందని జగిత్యాల ప్రాంతంలో కొత్తగా ఇసుక బజార్ ఏర్పాటు చేయడం జరిగిందని లబ్ధిదారులకు తెలియజేయాలని కోరారు.ఇటుక,కంకర బేస్మెంట్ పై ధరల నియంత్రణ ఇండ్లు లబ్ధిదారులకు ధరలు అనుగుణంగా ఉండేలా అధికారులను కమిటీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భవనాలు ప్రభుత్వం నిర్దేశించిన పరిణామం కలిగి ఉండాలని లబ్ధిదారులకు ఇట్టి విషయాన్ని తెలియజేయాలని, నిర్మాణాన్ని సకాలంలో నిర్మించుకునేందుకు కావాల్సిన మేస్త్రీ లు, కార్మికులను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**సూర్య జగిత్యాల టౌన్** జగిత్యాల పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో కర్యులం పాఠశాలలో నవంబర్ 14 చాచా నెహ్రూ జయంతి సందర్భంగా ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థుల చే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆలోచింపజేశాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సచిన్ మాట్లాడుతూ విద్యతో పాటు సృజనాత్మక నైపుణ్యాన్ని వెలికి తీసి వారిని బావి భారత పౌరులుగా తీర్చిదిద్దటమే శ్రీ చైతన్య టెక్నో కర్యులం పాఠశాల లక్ష్యం అని అన్నారు . ఈ కార్యక్రమంలో ఏజీఎం రాజు, కోఆర్డినేటర్ ప్రవీణ్, ప్రిన్సిపాల్ సచిన్, వైస్ ప్రిన్సిపాల్ సారిక, డీన్ నిరోష, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మంత్రి అజారుద్దీన్‌ను కలిసిన మహమ్మద్ యూసఫ్



**సూర్య, వీణవంక** మైనార్టీ వెల్ఫేర్ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్‌ను నూర్ భాషా (ఏ,బి,ఈ) గ్రూపుల తెలంగాణ రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటి సభ్యులు, జమ్మికుంటకు చెందిన మహమ్మద్ యూసఫ్ శుక్రవారం హైదరాబాద్‌లో కలిశారు. ?అఫ్జల్ గంజ్‌లోని సెంట్రల్ లైబ్రరీలో జరిగిన లైబ్రరీ వారోత్సవాల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి అజారుద్దీన్ హాజరైన సందర్భంగా ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా యూసఫ్, నూర్ భాషా కులస్తులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ?ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనకబడిన నూర్ భాషా కులస్తులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని మంత్రి అజారుద్దీన్ హామీ ఇచ్చారని యూసఫ్ తెలిపారు. మంత్రిని కలిసేందుకు సహకరించిన రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్, నూర్ భాషా (ఏ,బి,ఈ) గ్రూపుల తెలంగాణ రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మహమ్మద్ అంకూస్ లకు ఈ సందర్భంగా యూసఫ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా బాలల దినోత్సవం



**సూర్య, వీణవంక** వీణవంక మండలం హిమ్మత్ నగర్ ఎంపి యూపిఎస్ పాఠశాలలో జవహర్ లాల్ నెహ్రూ జన్మదినమైన నవంబర్ 14 సందర్భంగా బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గోనె సత్యం మాట్లాడుతూ భారతదేశానికి తొలి ప్రధానమంత్రిగా, పిల్లలకు ఎంతో ఇష్టమైన జవహర్ లాల్ నెహ్రూని చాచా నెహ్రూ అని పిలుచుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వేణు, రవళి, అంగన్ వాడి టీచర్లు లావణ్య, స్వరూప, ఆయాలు రాధమ్మ, సమ్మక్క, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే..



**సూర్య, బోయినపల్లి.** మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్యాల శ్రీనివాస్ రెడ్డి తల్లి పెంద్యాల నర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం , కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**సూర్య, వీణవంక** వీణవంక మండలం బేతిగల్ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మత్తుల కారణంగా మూడవ శనివారం విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని విద్యుత్ అధికారులు తెలిపారు. ప్రతినెల నిర్వహించే విద్యుత్ మరమ్మత్తుల దృష్ట్యా బేతిగల్ సబ్ స్టేషన్ పరిధిలోని బేతిగల్, వల్భాపూర్ గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఉదయం 10 నుండి 11.30 గంటల వరకు విద్యుత్ నిలిపివేయబడుతుందని, కావున ఆయా గ్రామాలలోని విద్యుత్ వినియోగదారులు, రైతులు ఈ స్వల్పకాలిక అంతరాయాన్ని గమనించి, సహకరించగలరని కోరారు.

## జూబ్లీహిల్స్ గెలుపు కాంగ్రెస్ అభివృద్ధికి తార్కాణం

**- వి. ప్రణవ్ బాబు**



**సూర్య, హుజూరాబాద్** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించడం పార్టీ చేస్తున్న అభివృద్ధికి తార్కానమని హుజూరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గెలవడం ద్వారా అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ పై మరింత బాధ్యత పెరిగిందని, రాష్ట్రంలో అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని మరోసారి రుజువైందని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల వైఫల్యాలను ఎండగడుతూ, రెండేళ్లలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించామని, ఇలాంటి తీర్పు ద్వారా అభివృద్ధిలో మరింత ముందుకు వెళ్తామని అన్నారు. ఉప ఎన్నికల్లో రామగుండం శాసన సభ్యుడు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తో కలిసి ఎన్నికల్లో ప్రచారం చేసిన ప్రణవ్ సోమాజీగూడ 288 బూత్ లో మంచి మెజారిటీ సాధించామని అన్నారు. బిసిల పట్ల చిత్తశుద్ధి ఉన్న పార్టీగా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఒక బిసి వర్గానికి చెందిన నవీన్ యాదవ్ ను నిలబెట్టడం ద్వారా బిసిలపై నిజమైన కమిట్ మెంట్ కాంగ్రెస్ పార్టీకి ఉందని మరోసారి రుజువైందని అన్నారు. నూతనంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన నవీన్ కుమార్ యాదవ్ కి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అబద్ధపు ప్రచారాలతో, సెంటిమెంట్ తో ఎన్ని రాజకీయాలు చేసినా జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని అన్నారు. ఇదే జోష్ లో రాబోయే స్థానిక ఎన్నికల్లో కూడా అన్ని స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## హుజూరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ సంబరాలు



**సూర్య, హుజూరాబాద్** జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించడం పట్ల శుక్రవారం హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 23 నెలలుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు విశ్వసించారని అన్నారు. అభివృద్ధి చేయాలంటే కాంగ్రెస్ పార్టీకి మాత్రమే సాధ్యమవుతుందని వారన్నారు. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి విజయాలే ఉంటాయని అన్నారు. ఏ ఎన్నికలు అయిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే విజయం సాధిస్తారని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల తిరుపతి, సొల్లు బాబు, కొలిపాక శంకర్, ఎర్ర రమేష్, శ్రీనివాస్, ఖాలిద్ హుస్సేన్, ఉప్పు శ్రీనివాస్, ఆలేటి సుశీల, యేముల పుష్పలత, కరీమా, సునీత, రాధ, గాలిబు నరేష్, తౌసిఫ్, కెఆర్ తిరుపతి, ఇమ్రాన్, కుమార్, అప్సర్, అజ్జు తదితరులు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్ ల అందజేత




**సూర్య, శంకరపట్నం** శంకరపట్నం మండల పరిధిలో మిస్సింగ్ మొబైల్ ఫోన్లను సిఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసిన అనంతరం పోలీసులు వాటిని గుర్తించి యజమానులకు తిరిగి అందజేశారు. కేశవపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో చెట్టి రమాదేవి (మొలంగూర్), సముద్రాల లక్ష్మణ్ (అంబల్ పూర్), రామగిరి సారయ్య (కొత్తగట్టు)లకు వారి మొబైల్ ఫోన్లు అందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సిఈఐఆర్ పోర్టల్ మొబైల్ ట్రాకింగ్‌కు అత్యంత ఉపయోగకరమని తెలిపారు. మొబైల్ పోగొట్టుకున్న వెంటనే సిఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేయాలంటూ ప్రజలకు సూచించారు. వివరాలు అప్‌లోడ్ చేసినప్పుడు పరికరాలు గుర్తించబడే అవకాశం ఎక్కువగా ఉంటుందని చెప్పారు. మిస్సింగ్ ఫోన్ల స్వాధీనం పై ప్రజల్లో అవగాహన పెరగాలన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ ద్వారా అవసరమైన సహాయం అందుబాటులో ఉంటుందని ఎస్ఐ తెలిపారు.

# ఎన్నికలు ఏవైనా.. కాంగ్రెస్ దే గెలుపు.

## - జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గెలుపు.. - కాల్వ శ్రీరాంపూర్ కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు.

## - మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

ఎన్నికలు ఏవైనా కాంగ్రెస్ దే గెలుపని, జూబ్లీ హిల్స్ ప్రజలు పనిచేసే పార్టీకే పట్టం కట్టారని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు అల్లం దేవేందర్ ల ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపు కున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘనవిజయం సాధిం చడం పట్ల మండల కేంద్రంలో టపాసులు పేల్చి సీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి లు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ ప్రభుత్వం పరిపాలన కొనసాగి స్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సబ్బండ వర్గాలకు సమన్యాయం జరుగుతుం దన్నారు. గత పదేళ్ల కాలంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేయని అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం 21 నెలల్లోనే చేసి చూపించిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఆరు గ్యారంటీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కింద న్నారు. బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల తప్పుడు ప్రచారాన్ని నమ్మని జూబ్లీహిల్స్ ప్రజలు పనిచేసే ప్రజా నాయకుడు నవీన్ యాదవ్ వైపే మొగ్గుచూపుడం సంతోషదాయకమన్నారు. జూబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రులు, నాయకులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్,వడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ల పాత్ర ఎంతో కీలక మన్నారు. అదే కాకుండా నియోజకవర్గంలోని కాల్వ శ్రీరాంపూర్ నాయకులు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, మాజీ సర్పంచ్ ఏం డి కలిముద్దీన్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి సజ్జు లు ఎమ్మెల్యే విజయ రమణారావు ఆధ్వర్యంలో గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించి ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడం లో సఫలీ కృతులై వారి డివిజన్లలో అధిక మెజార్టీ సాధించడం అభినందనీయమని స్థానిక కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో



పాలుపంచుకొని గెలుపు కోసం శాయశక్తుల కృషి చేసిన మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ను స్థానిక నాయకులు బాల శివప్రసాద్, కొనుకోటి శ్రీకాంత్ లు శాలువాతో సన్మానించి స్వీటు తినిపించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదాసి సతీష్, బంగారు రమేష్, మొగిలి సదానందం, పోట్యాల మొండయ్య, జిన్న రామచంద్రారెడ్డి, రాన వేన శ్రీనివాస్, ఎండి రహీం ఖాన్, గోలి సుధాకర్, పోల్సాని సునీల్ రావు, రానవేన రామస్వామి, కొనుకటి శ్రీకాంత్, మెట్టు శ్రీశైలం గౌడ్, నరసయ్య గౌడ్,ఏనగంటి నవీన్, కనుకేష్, కుమార్, శ్రీనివాస్, రాజు, తదితరులు పాల్గొన్నారు.





## రూ.4.85 కోట్లతో 6.5 క్యూబిక్ మీటర్ షావెల్ కొనుగోలు

### - ప్రారంభించిన జిఎం బండి వెంకటయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



రూ.4.85 కోట్లతో 6.5 క్యూబిక్ మీటర్ షావెల్ కొనుగోలు చేయడం జరిగిందని ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య అన్నారు. ఏరియా షావల్ సెక్షన్ నందు శుక్రవారం ఆర్జీ-2 ఏరియా జిఎం బండి వెంకటయ్య నూతనంగా కొనుగోలు చేసిన టాటా హిటాచి కంపెనీ ద్వారా తయారు చేయబడిన '6.5' క్యూబిక్ మీటర్ షావెల్ లను పూజా కార్యక్రమానంతరం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం బండి వెంకటయ్య మాట్లాడుతూ ఓసీపీ-3 ఉపరితల గని నందు 6.5 క్యూబిక్ మీటర్ సామర్థ్యం కలిగిన షావల్ ను ప్రారంభించుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ యొక్క కొత్త యంత్రాలను పూర్తిగా సద్వినియో గపరుచుకొని గనికి నిర్దేశించినటువంటి లక్ష్యాన్ని, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని కోరారు. అందరి కృషి ఉంటేనే సంస్థకి మనుగడ ఉంటుందని, గని యొక్క ఉత్పత్తి ఉత్పాదకత పెరిగినప్పుడే కొత్త యంత్రాల కొనుగోలు చేయవచ్చని, అందరు పూర్తి పనిగంటలు భద్రత ప్రమాణాలు పాటిస్తూ పనిచేసి సింగరేణి సంస్థ ని లాభాల దిశలో పయనించేందుకు కృషి చేయాలని కోరారు. ఓసీపీ-3 లో అన్ని యూనియన్ ప్రతినిధులు, కార్మికులు కలిసి పని చేసి ఓసీపీ-3 ని కంపెనీలోనే 2వ స్థానంలో నిలిపినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-2 ఏరియా బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ఎస్ఓటు జిఎం ఏం.రాముడు, ఏరియా ఇంజనీర్ సుజన్ మెహ్రా, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్, ఐఈడి డిజిఎం చంద్రశేఖర్, సర్వే డిజిఎం భూక్యా దేసాయి, ఏరియా సెక్యూరిటి ఆఫీసర్ షరీఫ్, పిఓ ఉదయ్ హరిజన్, పిఈ జివి రాజాజి, మేనేజర్ భారత్ కుమార్, షావల్ డిజిఎం నాగేశ్వర రావు, సిఎంఓఏఐ ఎపెక్స్ మెంబర్ పెద్ది నర్సింహులు, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ శాంసన్, ఫిట్ సెక్రటరీ మహేందర్, సేఫ్టీ ఆఫీసర్ లక్ష్మణ్ రావు, సంక్షేమాధికారులు సాయికృష్ణ, అజీజ్, యూనియన్ ప్రతినిధులు రాజా సాగర్, ఇతర యూనియన్ ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సింగరేణి లో 1.70 లక్షల ఫైళ్లను తనిఖీ చేశారు...

### 56,200 ఫైళ్లు నిరుపయోగమని తొలగించారు

### - సింగరేణి సంస్థకు స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 5.0లో జాతీయ స్థాయి ఉత్తమ అవార్డు

### - కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి నుంచి అవార్డును స్వీకరించిన సీఎండీ ఎన్. బలరాం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కేంద్ర బొగ్గు, గనుల శాఖ ఆధ్వర్యంలో కోల్ ఇండియా కంపెనీలు, సింగరేణి, ఇతర గనుల సంస్థలలో నిర్వహించిన స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 5.0 కార్యక్రమంలో సింగరేణి సంస్థ జాతీయ స్థాయిలో అత్యుత్తమ కంపెనీగా ఎంపికైంది. గురువారం సాయంత్రం కొత్త ఢిల్లీలో జరిగిన బహుమతి ప్రధానోత్సవం వేడుకలలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి సింగరేణి సంస్థకు లభించిన అత్యుత్తమ స్వచ్ఛత కంపెనీ అవార్డును సింగరేణి చైర్మన్, ఎండీ నూనావత్ బలరాం నాయక్ కు అందజేశారు. దీనిపై సంస్థ సీఎండీ నూనావత్ బలరామ్ నాయక్ తన హర్షం ప్రకటిస్తూ సింగరేణి సంస్థలో స్పెషల్ క్యాంపెయిన్ 5.0 ను విజయవంతం చేసిన ఉద్యోగులను, అధికారులను అభినందించారు సింగరేణి సంస్థ బొగ్గు, విద్యుత్ గ్రీన్ ఎనర్జీ వంటి ఉత్పత్తిలోనే కాదు పచ్చదనం, పరిశుభ్రతలో కూడా మంచి పేరు తీసుకురావడం సంతోషకరమన్నారు. గత నెల గాంధీ జయంతి నుండి 30 రోజులు పాటు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు గనుల ప్రాంతాల్లో స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 5.0 ను నిర్వహించారు. సింగరేణి వ్యాప్తంగా మొత్తం 355 ప్రదేశాలలో 765583 చదరపు అడుగుల విస్తీర్ణంలో శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే వివిధ శాఖల్లో సంవత్సరాల తరబడి నిరుపయోగంగా పడి ఉన్న ఫైళ్లను కూడా తొలగించారు. 1,70,000 ఫైళ్లను తనిఖీ చేసి వీటి నుంచి పూర్తిగా నిరుపయోగమని భావించిన 56,200 ఫైళ్లను సంబంధిత కార్యాలయాలు గనుల నుంచి తొలగించారు. దేశవ్యాప్తంగా కోల్ ఇండియా కంపెనీ తో పాటు ఇతర కంపెనీలు కలిసి 14 సంస్థలలో ఈ కార్యక్రమం చేపట్టగా సింగరేణి సంస్థ అన్నింటినీ మించి అగ్రస్థానంలో నిలిచింది. ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్, బొగ్గు మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రెడ్డిపల్లి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

### - దాతల చేయూత..!

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం రెడ్డిపల్లి ఎంపియుపిఎస్ పాఠశాలలో భారతదేశ మొదటి ప్రధాని చాచా నెహ్రూ జయంతి సందర్భంగా స్వయం పరిపాలన దినోత్సవంను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ?ఈ సందర్భంగా విద్యార్థులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు దాతలు ముందుకు వచ్చారు. పోతుల నర్సయ్య, మాడ కరుణ, మాజీ ఉప సర్పంచ్ మాడ విజయేందర్ రెడ్డి ముగ్గురు కలిసి సుమారు రూ. 50 వేల విలువైన వస్తువులను పాఠశాలకు అందించా రు.?వాటర్ ప్యూరిఫైయర్ (త్రాగునీటి శుద్ధి యంత్రం), ?విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు, ?షూస్, ?బెల్టులు, ?ఐడీ కార్డులు అందజేసి వాటర్ ప్యూరిఫైయర్‌ను ఈ సందర్భంగా ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ లో పాఠశాల అధ్యాపకులు దాతలను శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ రెడ్డిపల్లి పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ అంది స్తామని, అవసరాలుంటే సంప్రదించవచ్చని తెలిపారు. రాబోయే రోజుల్లో పాఠశాల అభివృద్ధిని తమ బాధ్యతగా తీసుకుంటామని పేర్కొన్నారు.? ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం దేవసాని పద్మ, విశిష్ట అతిథులుగా ఎంఈఓ శోభారాణి, శ్రీనివాస్, కాంప్లెక్స్ హెచ్ఎం. అకాడమిక్ మానిట రింగ్ కో ఆర్డినేటర్ అశోక్ రెడ్డి, కరీంనగర్ విలీన విద్య కో ఆర్డినేటర్ (సమగ్ర శిక్ష) ఆంజనేయులు, (ఏఏపిసి) అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ రమణ, అతిథులుగా రెడ్డిపల్లి కార్యదర్శి హరీష్ పాల్గొన్నారు.

## చికెన్ మార్ట్ ను ప్రారంభించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణంలోని తీన్ ఖని చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన జగిత్యాల చికెన్ మార్ట్ ను మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా టిడబ్ల్యూజెఎఫ్ అధ్యక్షులు మహ్మద్ ఇమ్రాన్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా జగిత్యాల చికెన్ మార్ట్ నిర్వాహకులు ఆసిమ్ సవాన్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జగిత్యాల జిల్లా టిడబ్ల్యూజెఎఫ్ అధ్యక్షులు మహ్మద్ ఇమ్రాన్ లను నిర్వాహకులు ఆసిమ్ సవాన్ శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మోసిక్ 99టీవీ రిపోర్టర్ నాయకులు బారీ, నేహాల్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మొలంగూర్ సెంటర్‌లో బాలల దినోత్సవం నిర్వహణ

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండలంలోని మొలంగూర్ సెంటర్‌లో శుక్రవారం సూపర్ వైజర్ పద్మ ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, వారి ఆరోగ్యం కోసం సరైన పోషకాహారం అత్యంత అవసరమని పేర్కొన్నారు. తల్లులు పిల్లలను అంగన్ వాడికి నిరంతరం పంపించాలని, అక్కడ ఆటపాటల ద్వారా పిల్లలకు ప్రాథమిక విద్య అందుతుందన్నారు.అంగన్ వాడిలో లభించే కార్యకలాపాలు పిల్లల మానసిక వికాసానికి తోడ్పడతాయని ఆమె తెలిపారు. హెల్త్ సూపర్ వైజర్ సరోజన మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం కుటుంబ ఆరోగ్యానికి పునాది అని చెప్పారు. మహిళలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, అంగన్ వాడి టీచర్, ఆశా వర్కర్లు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు

**సూర్య, మల్యాల**



జూబ్లీహిల్స్ లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీ తో విజయం సాధించడంతో మండల కేంద్రం అంగడి బజార్లో శుక్రవారం కాంగ్రెస్ శ్రేణులు టపాకాయలు కాల్చి మిఠాయిలు పంపిణీ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి కాంగ్రెస్ పార్టీ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ మల్యాల సింగిల్ విండో చైర్మన్ ముత్యాల రామలింగారెడ్డి కాంగ్రెస్ నాయకులు దారం ఆదిరెడ్డి వెల్మ లక్ష్మారెడ్డి యువజన మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి నేరెళ్ల సతీష్ రెడ్డి మ్యాక లక్ష్మణ్ ముత్యాల నరసింహారెడ్డి తాళ్ల హరినాథ్ దూడం రామాంజనేయులు బట్టు విజయ్ యువజన మండల ఉపాధ్యక్షులు నాగులపేట సంజీవ్ తదితరులుపాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తి లక్ష్యం చేరాలి

**-సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ప్రభుత్వ ఆర్డర్లు అందిస్తాం -మార్కెట్ కు అనుగుణంగా ముందుకు వెళ్లాలి**

**-అందరూ భీమా పథకాలలో చేరాలి -సిరిసిల్ల జిల్లా కేంద్రంలో యధావిధిగా చేనేత జౌళి శాఖ కార్యాలయం సేవలు**

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ -సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ పై సమీక్ష సమావేశం**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

మహిళా సంఘాల సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి యూనిఫాం చీరల క్లాత్ ఆర్డర్ లక్ష్యం చేరాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో చేనేత జౌళి శాఖ అధికారులు, వస్త్ర పరిశ్రమ కార్మికులు, ఆసాములు, యజమానులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ముందుగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఇందిరా మహిళా శక్తి యూనిఫాం చీరల క్లాత్ ఆర్డర్ కేటాయింపు, ఉత్పత్తిపై మాక్స్ సొసైటీలు వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ఆర్డర్ ప్రకారం వస్త్ర పరిశ్రమ బాధ్యులు ఈ నెల 24 వ తేదీలోగా పూర్తి చేయాలని సూచించారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి



అన్ని ఆర్డర్లు అందిస్తామని స్పష్టం చేశారు. అలాగే పరిశ్రమ బాధ్యులు సైతం మార్కెట్ ఆర్డర్లు పొందేలా ముందుకు సాగాలని పేర్కొన్నారు. కార్మికుల విజ్ఞప్తి మేరకు ఐ డీ ఓ సీ లో ఉన్న చేనేత జౌళి శాఖ కార్యాలయం సిరిసిల్లలోని కార్యాలయానికి తరలిస్తామని తెలిపారు. వస్త్ర పరిశ్రమలోని వారందరూ నేతన్న భద్రత, నేతన్న భరోసా పథకాల్లో నమోదు కావాలని సూచించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజనలో నమోదు కావాలని కోరారు. దీంతో వారి కుటుంబాలకు ఎంతో భరోసాగా ఉంటుందని, ఈ నెల 18, 19 తేదీల్లో ప్రత్యేక క్యాంపులు పెట్టి అర్హులందరిని చేర్పించాలని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కింద అమలు అవుతున్న పథకాల పూర్తి సమాచారం, సబ్సిడీ వివరాలతో కూడిన పంప్లేట్లు సిద్ధం చేసి, వస్త్ర పరిశ్రమ వారికి అందించాలని సూచించారు. ఆధునికత పై అవగాహన పెంచుకొని, నూతన పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు రావాలని పేర్కొన్నారు. విద్యుత్, పాత బకాయిల విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. సమావేశంలో చేనేత జౌళి శాఖ ఏడీ రాఘవరావు, డీఆర్డీఓ శేషాద్రి, ఎల్డీఎం మల్లికార్జున రావు, అధికారులు, సిబ్బంది, వస్త్ర పరిశ్రమ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ లో ఘనంగా పిల్లల దినోత్సవ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ పాఠశాలలో శుక్రవారం జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాలలో నెహ్రూ వేషధారణ లో ఉన్న పిల్లలతో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పిల్లలకి మరింత జ్ఞానం ఇవ్వడం కోసం బాగా ప్రిపేర్ అవుతారని, అప్పుడు మాత్రమే తరగతి గదులలో మరింత బాగా బోధిస్తారని అన్నారు. స్వయం పాలన దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయుల కష్ట నష్టాలు మీకు అర్థమైతాయని అన్నారు. ఈ సందర్భంగా పరీక్ష ఫలితాల్లో మంచి ఫలితాలు సాధించిన పిల్లలకు, కరాటేలో పతకాలు, అండర్ – 14 షాట్ పుట్ లో రాష్ట్రస్థాయికి ఎంపికైన 9వ తరగతి చిట్యాల శ్రేయస్ లను సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించాలి

**- ఆర్జీ-3, ఏపిఎ డివిజన్ లలో పర్యటించిన డైరెక్టర్ ఎల్ వి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించాలని డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం అడ్రియాల లాంగ్ వాల్ గనిని, ఓసీపీ-1 ప్రాజెక్ట్ ను సందర్శించారు. అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రత తో సాధించడానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. అనంతరం డైరెక్టర్ ఆపరేషన్స్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి లాంగ్వాల్ 3వ ప్యానెల్ సాల్వేజింగ్ పనుల పురోగతి, 4వ ప్యానెల్ తయారీ పనులపై చర్చించారు. వారు మాట్లాడుతూ లాంగ్వాల్ సాల్వేజింగ్ పనులు త్వరగా పూర్తి చేసి, లాంగ్ వాల్ నుండి భద్రత తో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. అనంతరం ఓసీపీ-1 వ్యూ పాయింట్ నుండి క్వారీలో నడుస్తున్న పనులను పరిశీలించారు. నిర్దేశించిన లక్ష్యాలను సాధించుటకు తీసుకుంటున్న భద్రతా చర్యలు, ప్రణాళికల వివరాలను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు డైరెక్టర్ కి వివరించారు. అనంతరం ఎస్ఎంఎస్ ప్లాంట్ సందర్శించి ప్లాంట్ సామర్థ్యాన్ని పెంచడం కోసం నడుస్తున్న పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, ఎస్వోటు జిఎం బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు కె.జనార్ధన్, జె.రాజశేఖర్, ప్రవీణ్ వి పాంటింగ్, ప్రాజెక్ట్ ఇంజినీర్లు టి.రఘురాం, ఉదయ్ భాస్కర్, సివిల్ డిజిఎం రాజేంద్ర కుమార్, ఓసీపీ-1 మేనేజర్ రావుల పాపయ్య, సర్వే అధికారి హన్మండ్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో పండిత్ జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు పురస్కరించుకొని బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా విద్యార్థులు స్వయం పాలన నిర్వహించడం జరిగింది.పాఠశాల ఆవరణలో విద్యార్థులు ఆట వస్తువులు,పూలు చిన్నారులకు సంబంధించిన బొమ్మలు చే ఆలంకరణ చేయడం జరిగింది.వాటిని చూసి చిన్నారులు కేరింతలు చేశారు.విద్యార్థులు వివిధ రకాల వేషధారణలో ముస్తాబై అందరిని అలరించారు. విద్యార్థులకు డ్రాయింగ్,వ్యాసరచన పోటీ,ర్యాంప్ వాకింగ్ వంటి వివిధ రకాల పోటీలు నిర్వహించడం జరిగింది.అనంతరం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసి స్వీట్ పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జె తిరుపతి రావు, ప్రిన్సిపల్ జే వేణుగోపాలరావు,విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## న్యాయవాదికి తోటి న్యాయవాదుల అండ

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో పెద్ద బోనాలకు చెందిన బద్దెనపల్లి నరేష్ వృత్తి రీత్యా న్యాయవాది గా కొనసాగుతున్నారు.గత కొద్ది రోజులుగా లివర్ సమస్యతో బాధపడుతున్న అతని చికిత్సకు అవసరమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న తోటి న్యాయవాదులు స్పందించి సహాయ హస్తం చాటారు.నరేష్ వైద్య ఖర్చుల నిమిత్తం సోదర న్యాయవాదులు అందరూ కలసి 19,000/- రూపాయలను సహాయంగా శుక్రవారం నరేష్ ఇంటిని సందర్శించి న్యాయవాదులు అతని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని మానసిక ధైర్యం కోల్పోకుండా ఉండాలని ప్రోత్సహిస్తూ ఆర్థిక సహాయాన్ని అందజేశారు.తన పరిస్థితిని గమనించి అండగా నిలిచి ఆర్థికంగా సహకరించిన సోదర న్యాయ వాదులందరికీ బద్దెనపల్లి నరేష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ తంగళ్లపల్లి వెంకట్,న్యాయవాదులు కడగండ్ల తిరుపతి,బర్ల శ్రీనివాస్,కర్రోళ్ల శంకర్,ఆలూరి చంద్రశేఖర్,సిరిపాక దేవరాజు,అక్కేనపల్లి అజయ్, ప్రశాంత్,దొబ్బల శ్రీనివాస్,సడిమెల శేషగిరి పాల్గొన్నారు.

## జేఎన్టీయూ కళాశాలలో జాతీయ స్థాయి వర్క్ షాప్

**సూర్య, సెంటినరీ కాలనీ**

మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి వర్క్ షాప్ శుక్రవారం జరిగింది. ఇంజనీరింగ్ ఫిజిక్స్, ఇంజనీరింగ్ కెమిస్ట్రీ లో సాంకేతిక అభివృద్ధిపై జరిగిన వర్క్ షాప్ ను కళాశాల ప్రిన్సిపాల్ బి. విష్ణువర్ధన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు పరిశోధనలపై ఆసక్తిని పెంచడానికై వర్క్ షాప్ ను ఏర్పాటు చేశామన్నారు. వర్క్ షాప్, సెమినార్లను ప్రోత్సహిస్తున్నట్టు చెప్పారు. విద్యార్థులు నిష్ణాతులు చెప్పిన అంశాలను అర్థం చేసుకొవాలని, నూతన పరిశోధనలపై దృష్టి సారించాలని కోరారు. వర్క్ షాప్ కు హజరైన విద్యార్థులు ప్రయోగాత్మక పరిశోధనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం. ఉదయ్ కుమార్, వరంగల్ నిట్ కు చెందిన ప్రొఫెసర్లు కె.లక్ష్మారెడ్డి (కెమిస్ట్రీ) డి.హరనాథ్ (ఫిజిక్స్), కన్వీనర్లు డాక్టర్ బి.శంకర్, ఐ.మహేందర్, డాక్టర్ జి.రాజేష్ కుమార్, స్టూడెంట్ కో-ఆర్డినేటర్లు రాంతేజ, శ్రీజ, నవ్య, ప్రణీత్, వర్షిత, మమత, సమీద్, తేజ, మంథని కళాశాలతో పాటు కరీంనగర్ కు చెందిన వాగేశ్వరి, ట్రినిటీ 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రగతి పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

**సూర్య,రాయికల్**

రాయికల్ లోని ప్రగతి పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి సుధవేణి నాగరాజు పాఠశాల యాజమాన్యానికి పాదపూజ చేసి గురువుల పట్ల గల గౌరవాన్ని చాటుకున్నారు.పాఠశాల పదో తరగతి విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా తరగతులు నిర్వహించడం ఆకర్షణగా నిలిచింది.బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల ఆధ్వర్యంలో 30 మంది పేదవారికి అన్న ప్రసాదం పంపిణీ చేయగా,చిన్నారుల కోసం వెల్ బేబీ షో, మ్యాజిక్ షో అందరిని ఆకట్టుకున్నాయి.విభిన్న పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులు ప్రిన్సిపాల్ బాలె శేఖర్, కరస్పాండెంట్ జయశ్రీ,అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్ చేతుల మీదుగా ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ బాలల దినోత్సవం మా పాఠశాలలో కేవలం వేడుక మాత్రమే కాదు,పిల్లల్లో సేవాభావం,క్రమశిక్షణ, సృజనాత్మకత పెంపొందించే మంచి అవకాశం అన్నారు.పూర్వ విద్యార్థులు తిరిగి వచ్చి పాఠశాలకు గౌరవం చాటడం గర్వకారణం అన్నారు.భవిష్యత్తులో మరింత నూతన కార్యక్రమాలతో పిల్లల్లో ప్రతిభను వెలికితీయడానికి కృషి చేస్తాం అని ఆయన అన్నారు.వేడుకల్లో ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ గెలుపు కాంగ్రెస్ అభివృద్ధికి మలుపు

**సూర్య, వీణవంక**

జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ బంపర్ విక్టరి సాధించిన నందుకుగాను వీణవంక మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ సెంటిమెంట్ తో బిఆర్ఎస్ ఎన్ని రాజకీయాలు చేసినా జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని, జూబ్లీహిల్ ఎన్నికల్లో గెలవడం ద్వారా అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ మరింత బాధ్యత పెరిగిందని, రాష్ట్రంలో అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని మరోసారి రుజువైందని తెలిపారు. నూతనంగా ఎమ్మెల్యే గా ఎన్నికైన నవీన్ కుమార్ యాదవ్ కి హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎండి. సాహెబ్ హుస్సేన్, కొమ్మిడి రాకేష్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ శ్రీపతి రెడ్డి, రషీద్, ధర్మకర్త మధుకర్ రెడ్డి, ఐలయ్య యాదవ్, సతీష్ యాదవ్, నల్ల కొండల్ రెడ్డి, ఓరం శ్రీనివాస్, జగన్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, గట్టయ్య, సంపత్, గెల్లు కొమురయ్య, లక్ష్మయ్య, గుంటి రవీందర్, కాసాని శ్రీనివాస్, పోరెడ్డి తిరుపతి రెడ్డి, ప్రశాంత్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# ఐఎంఏ, లయన్స్ క్లబ్, మెడికవర్ సంయుక్తంగా డయాబెటిస్ డే

**- ఆకట్టుకున్న 2 కె వాక థాన్ - షుగర్ వ్యాధి నియంత్రణపై ప్రజలకు సూచనలు**

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలో శుక్రవారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి, రాజన్న సిరిసిల్ల ఐఎంఏ, లయన్స్‌క్లబ్ సంయుక్తంగా వరల్డ్ డయాబెటిస్ డే నిర్వహించారు. ఇందులో భాగంగా వేములవాడ సినారె కళామందిర్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు 2 కె వాకథాన్ చేపట్టారు. ఈ సందర్భంగా షుగర్ వ్యాధిపై ప్రజలకు పలువురు వైద్యులు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ షుగర్ అదుపులో పెడితేనే ఆరోగ్యకరమైన జీవనం సాధ్యమని తెలిపారు. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా ఆధునిక జీవనశైలి వల్ల పలువురు షుగర్ వ్యాధి బారిన పడి ఆరోగ్యపరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ వ్యాధి వల్ల యువత శక్తి నిర్వర్యమవుతోందని ఆందోళన




వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ మధుమేహంపై అవగాహన కలిగి, తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వ్యాధి బారిన పడకుండా కాపాడుకోవచ్చని వెల్లడించారు. మధుమేహం రావడానికి ప్రధానంగా శరీరంలో ప్యాంక్రియాస్ దెబ్బతిని ఇన్సులిన్ ఉత్పత్తి కాకపోవడమే అన్నారు. పుట్టుకతో వచ్చే జన్యుపరమైన కారణాలు, జంక్ ఫుడ్, వ్యాయామం లేకపోవడం, బరువుయ పెరగడం, స్థూలకాయం, మానసిక ఒత్తిడికి గురవ్వడం వల్ల కూడా ఈ వ్యాధి సోకుతుందని తెలిపారు. తరచుగా మూత్ర విసర్జన, దాహం వేయడం, ఆకలి పెరగటం, బరువు తగ్గిపోవటం, నీరసం, పిల్లలు రాత్రి వేళల్లో పక్కతడపటం వంటివి లక్షణాలుంటే వైద్యుడిని సంప్రదించి వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జనరల్ ఫిజీషియన్ డాక్టర్ లోకేష్, క్రిటికల్‌కేర్ నిపుణులు డాక్టర్ మణిప్రసాద్, లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ చీకోటి సంతోష్, డాక్టర్ ఆనంద్‌రెడ్డి, డాక్టర్ దీప్తి, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ అనిల్, డాక్టర్ శ్రీనివాస్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ప్రవీణ్, వేములవాడ సీఐ వరప్రసాద్, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, లక్ష్మిరాజం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనకే ప్రజల మొగ్గు..

**- జూబ్లీహిల్స్ విజయంపై కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు**

**సూర్య, వేములవాడ**



జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను దాదాపు 25 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించారని, ప్రజా పాలనకే ప్రజలు మొగ్గు చూపారని వేములవాడ పట్టణ కాంగ్రెస్ నాయకులు అన్నారు. శుక్రవారం జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడం పట్ల తిప్పాపూర్ బస్టాండ్ లో బాణాసంచా కాల్చి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పరిపాలనలో ప్రజలకు సంక్షేమ ఫలాలు అందడంతో ప్రజల సుఖసంతోషాలతో ఉన్నారని, ఎన్నికల సమయంలో కేటీఆర్ హైడ్రా పేరుతో ఓటర్లను భయభ్రాంతులకు గురి చేశారని, అయినా ప్రజలు కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టారని, బిజెపి, బిఆర్ఎస్ మాటలను ప్రజలు పట్టించుకోలేదని, జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ప్రజలు నిరూపించారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందడానికి జూబ్లీహిల్స్ ఎన్నిక శుభసూచకమని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి నాయకులు కూరగాయల కొమరయ్య, వస్తాది కృష్ణ, అన్నారం శ్రీనివాస్, ఇప్పపుల అజయ్, పుల్కం రాజు, పులి పులి రాంబాబు, నాగుల రాము, ముంజ ఉపేందర్, కోయల్ కార్ మస్తాన్, కోలాకాని రాజు, అబ్దుల్ రజాక్, కట్కూరు శ్రీనివాస్, నాగుల విష్ణు, నాగుల రవీందర్, కొక్కుల బాలు, అంబాటి చందు, సాబీర్, మర్రిపల్లి రాజు, జగదాంబ గణేష్, తదితరులు తదితరులున్నారు.

## టీ-సాట్, టీఎస్ జిహెచ్ఎంఏ రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలో మల్యాల విద్యార్థినికి ప్రథమ బహుమతి

**సూర్య చందుర్తి**




తెలంగాణ స్కిల్స్ అకడమిక్ అండ్ ట్రైనింగ్, తెలంగాణ స్టేట్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో టీ-సాట్ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలో రాజన్న జోన్ జట్టు ప్రథమ స్థానం లో నిలువగా రాజన్న జోన్ జట్టుకు చందుర్తి మండలం మల్యాల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పులి కీర్తన ప్రాతినిధ్యం వహించి రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి పొందారు. రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం లో నిలిచిన విద్యార్థులకు రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మెమెంటో, అభినందన పత్రం అలాగే క్యాష్ ప్రైస్ అందజేసినారు. రాష్ట్రస్థాయి క్విజ్ పార్టీలో ప్రతిమ స్థానం పొందిన పులి కీర్తనను చందుర్తి మండల విద్యాధికారి వినయ్ కుమార్, మల్యాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శరత్ చంద్ర, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు పీసరి మంజుల, స్వామి వివేకానంద సేవాసమితి సభ్యులు, గ్రామస్తులు అభినందించినారు.



## ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు.

**సూర్య చందుర్తి**

భారత మొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా చందుర్తి మండలం లోని పలు ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం రోజున బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నెహ్రూ జయంతిని స్వ పరిపాలన దినోత్సవం గా జరుపుకుంటారు. ఈ సందర్భంగా చందుర్తి మండలం సనుగుల ప్రభుత్వ పథమిక పాఠశాల, మరిగడ్డ ఎస్సీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠలు బోధించారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉపాధ్యాయులకు ఎలాంటి అనుభూతులు ఇబ్బందులు ఉంటాయో విద్యార్థులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయా పాఠశాలలో క్విజ్, ఉపన్యాస, పాటల పోటీలను నిర్వహించి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్కూరి ముఖేష్, వరిగడ్డ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్కై స్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**- ఉపాధ్యాయ విధులలో ఆకట్టుకున్న విద్యార్థులు**

**సూర్య, వేములవాడ**




వేములవాడ పట్టణంలోని స్కై స్కూల్‌లో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాచా నెహ్రూ జయంతి సందర్భంగా నెహ్రూ జయంతి పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ వేషాధరణలో విద్యార్థులు విధులు చేపట్టడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు ఇచ్చిన ఉపన్యాసాలు, నృత్య ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రతిభ, ఉత్సాహం, సృజనాత్మకతలకు అభినందనలు వెల్లువెత్తాయి.

## ఉచిత షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రంలో రుద్రంగి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ ప్రజలకు ఉచితంగా షుగర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ షుగర్ వ్యాధి ముందే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవడం వల్ల దానిని నివారించవచ్చన్నారు. షుగర్ వ్యాధి వచ్చిన వారు తమ ఆహార అలవాట్లను మార్చుకుంటే చాలా మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు బండి యాదగిరి, కోమిరె శంకర్, తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, గోడికార్ హిరోజీ, మంచె రమేష్, అంబటి శంకర్, తీగల శశిధర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుడు.. ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు

**- కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న నిరుపేద ఉద్యమకారుడు**

**- ఆదుకోవాలని వేడుకుంటున్న మంగలి చెంద్రమౌళి**

**సూర్య గంభీరావుపేట**



నిరుపేద సామాజిక ఉద్యమకారుడి కుటుంబం ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన మంగలి చంద్రమౌళి గత నాలుగు దశాబ్దాల నుండి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ కొరకు అనేక పోరాటాలు చేసిన వ్యక్తి మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు నిరంతరం కష్టపడి ఎన్నోసార్లు పోలీసులతో లాటి చార్జి అరెస్టులు అయి, ఎన్నో ఉద్యమాలు చేశాడు. గత 25 రోజులుగా ఆరోగ్యం పరిస్థితి బాగాలేక హార్ట్ స్ట్రోక్,కిడ్నీ ఇన్ఫెక్షన్,లంగ్స్ ఇన్ఫెక్షన్ సోకడంతో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలని వేడుకుంటున్నారు. దాతలు జి పే /ఫోన్ పె నెం. 9704230445 తోచిన సహాయం చేయాలని ఏం ఆర్ పి ఎస్ నాయకులు శనిగరపు నరేష్ వర్మ, బండమీది దేవయ్య రాఘవాపురం వెంకటేష్ ఇరికి చందు తదితరులు కోరారు.

## ఘనంగా జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండల కేంద్రంలో శుక్రవారం హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో నెహ్రూ కీలక పాత్ర పోషించారని, ఆయన ఒక గొప్ప నాయకుడు, రచయిత, రాజనీతిజ్ఞుడని, దేశ పురోభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారని కొనియాడారు. నెహ్రూ పిల్లలను ఎంతో ప్రేమగా చూపేవారని, అందుకే ఆయన పుట్టినరోజు అయిన నవంబర్ 14ను దేశవ్యాప్తంగా బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. పిల్లల భవిష్యత్తుకు సరైన విద్య, ఆరోగ్యం, పోషకాహారం చాలా ముఖ్యమని ఆయన నమ్మేవారన్నారు. పండిట్ నెహ్రూ ఆదర్శాలను అనుసరిద్దామని, దేశభక్తిని, దయను, విద్య పట్ల గౌరవాన్ని పెంపొందించుకుందామన్నారు. ఆ మహా నాయకుని స్ఫూర్తితో ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులుగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కనుమల్ల సంపత్ అన్నం ప్రవీణ్ పెద్ది శివకుమార్ మంకు ఐలయ్య గ్రామ శాఖ అధ్యక్షులు మీసా రాజయ్య మర్రి వీరారెడ్డి బండి మల్లయ్య తోడేటి కిషన్ మూరెడ్ల రమేష్ గోరుకుంట్లస్వామి మిట్ట మోహన్ రావు గూడెపు ఓదెలు మట్ట అరవింద్ రెడ్డి కెటీకే తిరుపతిరెడ్డి పైడిపల్లి దేవేందర్ జిల్లెల్ల జలంధర్ రెడ్డి పెద్ది అభిలాష్ మారెపల్లి వంశీ రావుల రాజబాబు కందాల దేవేందర్ ఎండి అజ్గర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో శుక్రవారం ఏసీబీ అధికారులు ఆకస్మిక సోదాలు నిర్వహించారు. ఏసిబి డిఎస్పి విజయ్ కుమార్ నేతృత్వంలో సిబ్బంది కార్యాలయంలోని డాక్యుమెంట్లతో పాటు పలు ఫైళ్లను సైతం క్షుణ్ణంగా పరిశీలించారు. సబ్ రిజిస్టర్ కార్యాలయం లోపల నుండి బయటికి ఎవరు రాకుండా బయట ఉండి ఎవరు లోపటికి వెళ్లకుండా కట్టడి చేసి ఈ తనిఖీలను చేశారు. నకిలీ రిజిస్ట్రేషన్లు, అక్రమ డాక్యుమెంట్లపై వచ్చిన ఫిర్యాదుల కారణంగానే ఈ తనిఖీలు నిర్వహించినట్లు తెలుస్తుంది. రిజిస్ట్రేషన్, తదితర కార్యకలాపాలతో జనాలతో కిటకిటలాడే సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏసీబీ దాడులతో వెలవెలబోయింది. సబ్ రిజిస్టర్ కార్యాలయం పై ఏసీబీ సోదాల నేపథ్యంలో డాక్యుమెంట్ రైటర్లు తమ షాపులకు తాళాలు వేసి అక్కడినుండి వెళ్ళిపోవడం కనిపించింది.

## ప్రమాదవశాత్తు భవనంపై నుండి పడి వ్యక్తి మృతి

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రానికి చెందిన గంధం శంకర్(56) అనే వ్యక్తి ప్రమాదవశాత్తు భవనంపై నుండి పడి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గంధం శంకర్ తన నిర్మాణంలో ఉన్న ఇంటిపైన గోడకు బుధవారం ఉదయం నీరు పడుతుండగా ప్రమాదవశాత్తు భవనంపై నుండి పడి శంకర్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రగాయాలైన గంధం శంకర్ ను కరీంనగర్ లోని ప్రైవేట్ ఆసుపత్రికితరలించి చికిత్స అందిస్తుండగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడని తెలిపారు. మృతుడు శంకర్ కు భార్య, కుమారుడు ఉన్నారు.

# డయాబెటిస్ ఒక దీర్ఘకాలిక వ్యాధి

## - ఒత్తిడిని తగ్గించుకొని, జీవనశైలి మార్పుతోనే ఆరోగ్యం - కరీంనగర్ మెడికవర్ వైద్యుల వెల్లడి

**సూర్య-గోదావరిఖని:** డయాబెటిస్ (మధుమేహం) అనేది రక్తంలో గ్లూకోజ్ (చక్కెర) స్థాయిలు ఎక్కువగా ఉండే ఒక దీర్ఘకాలిక వ్యాధి అని, దీనిని అదుపులో ఉంచుకోకపోతే సైలెంట్ కిల్లర్ గా మానవ శరీరాన్ని ప్రమాదంలోకి నెట్టి వేస్తుందని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నాగరాజు, డాక్టర్ సత్యనారాయణ, క్రిటికల్‌కేర్ నిపుణులు డాక్టర్ ఉపేందర్ రెడ్డి అన్నారు. వరల్డ్ డయాబెటిస్ డే సందర్భంగా శుక్రవారం ఇక్కడి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. డయాబెటిస్ రావడానికి ప్రధాన కారణం శరీరం తగినంత ఇన్సులిన్ ఉత్పత్తి చేయకపోవడం లేదా ఉత్పత్తి అయిన ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించలేకపోవడం అని చెప్పుకొచ్చారు.



డయాబెటిస్ రావడానికి కేవలం మన నిర్లక్ష్యమే కారణమని, మనిషి ప్రతిరోజు తినడంపై ఉన్న శ్రద్ధను వ్యాయామం చేయడంపై ఉండదని అన్నారు. దీని కారణంగానే 100 ఏళ్ల ఆయుష్షు 60 ఏళ్లకు తగ్గిందని, షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో లేకపోతే చాల ప్రమాదకరమని హెచ్చరించారు. ముఖ్యంగా గుండె, బ్రెయిన్ స్ట్రోక్‌లకు, కిడ్నీ వ్యాధులకు డయాబెటిసే కారణమని వివరించారు. 30 వయస్సు దాటిన తర్వాత తప్పనిసరిగా మూడు నెలలకు ఒకసారి పరీక్షలు చేసుకోవాలని, షుగర్ నియంత్రణలో లేకపోతే గుండె జబ్బులు, కిడ్నీల వైఫల్యం, చూపు తగ్గడం, నరాల బలహీనత వంటి అనే సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కొన్ని సందర్భాల్లో షుగర్ వల్ల పేషెంట్ కోమాలోకి కూడా వెళ్లే పరిస్థితి ఉంటుందని చెప్పారు. ఒక సారి కిడ్నీ పాడైతే జీవితాంతం డయాలసిస్‌కు వెళ్లాల్సివస్తుందని, డయాలసిస్ పేషెంట్ జీవితకాలం అతి తక్కువగా ఉంటుందని గుర్తు చేశారు. డయాబెటిస్ బారినపడకుండా ఉండాలంటే ఒత్తిడిని తగ్గించుకోవడంతో పాటు జీవన శైలిలో మార్పులతోనే సాధ్యమవుతుందని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఇంకా ఈ విలేకరుల సమావేశంలో మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, బొంగోని హరీష్, రమేశ్, యూనస్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులకు మౌళిక వసతులు కల్పించాలి

**- ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులకు మౌళిక వసతులు కల్పించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుగ్గారం మండలంలోని సిరికొండ గ్రామంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వికలాంగుల, వయోవృద్ధుల ట్రాన్స్ జెండర్ ల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. మంత్రితో అదనపు కలెక్టర్ రెవిన్యూ బి ఎస్ లత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించేటప్పుడు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు.హమాలీల కొరత లేకుండా ప్రతి కొనుగోలు కేంద్రంలో రోజువారిగా కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలనీ సూచించారు. 48 గంటల్లో రైతుల ఖాతాల్లో జమ నగదు అయ్యేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే నిర్వాహకులకు ఆధార్, పాసుబుక్ కాపీలను ఇచ్చి వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో అధికారులు మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వాణీనికేతన్ హైస్కూల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు.

**సూర్య,ఇల్లంతకుంట**



మండల కేంద్రంలోని వాణీనికేతన్ హైస్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. భారతదేశ తొలి ప్రధానమంత్రి స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా శుక్రవారం పాఠశాల ఆవరణలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠ్యాంశాలను బోధించారు. నేటి బాలలే భావి భారత పౌరులను ఉపాధ్యాయుల పేర్కొన్నారు. దేశ భవిష్యత్ తరగతి గదులలోనే రూపొందుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనిధి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రమేష్, సంతోష్, రాజు, తిరుపతి, రాజు, సుమంగళి, శోభ, రేఖ, లావణ్య, సునంద, మౌనిక, కళ్యాణి, రేణుక, షమీమా, జలజ, శాంత, పద్మ, రేణుక, సునీత, స్వాతి, మహాలక్ష్మితోపాటు తాత్కాలిక ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. మండలం లోని అన్నీ ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో ఘనంగా విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక గెలుపుతో కాంగ్రెస్ నేతల సంబరాలు

**- సంబరాల్లో పాల్గొన్న సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి**

**సూర్య గంభీరావుపేట**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక గెలుపుతో కాంగ్రెస్ నేతలు సంబరాలు చేసుకున్నారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద టపాసులు పేర్చి స్వీట్లు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. నేతలతో కలిసి డాన్స్ చేశారు. అనంతరం కేకే మాట్లాడుతూ.. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 24, 658 వేల ఓట్ల మెజారిటీతోగెలుపొందడంతో వచ్చే అసెంబ్లీ ఎన్నికలు గాని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా గెలుపు మాదే నని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఎన్నికైనా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీదే విజయం

**- మండల కాంగ్రెస్ అధ్యక్షులు పెద్ది కుమార్**

**సూర్య, ఇల్లందకుంట**



జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలోఇల్లందకుంట మండల కేంద్రంలో స్వీట్స్ పంపిణీ చేసి, బాణ సంచాలు కాల్చి విజయోత్సవ సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అన్నీ అనుబంధ విభాగాల నాయకులు, గ్రామ శాఖల అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీహార్ లో ఎన్డీఏ విజయం పట్ల బిజెపి సంబరాలు

**సూర్య, హుజూరాబాద్:(21)**



బీహార్ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధించడం పట్ల శుక్రవారం హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి నాయకులు సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా టపాకాయలు కాల్చారు. అనంతరం వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలో మంచి పాలన జరుగుతుందని ప్రజలు విశ్వాశించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, నాయకులు తూర్పాటి రాజు, రాముల కుమార్, రావుల వేణు, నల్ల సుమన్, శశి, ప్రభాకర్, రాజు, వాసు, మధు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఘనంగా జాతీయ బాలల దినోత్సవ వేడుకలు

**సూర్య చందుర్తి**

చందుర్తి మండలం జోగాపూర్ గ్రామం వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఘనంగా జాతీయ బాల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థిని విద్యార్థులకు పాఠాలు బోధించారు. బోధనలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన ఇద్దరి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం చాచా నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఒకరోజు ఉపాధ్యాయులుగా ఉన్న విద్యార్థులు కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు చిల్డ్రన్స్ డే ఎందుకు జరుపుకుంటారు అనే విషయాన్ని మరియు ఒకరోజు టీచర్ గా పనిచేసినందుకు అనుభవాలను ఇంగ్లీషులో ఉపన్యసించారు. చిన్నారుల నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. విద్యార్థిని విద్యార్థులకు గేమ్స్ నిర్వహించారు. పిల్లలందరూ ఆటపాటలతో సంతోషంగా గడిపారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## వారం రోజులు బొగ్గు నాణ్యత పై ప్రమాణం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో బొగ్గు నాణ్యత వారోత్సవాలు-2025 సంస్థ ఘనంగా నిర్వహిస్తోంది. ఈనెల 13వ తేదీ నుండి 19వ తేదీ వరకు వారం రోజుల పాటు ఈ వారోత్సవాలు అన్ని ఓపెన్ కాస్ట్ లు, భూగర్భ లపై నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు ఈ విధంగా ప్రతిజ్ఞ చేయవలసిందే."బొగ్గు నాణ్యత వారోత్సవాల సందర్భంగా, నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికై నా వంతు కర్తవ్యాన్ని అనగా మట్టి, రాయి మొదలగు వాటిని వేరు చేసి నాణ్యమైన బొగ్గును మాత్రమే ఉత్పత్తి చేయుటకు గాను త్రికరణ శుద్ధిగా ప్రతిజ్ఞ చేయుచున్నాను. నా సుఖ సంతోషాలకు, నా సంస్థ పురోభివృద్ధికి, నా రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి, నా దేశ శ్రేయస్సుకు, నేను ఉత్పత్తి చేసే బొగ్గు నాణ్యమైనదై ఉండాలని గ్రహించినాను. నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి సాధనలో మన కార్మికుల కృషితో పాటు-తోటి అధికారుల కర్తవ్య స్ఫూర్తి-నా దేశకర్మవీరుల దీవెనలు, నేను నమ్మిన భగవంతుని ఆశీస్సులు, మనకు సదా తోడునీడగా ఉండుగాక." అని ప్రతి ఉద్యోగి ప్రతిజ్ఞ చేస్తున్నారు.

## బీసీ రిజర్వేషన్ల అమలయ్యాకే స్థానిక ఎన్నికలు జరపాలి

**- బీసీ సాధికారిత సంఘం నేతలు కొండ దేవయ్య, పొలాస నరేందర్**

**సూర్య, వేములవాడ:**

బీసీ రిజర్వేషన్ల బిల్లుల అమల్లో జరుగుచున్న తీవ్ర జాప్యాన్ని నిరసిస్తూ శుక్రవారం వేములవాడ పట్టణంలోని బీసీ సాధికారిత సంఘం కార్యాలయం ముందు బీసీల దర్మపోరాట దీక్షలను చేపట్టారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల రాష్ట్ర జేఏసీ కన్వీనర్ కొండ దేవయ్య మాట్లాడుతూ తమిళనాడు తరహాలో రిజర్వేషన్లు రాజ్యాంగ బద్దంగా,చట్టబద్ధంగా , శాస్త్రీయంగా అమలు చేయాలని, రిజర్వేషన్లు అమలయ్యకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన దీక్షలో బీసీ సంఘాల నేతలు, జేఏసి నేతలు అఖిలపక్షం నేతలు తుపుకారి సత్తయ్య, ఇల్లందుల వెంకటేష్, రంగు రామాగౌడ్, నేరెళ్ళ అనిల్ గౌడ్, కూరగాయల మల్లేశం, కూరగాయల కొమురయ్య, మారం కుమార్,కొండ కనుకయ్య, లింగంపల్లి దేవయ్య, నేరెళ్ల నర్సయ్య, వాసం మల్లేష్ బి యాదవ్, ఉయ్యాల భూమయ్య గౌడ్, కనపర్తి సుధాకర్, జాప ప్రసంగి, చేను హేలపతి, బుర్ర దశ గౌడ్, ముద్రాకోల నర్సయ్య, గణేష్, నగేష్, లింబాద్రీ, మ్యాణ రాజేష్, శ్రీధర్, కుంభం రవీందర్, కనపర్తి హన్మాన్లు, ఒన్నారపు దేవయ్య, దండ్ల జంపయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాజాపూర్ లో ఎంజాయిమెంట్ సర్వే ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 విస్తరణ కొరకు రాజాపూర్ గ్రామాన్ని తొలగిస్తున్న క్రమంలో శుక్రవారం రెవెన్యూ, సింగరేణి, భూసేకరణ అధికారులు శుక్రవారం ఎంజాయిమెంట్ సర్వే ప్రారంభించారు. రాజాపూర్ గ్రామాన్ని తొలగిస్తున్నారని తెలుసుకోవడంతో కొందరు అక్రమంగా గృహాలు నిర్మిస్తున్నారని 10 రోజుల క్రితం భారీ ఎత్తున పోలీసులు, రెవెన్యూ, సింగరేణి, భూసేకరణ అధికారులు మోహరించిన విషయం విదితమే. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాలతో గ్రామంలో ఎన్ని గృహాలు ఉన్నాయని ఎంజాయిమెంట్ సర్వే ప్రారంభించారు. ఈ ఎంజాయ్ మెంట్ సర్వే లో భూ సేకరణ డిప్యూటీ తహసిల్దార్ లు సుదాటి కోటేశ్వర్ రావు, సతీష్ రావు, సీనియర్ అసిస్టెంట్ పోచం, సర్వేయర్ నాగండ్ల రాధిక, సింగరేణి జూనియర్ ఎస్టేట్ ఆఫీసర్ ఆకుల శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి పెంపకం, అమ్మిన ముగ్గురుకి 7 సంవత్సరాల జైలు శిక్ష.10,000 జరిమానా.

**- కీలక తీర్పును వెలువరించిన ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి నారాయణ**

**సూర్య జగిత్యాల**

గంజాయి పెంపకం, సరఫరా, అమ్మకం వ్యాపారంలో పాల్గొన్న ముగ్గురు నిందితులకు జగిత్యాల జిల్లా మొదటి అదనపు సెషన్స్ జడ్జి నారాయణ 7 సంవత్సరాల జైలు శిక్షతో పాటు ఒక్కరికీ 10,000. రూపాయల జరిమానా విధించారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల కిన్నరి ఏ మేకల రాజు(29),ఆర్ముల్ల సాయి కుమార్ (22), ఆసిఫాబాద్ కు చెందిన మడవి చందు(22) గంజాయి సరఫరా, వ్యాపారం చేస్తుండగా పట్టుకున్నట్లు ఎస్పీ తెలిపారు. సెప్టెంబర్ 28 న పట్టణ పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా సాయంత్రం 4:30 గంటల ప్రాంతంలో న్యూ బస్టాండ్ సమీపంలోని బాంబే షాపింగ్ మాల్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని గుర్తించారు. పోలీసులు దగ్గరకు రాగానే ఆ వ్యక్తి పారిపోవడానికి ప్రయత్నించడంతో అతన్ని అదుపులోకి తీసుకున్నారు.తన వద్ద ఉన్న తెల్లని సంచిని పరిశీలించగా గంజాయి కనిపించడంతో వెంటనే



తహసీల్దార్ జగిత్యాల ఇద్దరు పంచులను సమక్షంలో పంచనామా నిర్వహించారు. విచారణలో ఆ వ్యక్తి పేరు కిన్నరా ఏ మేకల రాజ చిలుకవాడ, అని వెల్లడించాడు.అతను తన స్నేహితుడు ఆర్ముల్ల సాయి కుమార్ (20), తులసినగర్, జగిత్యాల తో కలిసి అధిక లాభాల కోసం గోదావరి నది అవతల ఉన్న ఊట్నూర్ ప్రాంతంలో మడవి చందు అనే వ్యక్తి వద్ద తక్కువ ధరకు మొత్తం 250 గ్రాముల గంజాయి కొనుగోలు చేయడం జరిగింది. కేసు విచారణలో సేకరించిన ఆధారాలు, నిందితుల ఒప్పుకోలు, సాక్ష్యాలు ఆధారంగా, న్యాయమూర్తి నారాయణ నిందితులకు 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, ఒక్కరికీ రూ.10,000 జరిమానా విధించారు.ఈ కేసులో నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ కిషోర్ , పి.పి. కే. మల్లేశం గౌడ్ , సి ఎం ఎస్ ఎస్సై ఎస్. శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ లు శ్రీనివాస్ ,మహేందర్ , సి ఎం ఎస్ కానిస్టేబుల్ రాజు నాయక్, కిరణ్ కుమార్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లా డుతూ పై కేసు లో నిందితుల చర్యలు చట్టవిరుద్ధమైనవే కాకుండా, సమాజానికి హానికరమైనవిగా పరిగణించబడినవన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాల పెంపకం, సరఫరా, విక్రయం వంటి అక్రమ కార్యకలాపాలపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ,ఇలాంటి నేరాలకు పాల్పడిన వారెవ్వరూ శిక్ష తప్పించుకోలేరని తెలిపారు. యువత చెడు అల్లవాట్లకు , ఇటువంటి అక్రమ వ్యాపారాలకు దూరంగా ఉండి, చట్టాన్ని గౌరవించి సమాజ నిర్మాణంలో భాగస్వావ ఖలవ్వాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.

## విద్యార్థులు ఉన్నంతంగా ఎదుగాలంటే మహనీయులను తత్వవేత్తలను ఆదర్శ%శీ%గా తీసుకోవాలి

**సూర్య గంగాధర**



ప్రతి విద్యార్థి ఉన్నంతంగా ఎదుగాలంటే గొప్ప గొప్ప మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని నరేంద్ర విద్యాలయం యాజమాన్యం గుజ్జుల గోపాల్ రెడ్డి, గంగాధర రాజేశం అన్నారు. గంగాధర మండలం లక్ష్మి దేవిపల్లి గ్రామం లోని నరేంద్ర విద్యాలయం హై స్కూలో పండిత జవహర్ లాల్ నెహ్రూ జయంతి పురస్కరించుకొని శుక్రవారం ఏర్పాటు చేసిన బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రతి వ్యక్తి ఉన్నత స్థాయికి చేరాలంటే దృఢ సంకల్పం, అంకితభావంతో ఉండాలన్నారు.విద్యార్థులు బాల ఉపాధ్యాయులుగా పాఠాలు బోదించారు. ఉత్తమ ప్రతిభ కనబరిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు బియ్యం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**




కమాన్ పుర మండలం గుండారం గ్రామపంచాయతీ పరిధిలోని రాజేంద్రనగర్ కు చెందిన బోయపోతుల కుమార్ ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసిన ఫౌండేషన్ సభ్యులు వారి కుటుంబానికి 25 కిలోల బియ్యం అందజేశారు.జూలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పేద కుటుంబానికి చెందిన రేణికుంట్ల నరేందర్ అనారోగ్యంతో మరణించగా, ప్రస్తుతం 8 ఇంక్లైన్ కాలనీ లో నివాసం ఉంటున్న వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి 25 కిలోల బియ్యం ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సుందరం ఫౌండేషన్ సెక్రటరీ చిప్పకుర్తి అరవింద్, కుక్క వర ప్రసాద్, కురిమిళ్ల ప్రశాంత్, జంగిలి అంజన్న, చొప్పరి సంతోష్, కళ్ళేపల్లి నర్సింగం, ఇరుగురాల పోశం, నర్సయ్య, ఓదెలు, మధునయ్య, రేణికుంట్ల దుర్గయ్య పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమమే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల గెలుపుకు నిదర్శనం...

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**సూర్య కోరుట్ల**



కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు సంబరాలను కోరుట్ల పట్టణ బస్టాండ్ సమీపాన గల అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందకుంట పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

**సూర్య, ఇల్లందకుంట**




ఇల్లందకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పండిట్ జవహర్లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా అనుకరించి పాఠ్యాంశాలను బోధించడం జరిగినదని, విద్యార్థులందరూ చాలా చురుకుగా 35 మంది పాల్గొని తరగతులను బోధించడం జరిగిన దన్నారు. బాలల దినోత్సవ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయ ఖరాలుగా వ్యవహరించిన చింతల లక్ష్మీ ప్రసన్న, పదవ తరగతి , వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో బిజెపి సంబరాలు

**సూర్య గన్నేరువరం**



బీహార్ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి కి 200 కు పైగా సీట్లు గెలుచుకోవడాన్ని హర్షిస్తూ గన్నేరువరం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా బీహార్ రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. దేశ ప్రజలందరూ నరేంద్ర మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలంగాణలో కూడా రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులూ ఏలేటి చంద్రారెడ్డి, ఓబీసీ మోర్చ జిల్లా కార్య వర్గ సభ్యులు మచ్చ బాలరాజు, ,మాజీ మండల వైస్ ప్రెసిడెంట్ మునిగంటి సత్తయ్య , నాయకులూ పుల్లెల రాము పుల్లెల జగన్, గూడూరి జగన్, సోషల్ మీడియా కన్వీనర్ జీల కుమార్ యాదవ్,జాలి శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్,బుర్ర సత్తయ్య, అంజయ్య, బుర్ర ప్రణయ్ , గూడూరి గణేష్ పాల్గొన్నారు.

## పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

**సూర్య గంగాధర**



గంగాధర మండలంలోని ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలో శుక్రవారం పండిత జవహర్ లాల్ జయంతి పురస్కరించుకొని బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం లోని వివేకానంద హై స్కూల్, మధురనగర్ లోనిసురభి కాన్వెంట్ హై స్కూల్, గర్శకుర్తి లోని సరస్వతి విద్యాలయం, లక్ష్మీదేవిపల్లి లోని నరేంద్ర విద్యాలయం, గట్టుబుత్కూర్ లోని శ్రీసాయి విద్యానికేత్ పాఠశాలలో విద్యార్థులు బాల ఉపాధ్యాయులుగా తరగతి గదులలో బోదించారు. ఈ సందర్భంగా పాఠశాలల కారాస్పాండెంట్లు విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. ప్రతి విద్యార్థి ఉన్నతంగా ఎదుగాలంటే గొప్ప మహనీయుల ఆదర్శవంతమైన విధానాలను అవాలంభించాలని అన్నారు. ఈకార్యక్రమంలో పి. లక్ష్మారెడ్డి, అనంతరెడ్డి, సి హెచ్. వీరేశం, వీరనర్సయ్య, ఏం.రాజశేఖర్-మాధవి,జి. నర్సయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జూబ్లిహిల్స్ ఉప ఎన్నిక విజయం పై కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**సూర్య కోనరావుపేట**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అత్యధిక భారీ మెజార్టీతో విజయం సాధించారు.శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు జూబ్లీహిల్స్ ఓటర్లకు, పార్టీ విజయం కోసం కష్టపడిన నాయకులు, కార్యకర్తలకు ఆ పార్టీ తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మందాల లింబయ్య, వెంగలి వెంకన్న,ప్యాక్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి,మాజీ జడ్పీటిసి గొట్టే రుక్మిణి,మాజీ వైస్ ఎంపిపి గంగుల ఎల్లయ్య యాదవ్,మాజీ ఎంపిటిసి చారి, నాయకులు జగిడి బాపురెడ్డి,రాస రవీందర్ ,గొట్టే శంకర్, వెలిశాల శ్రీనివాస్, నక్క పర్శరాములు,అతికం శ్రీనివాస్ ,వెంగల చిరంజీవి,దడిగె తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలి

**సూర్య మల్లాపూర్**



గ్రామాల్లో పారిశుధ్య పనులు పకడ్బందీగా నిర్వహించాలని రహదారులు, డ్రైనేజీ లు ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేయాలని డీపీవో వై.రేవంత్ అన్నారు. మండలంలోని రేగుంట, పాతదామరాజ్ పల్లి గ్రామాలను ఆయన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా డీపీవో మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ పనుల నిర్వహణకు సంబంధించి రికార్డులను ఎప్పటికప్పుడు పొందుపర్చలని కార్యదర్శులను ఆదేశించారు. గ్రామంలోని నర్సరీ, పల్లెప్రకృతి వనం, వైకుంఠదామం, సెగ్రిగేషన్ షెడ్, కంపోస్టు ఎరువు తయారి, అంగన్ వాడి కేంద్రం, అవెన్యూ ప్లాంటేషన్ లను సందర్శించి గ్రామపంచాయతి రికార్డులను పరిలి ంచారు.ఈ కార్యక్రమంలో డిఎల్ పివో సుదర్శన్, ఎంపివో జగదీష్, పంచాయతి కార్యదర్శి వినిత, రమేష్, ఎంఎల్ హెచ్ పి దీప్తి, ఏఎన్ఎం రా ధ, కారోబర్ సుధాకర్, ఆశా కార్యకర్తలు భార్గవి, సంయుక్త, నర్సు పాల్గొన్నారు.

## గుణాత్మక విద్య కొరకు ప్రభుత్వం తోడ్పడుతుంది..

**- రీజనల్ జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి**

**సూర్య సిరిసిల్ల టౌన్**



విద్యార్థులు ఎల్లప్పుడూ తల్లిదండ్రుల పర్యవేక్షణలో ఉండాలని, ప్రభుత్వం గుణాత్మక విద్య కొరకు తోడ్పడుతుందని వరంగల్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి అన్నారు.శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిరిసిల్లలో జరిగిన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశానికి ముఖ్యఅతిథిగా సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ ప్రభుత్వం గుణాత్మక విద్య కొరకు అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ప్రభుత్వం ఇటీవల కాలంలో అన్ని పాఠశాలలో డిజిటల్ లిటరసీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ వినియోగాన్ని తప్పనిసరి చేసిందని అన్నారు.ఖాన్ అకాడమీ వంటి సంస్థలను భాగస్వాములుగా చేయడం వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయని తెలిపారు.ప్రతి పాఠశాలలో ఐఎఫ్బి ప్యానల్ టీవీల ద్వారా బోధిస్తున్నామని, కంప్యూటర్ విద్యను తప్పనిసరి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ చకినాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు బైరి రవీందర్,తూముల తిరుపతి,వడాల రవీందర్,బి.గోపి,రమాదేవి, రాజగోపాల్ రెడ్డి,లింగంపల్లి దేవిడ్సన్,విజయ, రాజేశం,నిరోషా,విజయలక్ష్మి,నందిని,మేఘన, అనిల్,రాజు,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టాల పై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి

**- న్యాయమూర్తి పిబి కిరణ్ కుమార్**

**సూర్య, హుజురాబాద్**




విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని హుజురాబాద్ సీనియర్ సివిల్ జడ్జి పిబి కిరణ్ కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కేరళ హైస్కూల్ లో బాలల దినోత్సవ వేడుకలకు ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టేలా విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి లక్ష్యాన్ని చేరుకోవాలని అన్నారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండటం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఇవి ఉపయోగపడతాయని అన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విన్సెంట్ జార్జ్, డైరెక్టర్లు గౌతమ్ రెడ్డి, సంపత్, ఉపాధ్యాయులు రాజు, సంపత్, పీటర్, వాణిశ్రీ, సరిత, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు సామాజిక అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలి.

## - ఎస్సై. సిరిసిల్ల అశోక్. - కేరళ మోడల్ స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**సూర్య, ఇల్లంతకుంట.**

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో సామాజిక అంశాల్లో అవగాహన పెంపొందించికోవాలని ఎస్సై సిరిసిల్ల అశోక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కేరళ మోడల్ హైస్కూల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభను వెలుగులో నిలిపేలా సాంస్కృతిక కార్యక్రమాలు, విజ్ఞాన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్ విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు. దేశ ప్రథమ ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవాన్ని జరుపుకుంటామని ఆయన తెలిపారు. పిల్లల



విద్యాభివృద్ధి, సంక్షేమం కోసం నెహ్రూ చేసిన కృషిని స్మరించుకున్నారు. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని, క్రీడల్లో రాణించాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, సాంకేతికతను మంచి పనుల కోసం వినియోగించుకోవాలని సూచించారు.

తదనంతరం ప్రపంచ సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన విజ్ఞాన ప్రదర్శనలో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణ కుమార్, ఎస్సై అశోక్ కలిసి బహుమతులు అందజేశారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో శ్రమించి మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు గౌరవం తీసుకురావాలని ప్రోత్సహించారు. బాలల దినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బిన్నీ, నరేష్ రెడ్డి, బాలకృష్ణ, ఘని, బీజూ, నిరంజన్, రాజేందర్, దివ్య, థెరిసాలతో పాటు తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

**సూర్య, మల్లాపూర్**



విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని జిల్లా విద్యాధికారి రాము నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో గ్రంథాలయం, పరికరాలతో కూడిన వృత్తి విద్య తరగతి గదులను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సులభతరంగా అర్థమయ్యేలా బోధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ భూమేశ్, ఎస్ఎంసి చైర్మన్ తేజశ్రీ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# నర్సరీ కాంట్రాక్ట్ కార్మికుల వెంటనే జీతాలు అందించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 ఏరియాలోని నర్సరీ లో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు రెండు నెలల జీతాలు వెంటనే అందించాలని కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూసీ) ఆర్జీ-3 వైస్ ప్రెసిడెంట్ ఉడత శంకర్ యాదవ్ అన్నారు. నర్సరీ లో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులకు సింగరేణి సర్క్యులర్ ప్రకారం ఏడవ తేదీన వేతనాలు చెల్లించాలని, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, డ్రెస్ కోడ్, పరికరాలు అందించాలని డిమాండ్ చేశారు.

# "ఆబ్సెంట్ ఇజం" లఘుచిత్ర పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీకాలనీలోని రామగిరి అతిథి గృహంలో "ఆబ్సెంట్ ఇజం " లఘుచిత్ర పోస్టర్ ను డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ ఆవిష్కరించారు. అడ్రియాల గనిలో పనిచేసే దుబాషి రాకేష్ ఈ లఘుచిత్రం కు దర్శకత్వం వహించడం సింగరేణికి గర్వకారణం అని, ఇలాంటి వారిని ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జీఎంలు నరేంద్ర సుధాకరరావు, కొలిపాక నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## వీర్నపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం...

**సూర్య, వీర్నపల్లి**



వీర్నపల్లి బాలల దినోత్సవం సందర్భంగా ప్రాథమిక పాఠశాలలు లో స్వయం పరిపాలన దినోత్సవం ను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రను పోషిస్తూ పాఠశాల నిర్వహణను చేపట్టారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి క్లాసులు , అసెంబ్లీ నిర్వహించడం, డిసిప్లిన్ పర్యవేక్షణ వంటి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు ఉదయ లక్ష్మి మాట్లాడుతూ.. స్వయం పరిపాలన దినోత్సవం విద్యార్థుల్లో నాయకత్వం, బాధ్యత, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో ఎంతో సహాయపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రజిత, ప్రవీణ, మౌనిక, మనోజ్, గంగ, శ్రీ, సంధ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెన్షనర్స్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి

**సూర్య, హుజురాబాద్**



రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్స్ కు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని టాప్ర జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్దన్ అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలో టాప్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షనర్స్ హక్కులకు భంగం కలిగించి ఆర్థిక ఇబ్బందులకు గురి చేసే కేంద్ర పౌర సేవలు సిసిఎస్ పెన్షన్స్ సవరణలు ఆర్థిక బిల్లు 2025ను వెంటనే రద్దు చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 2024 నుండి పదవి విరమణ పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్స్ కు అందరికి కాకుండా కేవలం కొంత మందికి మాత్రమే పెన్షనరీ బెనిఫిట్స్ చెల్లించడం సరైన విధానం కాదని, తక్షణమే పెన్షనర్స్ అందరికి పెన్షనరి బెనిఫిట్స్ చెల్లించాలని, లేనిచో పెన్షనరీ బెనిఫిట్స్ చెల్లించేంత వరకు టాప్ర రాష్ట్ర శాఖ ఆదేశానుసారం తాము దశల వారి పోరాట కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలను వెంటనే విడుదల చేస్తూ నూతన పిఆర్సీ ని జూలై 2023 నుండి అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి చీకట్ల సమ్మయ్య, కోశాధికారి మండల వీరస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు బోంగోని వెంకటయ్య, రావికంటి కిష్టయ్య, టాప్ర కార్యవర్గ సభ్యులు తాటిపాముల కనుకయ్య, గొరిసెట్టి సాంబయ్య, దొంత హరికిషన్, కంది రాజిరెడ్డి, తౌటం శ్రీహరి, బూర లక్ష్మీనారాయణ, గూడూరు స్వామి రెడ్డి, పెద్దపేట రమేష్, గాజర్ల బుచ్చిరాజం, ముక్కెర కుమారస్వామి, మెంతల ఆది రెడ్డి, మంతెన సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# కంఫర్ట్ గ్రామర్ లో ఘనంగా బాలల దినోత్సవం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రం లోని కంఫర్ట్ గ్రామర్ పాఠశాలలో చాచా నెహ్రూ జయంతి పురస్కరించుకొని ఘనంగా బాలల దినోత్సవం ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ వినయ్ కుమార్, సౌమ్య నెహ్రూ జీవిత చరిత్ర గురించి వివరించారు. డ్రాయింగ్ పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులను అందించారు. సాంప్రదాయ దుస్తులలో విద్యార్థులు చేసిన ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుమార్, రవీందర్, ప్రవీణ్, వహీదా, మౌనిక, సంధ్య, జ్యోష్న, లక్ష్మి, శిరీష, విజయలక్ష్మి, రవళి, స్పందన, షహనాజ్ బేగం, శరణ్య, చంద్రలేఖ, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య, మల్లాపూర్**



గల్ఫ్ లో ఇటీవల మరణించిన వాల్గొండ గ్రామానికి చెందిన లకావత్ రమేష్ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించేందుకు అదే గ్రామానికి చెందిన మహ్మద్ రఫీ, ఇస్లావత్ నరేష్ లు కృషిచేసి రమేష్ గల్ఫ్ లో పనిచేసిన సంస్థ యజమానులను సంప్రదించి రూ.74,100 సేకరించి మృతుడి కుటుంబానికి అందజేశారు. పేద కుటుంబం కావడంతో ఆర్థిక సహాయనికి తోడ్పడిన నరేష్, రఫి లకు మృతుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# గంజాయి ముఠా అరెస్ట్

## - 260 గ్రాముల గంజాయి స్వాధీనం

**సూర్య, కరీంనగర్**

కరీంనగర్ రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్ఐ ఏ. లక్ష్మారెడ్డి సిబ్బందితో కలిసి గుంటూరుపల్లి%-%బొమ్మకల్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో యమహా మోటార్‌సైకిల్‌పై వచ్చిన ముగ్గురు అనుమానాస్పదంగా పారిపోవడానికి ప్రయత్నించగా పట్టుకున్నారు. నిందితులు దుర్శేడ్‌కు చెందిన నేరెళ్ల చరణ్, గోపాలపూర్‌కు చెందిన బెజ్జంకి లోకేష్, మరో మైనర్ బాలుడు. వారి నుండి 260 గ్రాముల గంజాయి, యమహా మోటార్‌సైకిల్, మొబైల్ ఫోన్లు, నగదు స్వాధీనం చేశారు. చదువులు మానేసి అలవాట్ల కోసం గంజాయి కొనుగోలు చేసి కరీంనగర్ ప్రాంతాల్లో విక్రయిస్తూ లాభాలు పొందుతున్నట్లు విచారణలో వెల్లడైంది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ యువత మత్తుపదార్థాలకు బానిసలు కాకూడదని హెచ్చరించారు. గంజాయి విక్రయిస్తే అరెస్టుతో పాటు రౌడీషీట్, అవసరమైతే పిడి యాక్ట్ కూడా విధిస్తామని తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో ఎస్ఐ లక్ష్మారెడ్డి, సిబ్బంది చర్యలను కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయకుమార్ అభినందించారు.



# బిజెపి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

**సూర్య, సిరిసిల్ల టౌన్**



నవంబర్ 14 బాలల దినోత్సవం పురస్కరించుకొని సిరిసిల్ల పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. బాలల దినోత్సవం పురస్కరించుకొని సిరిసిల్ల పట్టణం భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో స్థానిక శాంతినగర్ ఆదర్శ పద్మశాలి సంఘంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఇట్టి వైద్య శిబిరంలో ప్రముఖ స్త్రీల వైద్య నిపుణురాలు తడుక రవళి,పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ సాయికుమార్ వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరం ఉన్నవారికి ఉచితంగా మంత్రులను పంపిణీ చేశారు. ఇటువంటి వైద్య శిబిరంలో సుమారు 300 మంది ఉచితంగా పరీక్షలు చేయించుకొని మందులు పొందారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకురాలు పోకల భవాని,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని వరి కొనుగోలు కేంద్రాలను ఇందిరా కాంతి ద్వారా మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు ప్రారంభించారు. మండలంలోని లొంక కేసారం, కలవచర్ల, రత్నాపూర్, లద్నాపూర్, రాజాపూర్, ముత్యాల గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతును రాజును చేయాలనే లక్ష్యంతోటే ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు టి.తిరుపతి, సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సిద్ధం మురళీకృష్ణ, ఆర్య శ్రీనివాస్, గుగులోతు ప్రవీణ్, తాజా మాజీ సర్పంచులు ఎండి.మంజూర్, గంటా రమణారెడ్డి, వనం రామచందర్ రావు, రామగిరి లావణ్య, వైనాల బాపు, బత్తుల శంకర్, శ్రీధర్, ముత్యాల శీను, కాటం సత్యం, ఆరెల్లి కొమురయ్య, చిందం మహేష్, మోత్కూరి అవినాష్, ఎంపీడీవో, రెవెన్యూ అగ్రికల్చర్ ఆఫీసర్, పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులను అభినందించిన కలెక్టర్

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**

ఈనెల 7వ తేదీ నుండి 9 వరకు మహారాష్ట్రలో జరిగిన జాతీయస్థాయి సాఫ్ట్ బేస్ బాల్ పోటీలలో ద్వితీయ స్థానం సాధించిన గాయత్రి విద్యానికేతన్ లో 9వ తరగతి చదువుతున్న ఏ లాస్య ప్రియ, ఎ మహిమ లను శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు. విద్యతో పాటు క్రీడలలో సైతం కృషి పట్టుదలతో రాణించాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. అనంతరం గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు క్రీడలలో జాతీయస్థాయిలో రాణించడంతో కలెక్టర్ ప్రశంసించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అల్లంకి రజనీ దేవి, ప్రిన్సిపాల్ విజయ్, కోచ్ అజయ్ కుమార్ పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

**సూర్య ఎండపల్లి**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని పైడి పల్లి, కిషన్ రావు పేట,గ్రామంలో పాఠశాల ఆవరణలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరి గింది, ఈ కార్యక్రమానికి జగిత్యాల నుండి జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి చైల్డ్ లైన్ 1098, కోఆర్డినేటర్ శ్రావణ్, కేసు వర్కర్లు, రజిత, గ్రామ ప్రజలకు విద్యార్థులకు బాల్యవి వాహాల నిర్మూలనపై అవగాహన కల్పించడం జరిగింది. పాఠశాలలో విద్యార్థులకు బాల్యవివా హ చట్టం 2006 ఫోక్సో చట్టం 2012 మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలపై అవగాహన కల్పిస్తూ, బాల్యవివాహాల నిరోధక చట్టం 2006 ప్రకారం 18 సంవత్సరాల లోపు అమ్మాయికి 21 సంవత్స



రంలోపు అబ్బాయికి వివాహాలు చేయడం నేరం అని అందుకు రెండు సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల వరకు జరిమానా విధించబ డునని అదేవిధంగా బాల్యవివాహాల వల్ల పిల్లలకు భవిష్యత్తులో మానసిక శారీరక ఎదుగుదల ఆగిపోతుందని అలాగే ప్రభుత్వం నుంచి వచ్చే ప్రోత్సాహకాలు, కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ వంటి పథకాలు వర్తించవని గ్రామపంచాయతీ పరిధిలో బాలల సంరక్షణ కమిటీ ఏర్పాటు చేసి పిల్లల సమస్యలను గుర్తించి, చర్చించి పిల్లలకు సమస్య ఉంటే ఈ కమిటీ దృష్టికి తీసుకురా వాలని బాలబాలికలు మత్తుకి బానిస కావడం, మొబైల్ ఫోన్స్ కి దూరంగా ఉండాలని అలాగే 18 సంవత్సరాలలోపు బాల బాలికలకు రక్షణ, సంరక్షణ కొరకు 24 గంటలు పని చేసే ఉచిత అత్యవసర చరవాణి సేవా సౌకర్యం 1098 పోలీస్ 100 సౌకర్యం సద్వినియోగం చేసుకోవా లని బాల్య వివాహాలు లేని భారతదేశ కోసం ప్రతిజ్ఞ చేయించారు,అలాగే బాల్యవివాహాల నిర్మూలనపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన వారిని ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం అభినందించారు,ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మల్లయ్య ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గీతా విద్యానిలయంలో సామూహిక వందేమాతర గీతాలాపన

**సూర్య జగిత్యాల అర్బన్**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని గీతా విద్యా నిలయంలో శుక్రవారం సామూహిక వందేమాతర గీతాలా పన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాద గిరి బాబు మాట్లాడుతూ 1875లో బంకించంద్ర ఛటర్జీ స్వాతంత్ర ఉద్యమ సమ యంలో భారతీయులందరినీ ఏకం చేయడానికి స్ఫూర్తిగా నిలిచిందని అన్నారు.వందేమాతర గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగ కేంద్ర ప్రభుత్వం ఏడాది పొటూగా సామూహిక వందేమాతర గీతాలపన చేయాలని ప్రకటించిందని ఈ గీతం యొక్క ప్రాధాన్యత ప్రతి ఒక్కరికి తెలియజేసేలా వాడ



వాడలా సామూహిక గీతాలాపన చేయాలని అన్నారు. మతప్రాతిపదికన భారతదేశం విభ జించబడ్డప్పటికి స్వాతంత్ర అనంతరం ఈ గేయం ఒక మతానికి సంబంధించిన దేవి దేవతలను కీర్తించే విధంగా ఉందని ఆంక్షలు విధించి కేవలం ఒక వర్గం ప్రజల మెప్పుకోసం గీతాన్ని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కుదించి స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తిని దెబ్బ తీసిందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, వందేమాతరం కన్వీ నర్ నలమాసు వైకుంఠం, కో కన్వీనర్ సుధావేని మహేష్, జిల్లా కార్యాలయ కార్యదర్శి జూంబర్తి దివాకర్,జిల్లా కార్యదర్శి సాంబారి కళావతి, జిల్లా కోశాధికారి సుం కెట దశరథ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సుంచు సురేష్, పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, మండల అధ్యక్షులు ఇట్నేని రమేష్, ధర్మపురి పట్టణ అధ్యక్షులు గాజుభాస్కర్, సీనియర్ నాయకులు మరిపెల్లి సత్యం, కాయితి శంకర్, జున్ను రాజేం దర్, ధోనికల నవీన్, రాపర్తి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి సిరికొండ రాజన్న, పట్టణ ఉపాధ్యక్షులు ఇట్యాల రాము, గాదాసు రాజేందర్, రవి పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలల్లో ఉత్తీర్ణత శాతం పెంచేలా కృషి చేయాలి

**- రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రత్యేకాధికారి రమణ**

**సూర్య,రాయికల్**



ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచేలా ఉపన్యా సకులు కృషి చేయాలని రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రత్యేక అధికారి ఉడిత్యాల రమణ అన్నా రు.రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ కళాశాలలో శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యాబోధన తీరు, అభ్యాసన పద్ధతులు, పాఠ్యాంశాల పునశ్చరణ, అడ్మిషన్ల నమోదు, ప్రాక్టికల్ పరీక్షలు,వార్షిక పరీక్షల నిర్వహణ కళాశాలలో వసతులు కల్పన, సీసీ కెమెరాల పనితీరు,విద్యార్థుల ఉపస్థితి, ఉపాధ్యాయుల పనితీరు ప్రయో గశాలల ఏర్పాట్లు కళాశాల భవన మరమ్మత్తు వంటి పనులను ఆయన పరిశీలించారు.అనంతరం ఉపన్యాసకులతో సమావేశం నిర్వహించి, కళా శాలలో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, కళాశాలలో విద్యార్థుల నమోదు పెంచేలా చూడాలని ఉపన్యాసకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జిందం రాజేష్, ఉపన్యాసక బృందం పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు

**సూర్య కరీంనగర్**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రె స్ పార్టీ ఎమ్మెల్యే గా నవీన్ యాద వ్ ఘన విజయం సాధించిన సందర్భంగా యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రటరి మొహమ్మద్ ఖలీం,అబ్దుల్ రెహమాన్ మాజి అధ్యక్షతో ఆధ్వర్యంలో అహ్మద్ పుర చౌరస్తా వద్ద టపకాలు కాల్చి స్వీట్స్ పంపిణి చేయడం జరిగింది ఈ రోజు కార్య క్రమం ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజో ద్దీన్ సిరిపురం ప్రసాద్ లావణ్య సమద్ నవాబ్ మోసిన్ మేరాజ్ మతీన్ ఖాన్ అబ్దుల్ బషీర్ ఇమ్రాన్ అబ్దుల్ బారి పాషా మనోజ్ ప్రశాంత్ కిషన్ గణపతి అనిల్ ఖలీల్ జాఫర్ సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు పట్ల సంబరాలు

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిం చడం పట్ల నాయకులు టపాసులు పేల్చి సంబరాలు జరిపారు.ఉప ఎన్నిక ల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించడంపై రాయి కల్ పట్టణంలోని శివాజీ విగ్రహం దగ్గర అంగడి బజార్,గాంధీ విగ్రహం దగ్గర కాంగ్రెస్ పార్టీ నాయకులు టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించా రు.ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మ్యకల రమేష్, రాయికల్ ప్రధాన కార్యదర్శి మహేందర్ గౌడ్,కోడిపెల్లి ఆంజనేయులు, ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్,నాయకులు కొయ్యడి మహిపాల్ రెడ్డి,బాపురపు నరసయ్య, మొహమ్మద్ షాకీర్,మండ రమేష్,తలారి రాజేష్, బత్తిని భూమయ్య,జక్కుల సాగర్,కడకుంట్ల నరేష్, మోహన్ రెడ్డి, తిరుపతి రెడ్డి,కోరిరి మహేష్, బోదాసు జలపతి, ఎలేటి రాజేందర్, శివకుమార్, శంకర్, అశోక్, రాజేష్ యాదవ్, పాశం భూమయ్య, కల్లెడ రెడ్డి, గోపాల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

**సూర్య గంభీరావుపేట**

భారత తొలి ప్రధాని దివంగత జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా శుక్రవారం గంభీరావుపేట మండలంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశా లల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఆక్స్ఫర్డ్ పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ పాఠ్యాం శాలను బోధించారు. పలు పాఠశాలల్లో విద్యార్థులు కలెక్టర్లు డీఈవో ఎంఈఓ సైనికుల వేషధారణలతో అలరించారు.



## నవీన్ యాదవ్ గెలుపు... అంబరాన్నంటిన సంబరాలు

**సూర్య మల్లాపూర్**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలుపొందడంతో అఖిల భారత యాదవ మహాసభ మల్లాపూర్ మండల అధ్యక్షుడు సంగ గంగరాజం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని భరతమాత కూడలి వద్ద టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజగంగారం, మల్లేష్,రాజేందర్, మల్లయ్య, రాజేష్, రాజేందర్, కొమురయ్య, అనిల్,సంతోష్, సందీప్, నరసయ్య పాల్గొన్నారు.

## ప్రపంచ మధుమేహ దినోత్సవం అవగాహన ర్యాలీ

**సూర్య,రాయికల్6**




లయన్స్ క్లబ్ ఆఫ్ రాయికల్ శాఖావారి ఆధ్వర్యంలో ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే అవగాహన ర్యాలీ నిర్వహించారు. అలాగే చిల్డ్రన్స్ డే సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి,గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం చేసారు.ఈ కార్య క్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపల్లి రంజిత్ కుమార్ డయాబెటిక్ డిస్ట్రిక్ కోఆర్డినేటర్ బత్తిని భూమయ్య,డి.సి.లు మ్యాకల రమేష్,కొయ్యడి మహిపాల్ రెడ్డి, రాయికల్ ఎంఈఓ రాఘవులు,హెడ్మాస్టర్ పొన్నం రమేష్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## లో వోల్టేజ్ నివారణకు 25 కే.వి ట్రాన్స్ఫార్మర్ల బిగింపు

**సూర్య కోరుట్ల రూరల్**

సంగెమ్ గ్రామంలో లో ఓల్టేజితో విద్యుత్ సమస్యతో బాధపడుతున్న సంగెం గ్రామ ప్రజలకు ఎమ్మెల్యే సంజయ్‌కి గ్రామ ప్రజలు విన్నవించగా గ్రామా నికి 25 కెవి వోల్టేజి సామర్థ్యం గల రెండు ట్రాన్స్ఫార్మర్లను సంగెం గ్రామా నికి మంజూరు చేసి గ్రామంలో వెలుగులు నింపాడని పిన సంజయ్ అన్న కృతజ్ఞతలు తెలిపిన బిఆర్ఎస్ అధ్యక్షులు సుదవేణి భూమయ్య గ్రామానికి 25kv+25kv+25kvలు ఒకేసారి మూడు ట్రాన్సఫరంలు ఇచ్చిన డిపా ర్టమెంట్ ఏఈ గారికి ఇప్పిచ్చిన శాసనసభ్యులు సంజయ్ అన్నకు విద్యుత్ అధికారులకు ధన్యవాదములు తెలిపారు కానీ ఇంకా కొన్ని రోజుల వరకు మన గ్రామానికి విద్యుత్ సమస్య లేకుండా చేసిన వారికి ధన్యవాదములు తెలిపారు.

## ఘనంగా సహకార వారోత్సవాల వేడుకలు

**సూర్య,రాయికల్**



72 వ అఖిలభారత సహకార వారోత్సవ వేడుకలు మండలంలోని భూపతి పూర్,అల్లిపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా సంఘ అధ్యక్షులు ఏనుగు ముత్యం రెడ్డి,యాదవ నేని రాజలింగం సహకర పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసం సహకార సంఘాలు ఏర్పాటు చేయబడ్డాయని,సంఘాల బలోపేతో కోసం రైతులు సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మహా దేవయ్య, నాగుల మల్లయ్య, సంఘ కార్యదర్శులు ఎల్లాల చంద్రశేఖర్,ఉపేందర్, డైరె క్టర్లు నేతుల లక్ష్మీనారాయణ,కొమ్ము గంగరాజం, ప్రజా ప్రతినిధులు మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ యాచమని మహేశ్వర రావు, ఉపసర్పంచ్ అన్నవేని వేణు,రొట్ల లక్ష్మణ్,సంఘ సభ్యులు,సిబ్బంది రాజేష్,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో సరదాగా మాట్లాడిన మంత్రి లక్ష్మణ్ కుమార్

**సూర్య ఎండపల్లి/వెల్గటూర్**



వెల్గటూర్ మండలంలోని పర్యటనలో భాగంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బాలల దినోత్సవం సంద ర్భంగా పైడిపెల్లి గ్రామం లోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలతో సరదాగా మాట్లాడి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహిళల జాబ్ మేళా మెగా విజయవంతం

**సూర్య జగిత్యాల**



ప్రముఖ మొబైల్ ఫోన్ విడిభాగాల తయారీ కంపెనీ ఫాక్స్ కాన్ కంపెనీ శుక్రవారం జగిత్యాలలో నిర్వహించిన మహిళల జాబ్ మేళా మెగా విజయవంతం అయింది. ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ సహకారంతో బ్లూ ఓషన్ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్ కంపెనీ జగిత్యాల పద్మనాయక కళ్యాణ మండపం లో నిర్వహించిన మెగా జాబ్ మేళా లో దాదాపు 1000 మంది మహిళా నిరుద్యోగులు పాల్గొనగా దాదాపు 350 మంది ఫాక్స్ కాన్ కంపెనీలో ఉద్యోగాలు పొందారని నిర్వాహకులు తెలిపారు. జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ సోమవారం నియామక పత్రాలు తీసుకొని విధుల్లో చేరడానికి జగిత్యాల నుండి బస్సులను ప్రారంభిస్తారని తెలిపారు. ఉద్యోగాలు సాధించిన మహిళా నిరుద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉపాధి లేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి ఈ ఉద్యోగం కొండంత అండ అని వారు అన్నారు. కంపెనీకి సెలెక్ట్ అయిన నిరోగ్యోగులతో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ చరవాని ద్వారా మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫాక్స్ కాన్ ఆఫీస్ ఇంచార్జ్ వీర మహేష్ కుమార్, కో ఆర్డినేటర్ సదా శివ రెడ్డి, రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు, మాజీ AMC ఛైర్మెన్ గన్నె రాజిరెడ్డి, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, నాయకులు శ్రీనివాస్, మల్లేష్, మహేంద్ర బాబు, డా.రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక దీపోత్సవం

**సూర్య కరీంనగర్**



పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకొని కరీంనగర్ తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) కళ్యాణ మండపం ఆవరణలో కార్తీక దీపోత్సవం.. కార్తీక దీపోత్సవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్తీక దీపోత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పోల్సాని సుగుణాకర్ రావు మాట్లాడుతూ "కార్తీక మాసం అత్యంత విశిష్టమైనది. దీనిని ఆధ్యాత్మిక మాసంగా పరిగణిస్తారు. శివకేశవుల ఇరువురినీ పూజించడం ఈ మాసం ప్రత్యేకత. ఈ మాసంలో దీపం వెలిగించడం ద్వారా చెడు అనే చీకటిని పారదోలి,



వెలుగు అనే జ్ఞానాన్ని, దైవకృపను పొందవచ్చు," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు పాల్గొని దీపాలను వెలిగించి, అనంతరం తీర్థప్రసాదం స్వీకరించారు.

## బిహార్ లో విజయం సాధించడం పట్ల బీజేపీ సంబరాలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



భారతీయ జనతా పార్టీ జగిత్యాల పట్టణ శాఖ అధ్యక్షులు కొక్కు గంగాధర్ ఆధ్వర్యంలో జగిత్యాల తహసిల్ చౌరస్తా వద్ద శుక్రవారం బీహార్ విజయోత్సవ సంబరాలు నిర్వహించడం, టపాసులు పేల్చి స్వీటు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి. ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు పాల్గొని మాట్లాడుతూ యావత్ దేశ ప్రజలందరూ భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారు నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరిచే విధంగా ఎన్నికల ఫలితాలు ఉన్నాయని అన్నార్ను. రానున్న రోజుల్లో కూడా తెలంగాణ రాష్ట్రంలో డబల్ ఇంజన్ సర్కార్ ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశార్ను. ఇట్టి కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, రూరల్ మండల అధ్యక్షులు ఇట్నేని రమేష్,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి సుంకేటసందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సాంబార్ కళావతి, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, సిరికొండ రాజన్న, సుంచు సురేష్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు ధోనికేలా నవీన్, కార్యాలయ కార్యదర్శి జింబర్తి దివాకర్, సుధా వేణి మహేష్, మర్రిపల్లి సత్యం, కాయతి శంకర్, చిట్యాల రామ,గుండేటి గోపి, రాపర్తి రాజు, వైకుంఠం, గొల్లపల్లి రవి, సిరికొండ రాజన్న పాల్గొన్నారు.

## రైతులకు ఆయిల్ పామ్ పంటపై అవగాహన సదస్సు

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని అల్లీపూర్ రైతువేదిక భవనంలో ఉద్యాన, వ్యవసాయ, సహకార శాఖ, లోహియా ఎడిబుల్ ఆయిల్స్ కంపెనీ ఆధ్వర్యలో రైతులకు ఆయిల్ పామ్ పంటపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఉద్యాన విస్తరణ అధికారి రాజేష్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ మొక్క నాటిన 3 సంవత్సరాలనుండి దిగుబడి ప్రారంభమై 30 సంవత్సరాల వరకు కొనసాగునని అన్నారు. మొక్కలను 90% సబ్సిడీ పై 20 రూ./- లకే ఇస్తున్నామని,డ్రిప్ పై 80%-100% సబ్సిడీ అందిస్తున్నామని,ప్రతి ఎకరానికి 4200/- సంవత్సరానికి చొప్పున 4 సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చులు చెల్లిస్తున్నామని,జిల్లాలో ఇప్పటివరకు 5000 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు ఉన్నాయని,వరి పంటతో పోలిస్తే అకాల వర్షాలు,వడగళ్ళ వానలవల్ల నష్టం ఉండదని,కోతుల బెడద ఉండదని, 1993 ఆయిల్ పామ్ చట్టం ప్రకారం గెలలను ప్రభుత్వం నిర్ధారించిన రేట్ కు కంపెనీ కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సతీష్,ఉద్యాన విస్తరణ అధికారి రాజేష్,సహకార సంఘం చెర్మెన్ రాజలింగం, వైస్ చైర్మన్ దేవయ్య,సి.ఈ.ఓ ఉపేందర్,రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు

**సూర్య మల్లాపూర్**



భారత మొదటి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లాకిసాన్ సెల్ అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి మాట్లాడుతూ.. నెహ్రూ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నల్ల రాజన్న, ఏఎంసి వైస్ చైర్మన్ ఇట్టెడి నారాయణరెడ్డి, సిరిపురం రవీందర్, బండారి రమేష్, మాట్ల సోమయ్య ఎర్ర భూమయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నూతిపెల్లి రాజం, కోటగిరి ఆనంద్ గౌడ్, రాజేందర్ గౌడ్, సుధాకర్, మల్లేశం, రాఘవులు, లక్ష్మారెడ్డి, గోపిడి రాజశేఖర్ పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన మాజీ మంత్రి

**సూర్య,రాయికల్**



మండలంలోని వివిధ గ్రామాల్లో పలువురినీ మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పరామర్శించారు. భూపతిపూర్ గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన ఏనుగు భూమక్క,మోతే భూమరెడ్డి,ఇంద్రల గంగరాజు,కొమ్ము వెంకట నరసయ్య కుటుంబాలను మాజీ మంత్రి జీవన్ రెడ్డి పరామర్శించారు. అలాగే మైతాపూర్ గ్రామానికి చెందిన నేమిల్ల స్వామి రెడ్డికి ప్రమాదవశత్తు చేయి విరిగి శస్త్ర చికిత్స జరుగగా,మరొక కార్యకర్త నేమిళ్ల లింగారెడ్డి సతీమణి చేతికి గాయం అయి చికిత్స జరుగగా వారిని పరమార్శించారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, నాయకులు తలారి రాజేష్,కొయ్యడి మహిపాల్, సాగర్,రాజేందర్ రెడ్డి, కాశిరెడ్డి,శ్రీనివాస్ గౌడ్,గంగమల్లయ్య,కిష్టయ్య,రాజు,సత్యనారాయణ, వేణుగోపాల్,బాబు, కొల్ల బుచ్చిరెడ్డి, నారాయణ,నర్సయ్య,లక్ష్మీనారాయణ, బాలయ్య, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం

**సూర్య కోరుట్ల రూరల్**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ సమీప భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి మాగంటి సునీత పై 24 వేల 729 ఓట్ల మెజార్టీతో గెలుపొందడంపై కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి ఈ కార్యక్రమంలో పన్నాల అంజిరెడ్డి తో పాటు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటేష్ గౌడ్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, ,డైరెక్టర్లు బొల్లె నర్సయ్య, శ్రీరాముల అమరేందర్, మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి AR అక్బర్, కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ,మండల బీసీ సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, మండల కాంగ్రెస్ నాయకులు దోడ రంజిత్ రెడ్డి, మరిపెల్లి జనార్దన్, ఏనుగు రకేష్ రెడ్డి, ఎండీ రహీం, పసుల కృష్ణ ప్రసాద్, నవీన్ రెడ్డి, రసూల్, అనంత్ రెడ్డి, పల్లపు అశోక్, అయిండ్ల గణేష్, మోహన్ రెడ్డి, తొట్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి ఆర్థిక చేయూత

**సూర్య,పెగడపెల్లి**



మండలంలోని దీకొండ గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ మండల శాఖ పూర్వ అధ్యక్షులు నెల్లి చందు తండ్రి మల్లయ్య ఇటీవల ఆకస్మిక మృతి చెందాడు. బాధిత కుటుంబానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దామెర రామ సుధాకర్ రావు ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం చేయగా, శుక్రవారం బిజెపి నాయకులు బాధ్యత కుటుంబాన్ని పరామర్శించి నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ మండల అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి, శక్తి కేంద్రం ఇన్చార్జి సాయిల్ల తిరుపతి, రంగు అభిలాష్, చేపూరి సురేష్ తడగొండ శ్రీనివాస్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాల వితరణ

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన చెన్న అరుణ దుర్గాప్రసాద్ ఎన్ ఆర్ ఐ దంపతులు బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని కొండాపూర్ జడ్పీహెచ్ఎస్‌లో 10 వ తంగతి చదువుతున్న విద్యార్థులు చదువులో ఉన్నతంగా రాణించాలనే ఆకాంక్షతో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్‌ను అందించారు. ఈ గ్రామానికి చెందిన పాఠశాలకు గ్రామానికి ఎటువంటి సహకారం కావాలన్నా తన వంతుగా పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున, జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తాజా మాజీ ఉప సర్పంచ్ చెన్న కుమారస్వామి, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## బీసీ ఎస్సీ ఎస్టీ (జాక్) మండల అధ్యక్షునిగా ఈదుల లక్ష్మణ్ కుమార్

**సూర్య,రాయికల్**



రాయికల్ మండల బీసీ ఎస్సి ఎస్టీ జాయింట్ యాక్షన్ కమిటీ (జాక్) అధ్యక్షునిగా ఒడ్డె లింగపూర్ గ్రామానికి కు చెందిన ఈదుల లక్ష్మణ్ కుమార్‌ను జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మానాల కిషన్ నియమించారు. దీనికి సంబంధించిన నియామక పత్రాన్ని శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ నవంబర్ 15న బీసీ ఆక్రోశ కామారెడ్డి మహాసభను విజయవంతం చేయాలనీ కోరారు. రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు అయ్యే విధంగా బీసీలు అందరు కలసికట్టుగా కృషి చేస్తూ ఎస్సి ఎస్టీలు ఐక్యమత్యంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. బీసీ ఎస్సి ఎస్టీ వర్గాలు అందరు కలిసినప్పుడే రాజ్యాధికారం సాధ్యం అవుతుందని అన్నారు. నూతన అధ్యక్షులు లక్ష్మణ్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో ఈ పదవిలో నియమించిన జిల్లా కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పడాల శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి సల్లూరి రాజు గౌడ్,జగిత్యాల పట్టణ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీకాంత్ గౌడ్,అస్రఫ్ పాల్గొన్నారు.

## సరస్వతి విద్యాలయంలో ఘనంగా బాలల దినోత్సవం

**సూర్య మేడిపల్లి**



మండలంలోని కొండాపూర్ గ్రామం సరస్వతి విద్యాలయంలో శుక్రవారం రోజు చాచా నెహ్రూ జయంతి సందర్భంగా ఘనంగా బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో తమ తోటి విద్యా ర్థులకు విద్యాబుద్ధులు నేర్పారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్య క్రమాలలో పాల్గొని ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల ప్రిన్సిపాల్ ఎదులాపురం దయాకర్, కరస్పాండెంట్ ఎదులాపురం పద్మశ్రీ, ఉపాధ్యాయులు వేల్పుల లావణ్య మేడిపల్లి దివ్య రాణి, తోపారపు రోజా, తోపారపు మమత, మంద సునీత, పాకల సోనీ, రింకి నాయక్, కుంట రమ్య, బెజ్జరపు రమ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# వరకట్నం వేధింపులతో ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య

## - నలుగురిపై కేసు నమోదు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం లొంకకేసారం గ్రామానికి చెందిన వేముల మనుశ్రీ అలియాస్ సుప్రియ శుక్రవారం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. వరకట్నం వేధింపులతో ఆత్మహత్య చేసుకున్నట్లు రామగిరి ఎస్సై కేసు నమోదు చేసుకున్నారు. వివరాలకు వెళ్లితే ఈమెకు కల్వచర్ల గ్రామానికి చెందిన వేముల సతీష్ తో 2023లో వివాహం జరిగింది. వివాహ సమయంలో 13 తులాల బంగారం మరియు రెండు లక్షల విలువ గల గృహెూపకరణాలు వరకట్నంగా ఇచ్చారు. సుప్రియ కు 23 నెలల కుమారుడు ఉన్నారు. కాగా సుప్రియను భర్త వేముల సతీష్, అత్త, మామ భూలక్ష్మి-చంద్రయ్య, బావ స్వామి లు కలిసి రూ.2 లక్షల అదనపు కట్నం కోసం ఆమెను శారీరకంగా, మానసికంగా వేధించారు. ఇట్టి విషయమై ఆమె తన తండ్రి కి చెప్పగా ముత్తారం మండలం పోతారం గ్రామంలో పంచాయితీ జరుగగా భార్యను మంచిగా చూసుకుంటానని సతీష్ తన ఇంటికి తీసుకువచ్చారు. తిరిగి వేధింపులకు గురి చేయడంతో ఆమె ఉరి వేసుకుని చనిపోయింది. ఉదయం 03.00 గంటల ప్రాంతంలో సుప్రియ ఉరి వేసుకుని చనిపోయిందని వేముల స్వామి ఫోన్ చేసి వోడ్నాల శివకుమార్ కు చెప్పినారు. వోడ్నాల శివకుమార్ తన అన్న వోడ్నాల రాజేశంను, కుటుంబ సభ్యులను తీసుకుని సుప్రియ ఇంటికి వచ్చేసరికి చనిపోయి ఉన్నదని బెడ్ రూమ్ లోకి వెళ్లి పరిశీలించి చూడగా సుప్రియ చేతి గాజులు పగిలిపోయి ఎడమ చేతికి గాయమై, మెడ చుట్టూ ఉరి వేసుకోవడం వలన కమిలిన గాయం కలదని తెలిపారు. వోడ్నాల రాజేశం యొక్క కూతురును (సుప్రియ అలియాస్ మనుశ్రీ ), తన భర్త సతీష్, అత్త భూలక్ష్మి, మామ చంద్రయ్య, బావ స్వామి అదనపు వరకట్నం వేధింపులు భరించలేక తనకు తానుగా ఉరివేసుకొని చనిపోయినదని ఫిర్యాదు చేయగా రామగిరి ఎస్సై టి.శ్రీనివాస్ కేసు నమోదు చేయడం జరిగింది. గోదావరిఖని ఏసిపి మడత రమేష్ కేసు దర్యాప్తు ప్రారంభించారు.

## కాంగ్రెస్ పార్టీ సంబరాలు

**సూర్య, గన్నేరువరం**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన సందర్భంగా గన్నేరువరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చిట్కూరి అనంత రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాతంగి అనిల్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాపోలు నవీన్, గన్నేరువరం గ్రామ శాఖ అధ్యక్షుడు చింతల శ్రీధర్ రెడ్డి, నాయకులు బుర్ర శ్రీకాంత్ గౌడ్, బుర్ర తిరుపతి గౌడ్, న్యాత జీవన్, పాకాల పరశురాం,మాజీ ఎంపిటిసి తిరుపతి, శ్రీనివాస్ గౌడ్, ముస్కు తిరుపతిరెడ్డి, కందాల తిరుపతిరెడ్డి, బాలయ్య, నరసయ్య, నంది కొండ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఘనంగా నెహ్రూ జయంతోత్సవాలు

**- బాలల దినోత్సవ వేడుకలు**

**సూర్య, కరీంనగర్**



అల్ఫోర్స్ విద్యా సంస్థల పరిధిలోని వావిలాలపల్లి, మంకమ్మతోట, భగత్‌నగర్, కిసాన్‌నగర్ క్యాంపసుల్లో నెహ్రూ జయంతి, బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ముఖ్య అతిథిగా పాల్గొన్న అల్ఫోర్స్ అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి నెహ్రూ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించారు.విద్యార్థుల్లో దాగిన ప్రతిభను వెలికితీయడానికి వినోదాత్మక కార్యక్రమాలు, క్రీడలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో దోహదం చేస్తాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను సాధన చేస్తూ ప్రతిసారి విజేతలుగా నిలవాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులు "హమారా చాచా నెహ్రూ", "మేము బాలలం-భవిష్యత్తు పునాదులం" వంటి నృత్యాలతో ఆకట్టుకున్నారు. పలువురు నెహ్రూ వేషధారణలో విచ్చేసి వేడుకలకు మరింత అందం చేర్చారు. ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు భారీగా పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో నెహ్రూ జయంతి వేడుకలు...

**సూర్య, రామడుగు**



రామడుగు మండలం గోపాల్ రావుపేట్ అంగన్‌వాడి కేంద్రంలో పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న వెంకట్రామిరెడ్డి గోపాల్రావుపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యం రెడ్డి,గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,వార్డ్ మెంబెర్ నేరెళ్ల కవిత,అంగన్వాడీ టీచర్ విజయ,గోపాల్ రావుపేట్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ,ఇందిరమ్మ కమిటి సభ్యులు రేణికుంట బాపు రాజు, ఆయ,ఆశ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ...

**- అల్ఫోర్స్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు**

**సూర్య, రామడుగు**



రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామంలో అల్ఫోర్స్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను మాజీ ప్రధాని చాచా నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు పాల్గొన్నారు..

## బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ గెలుపు పట్ల కరీంనగర్ బిజెపి శ్రేణుల సంబరాలు

**సూర్య, కరీంనగర్**



బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ గెలుపు పట్ల కరీంనగర్ బీజేపి శ్రేణులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నేతలు మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ డిప్యూటీ మేయర్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు రమేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ఈ కార్యక్రమంలో కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబ్బల శ్రీనివాస్ బిజెపి రాష్ట్ర నాయకులు గుగ్గిల రమేష్,వసల రమేష్ కార్పొరేటర్లు,లెక్కల వేణు,చంద్రమౌళి, నాగ సముద్రం ప్రవీణ్ మైనార్టీ రాష్ట్ర నాయకులు మహమ్మద్ ముజీబ్, పర్వేజ్, సమీ నాయకులు నాంపల్లి శ్రీనివాస్,మామిడి రమేష్,చైతన్య జోన్ అధ్యక్షులు బండారు గాయత్రి,నరహరి లక్ష్మారెడ్డి, పదం శివరాజ్ ,మండల అధ్యక్షుడు కుంట తిరుపతి, మల్లేశం, హరిప్రసాద్, నవీన్, బొద్ద నవీన్, నారాయణ యువమోర్చ జిల్లా నాయకులు ఉప్పరపెల్లి శ్రీనివాస్,గుండరపు సంపత్,భారత్,ప్రవీణ్, కర్ణాకర్,శ్రీనివాస్, కుమార్,సంతోష్,అనుముల సంపత్,రాము మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం పట్ల సంబరాలు

**సూర్య, శంకరపట్నం**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు సాధించడంతో శంకరపట్నంలో పార్టీ శ్రేణులు ఆనందోత్సాహాలతో శుక్రవారం సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బసవయ్య నేతృత్వంలో జాతీయ రహదారి పై ర్యాలీ నిర్వహించారు. పార్టీ కార్యకర్తలు బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ విజయం ప్రజలు కాంగ్రెస్‌పై ఉంచిన నమ్మకానికి నిదర్శనమని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి మాజీ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి, నాయకులు పద్మ, మల్లారెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోనరావుపేటలో ఘనంగా సహకార వారోత్సవాలు

**- రైతుల అభివృద్ధి కి సహకార సంఘాలు కృషి**

**- ప్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య యాదవ్**

**సూర్య, కోనరావుపేట**



కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో శుక్రవారం 72 వ అఖిల భారత సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో సహకార సంఘం చైర్మన్ బండ నర్సయ్య యాదవ్ సహకార పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతులకు పంటలకు సంబంధం లేకుండా పంట రుణాలు అందిస్తున్నామని తెలిపారు. రైతుల అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నామని తెలిపారు. రైతులు రుణాలను సద్వినియోగం చేసుకోవడంతో పాటు సంస్థ అభివృద్ధి ప్రతి ఒక్కరి సహకారం అందించాలని తెలిపారు.అన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం సొసైటీల ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను వివరించారు. సభ్యులు స్వల్ప, దీర్ఘకాలిక రుణాలను తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి,కెడిసిసి బ్యాంక్ మేనేజర్ దేవరాజు, సీఈవో కేశవులు, ప్యాక్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

**సూర్య,మంథని రూరల్**



మంథని మండలం చిన్నఓదాల గ్రామంలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బాలల దినోత్సవం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు విద్యా సంబంధిత కార్యక్రమాలతో పాటు పిటీఎం నిర్వహించారు.పిల్లల మనస్తత్వాన్ని గౌరవించి వారిలోని సృజనాత్మకతను, మేధస్సును ప్రోత్సహించాలని పిల్లలు సుసంపన్నమైన దేశం కోసం సిద్ధమవుతున్న నేటి ఆణిముత్యాతే దేపటి జాతి రత్నాలు" అని వారిని సురక్షితమైన,సహాయక వాతావరణంలో చదువుకోవడానికి అభివృద్ధి చెందడానికి అవసరమైన మౌలిక సదుపాయాలను అందించాల్సిన ప్రాముఖ్యతను తల్లిదండ్రులకు వివరించి చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు బి. శారద, సహెూపాధ్యాయురాలు జ్యోతి,విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ "ప్రగతి"లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**- విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..**

**సూర్య, రామడుగు**




రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామంలో శ్రీ ప్రగతి పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను చాచా నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు.. చిన్నారులు చాచా నెహ్రు తో పాటు దేశ నాయకుల వేషధారణలతో అలంకరణలు పలువురిని ఆకర్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అన్నదానం రాధాకృష్ణ డైరెక్టర్లు మునిందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి భూమయ్య ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ జూబ్లీహిల్స్ గెలుపు సంబురాలు

**సూర్య, జమ్మికుంట**



జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా జమ్మికుంట గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు టపాసులు కాల్చి సీట్లు పంపిణీ చేసి సౌండ్ బాక్స్ లతో సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు భారీ ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అత్యవసరాల్లో ప్రాణాధారంగా 108 అంబులెన్స్

## - 20 నెలల్లో 56 వేల మందికి సేవలు...

**సూర్య, శంకరపట్నం**

ప్రమాదాలు, ఆకస్మిక అనారోగ్యం, హృదయ సంబంధిత సమస్యలు, గర్భిణీల అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు మొదట గుర్తుకొచ్చేది 108 అంబులెన్స్ సేవలేనని ఆరోగ్య అధికారులు పేర్కొన్నారు. మారుమూల ప్రాంతాల్లో కూడా వేగంగా స్పందిస్తూ, కుటుంబ సభ్యులు అందుబాటులో లేకున్నా ముందుండి సహాయం అందించడం ఈ సేవల ప్రత్యేకతగా పేర్కొంటున్నారు. కరోనా మహమ్మారి సమయంలో 108 బృందం చూపిన సేవలు ఇప్పటికీ ప్రజల మనసుల్లో నిలిచాయని అధికారులు గుర్తు చేశారు. జిల్లాలో ప్రస్తుతం 16 అంబులెన్సులు పనిచేస్తూ, 33 మంది ఈఎంటీలు, 35 మంది పైలట్లు 24 గంటలు విధుల్లో ఉన్నారని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ జనార్దన్ వివరించారు. అత్యవసర సమయంలో వేగవంతమైన సేవలం దించేందుకు వాహనాల్లో అన్ని కీలక వైద్య పరికరాలు సిద్ధంగా ఉంటాయని తెలిపారు. గత 20 నెలల్లో 56,171 మంది బాధితులను ఆసుపత్రులకు తరలించినట్లు ఆయన వెల్లడించారు. వీరిలో 4,236 మంది గర్భిణీలు, 2,737 మంది గుండె సంబంధిత రోగులు, 2,943 మంది శ్వాస ఇబ్బందులు ఎదుర్కొన్నవారు, 5,839 మంది రోడ్డు ప్రమాద బాధితులు ఉన్నారని తెలిపారు. వివిధ అనారోగ్యాలతో మొత్తం 40,416 మంది రోగులకు వైద్య సహాయం అందించినట్లు వివరించారు. అంబులెన్స్ పరికరాలు, రికార్డులపై ఆకస్మిక తనిఖీలను తరచూ నిర్వహిస్తూ సేవల నాణ్యతను మెరుగుపరుస్తున్నట్లు పేర్కొన్నారు. ఇటీవలి రోజుల్లో చలి తీవ్రత పెరగడంతో శ్వాస, గుండె సమస్యల కేసులు అధికమవుతున్నాయని జిల్లా మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్ తెలిపారు. అత్యవసర సమయంలో వెంటనే 108 సేవలను వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు.

# సిసిఐ నిబంధనలు సడలించి పత్తి కొనుగోలు చేయాలి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి

**సూర్య, జమ్మికుంట**



వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) పత్తి కొనుగోలు చేయాలని, సిసిఐ నిబంధనలు సడలించి పత్తి కొనుగోలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో పత్తి కొనుగోళ్ల తీరును పరిశీలించింది.అనంతరం వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ ఈ వ్యవసాయ సీజన్లో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల మూలంగా అరకొరగా రైతు చేతికి వచ్చిన పత్తి కూడా సిసిఐ కఠిన నిబంధనలు పెట్టి కొనుగోలు చేయడం లేదని అన్నారు, జమ్మికుంటలో నాలుగు సిసిఐ జిన్నింగ్ మిల్లులవద్ద కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేసి ఇరవై రోజుల దాటినా 300 క్వింటాళ్ల లోపు మాత్రమే కొనుగోలు చేశారన్నారు. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో ప్రతి రోజు 8 నుంచి పన్నెండు వేల క్వింటాళ్ల పత్తి ప్రైవేటు ట్రేడర్స్ కొనుగోలు చేస్తున్న పరిస్థితి ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ)కిసాన్ కపాస్ రిజిస్ట్రేషన్ తీసుకు వచ్చి, కఠిన నిబంధనలు విధించి పత్తి రైతులను గోస పెడుతున్నారని అన్నారు, కిసాన్ కపాస్ రిజిస్ట్రేషన్ లో అనేక టెక్నికల్ సమస్యలు తలెత్తి అగచాట్లు పడుతున్నారన్నారు. కిసాన్ కపాస్ యాప్ రిజిస్ట్రేషన్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తేమశాతం నిబంధనలు, ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఎకరాకు ఏడు క్వింటాళ్ల కొనుగోలు నిబంధన తొలగించి గతంలో లాగా 12 క్వింటాళ్లు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.నాణ్యత ప్రమాణాలు సడలించి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాలుకు రూ 8110 పత్తి రైతులకు అందించాలని కోరారు. సమీప జిల్లాల రైతుల పత్తిని కూడా కొనుగోలు చేయాలని పత్తి రైతులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని మార్కెట్ చైర్మన్ కు వినతి పత్రం అందించారు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఇద్దరు బిజెపి మంత్రులు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి పత్తి రైతులపై పెట్టిన ఆంక్షలు, సడలించే విధంగా ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి శీలం అశోక్, జిల్లా కమిటీ కొప్పుల శంకర్, మండల కమిటీ సభ్యులు జక్కుల రమేష్ యాదవ్, వడ్లూరి కిషోర్, కన్నం సదానందం, దండిగారి సతీష్, వీణవంక మండల కార్యదర్శి పిల్లి రవి యాదవ్, రైతు సంఘం నాయకులు, బాసిర సంపత్ రావు, కాగిత లింగారెడ్డి, సిపిఎం పార్టీ నాయకులు, సిరికొండ పోచయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్ర గ్రంథాలయములో గ్రంథాలయ వారోత్సవములు ప్రారంభం

**సూర్య, కరీంనగర్**



జిల్లా కేంద్ర గ్రంథాలయము, కరీంనగర్ నందు అధ్యక్షులు సత్తు మల్లయ్య, కార్యదర్శి ఆధ్వర్యములో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవములలో బాగముగా ప్రారంభరోజు శుక్రవారం గ్రంథాలయ వారోత్సవములు ప్రారంబించబడినవి. ఈ ప్రారంబోత్సవ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా కెప్టెన్ డాక్టర్. మధుసూదన్ రెడ్డి (ఎస్. ఆర్. ఆర్ డిగ్రీ, పీజీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్) విచ్చేసినారు. ఈ సందర్భముగా జ్యోతిప్రజ్వలన, సరస్వతి మాత, గ్రంథాలయ శాస్త్రపితామహుడు ఎస్. ఆర్.రంగనాథన్, గ్రంథాలయ ఉద్యమాలలో పాల్గొన్నముఖ్య నాయకులు అయ్యంకి వెంకటరమణయ్య, వట్టికోట ఆళ్వారుస్వామి, సురవరం ప్రతాప రెడ్డి, బాలల దినోత్సవం పురస్కరించుకొని మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి సేవలను కొనియాడినారు. ఈ సందర్భముగా ప్రసంగిస్తూ "గ్రంథాలయం జ్ఞాన హృదయం" అనే అంశముపై సందేశము ఇస్తూ గ్రంథాలయము సరస్వతి మాత కొలువైన దేవాలయము, పౌర సమాజ మస్తిష్కాలనుపదును పెడుతూ విజ్ఞాన విక్రయం సమాజాలను నిర్మిస్తున్నాయని తెలియచేసినారు. పుస్తకపఠనముతో మెదడు చురుకుదనం పెరగడముతోపాటు విషయ పరిజ్ఞానము, ఇన్నోవేషన్ సృజనాత్మకత, పెంపొందించుకొని లక్ష్యాన్ని సాధించి ప్రత్యేక గుర్తింపులాంటి ప్రయోజనాలు పొందుతారని తెలిపినారు. గ్రంథాలయాలను ప్రతి ఒక్కరు వినియోగించుకొని విజ్ఞానాన్ని పొందగలరని కోరినారు. అనంతరం విద్యార్థులకు "చిత్రలేఖనం" పోటీ నిర్వహించడం జరిగినది. అట్టి పోటీలకు వివిధ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని పోటీ విజయవంతం చేసినారు.ఈ కార్యక్రమములో జిల్లా కేంద్ర గ్రంథాలయము కరీంనగర్ డిప్యూటీ గ్రంథపాలకులు.అర్జున్, సహాయ గ్రంథపాలకులు. జి. సరిత, రి.అ. జె.గౌతమి, సిబ్బంది శ్రీ. కె. మల్లయ్య జూ. అసిస్టెంట్ గ్రేడ్-III, గ్రంథపాలకులు పి. నాగభూషణం, సుమన్, పవన్, శశి, రవి, లక్ష్మి.పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

# విజన్ హై స్కూల్‌లో అట్టహాసంగా బాలల దినోత్సవ వేడుకలు

**సూర్య, కొత్తపల్లి**

కరీంనగర్ లోని విజన్ హై స్కూల్ లో జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన సందర్భంగా బాలల దినోత్సవం ను పురస్కరించుకొని బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించు కున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన మన భారతదేశం లోని వివిధ రాష్ట్రాల యొక్క వేష ధారణ ఎంతగానో ఆ కట్టుకుంది. అదేవిధంగా వారు చేసిన నృత్యాలు అందరిని అలరించాయి. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ సిరిపురం ప్రసాద్ మాట్లాడుతూ మన భారతదేశ మొట్టమొదటి ప్రధాన మంత్రి జన్మదిన పురస్కరించుకొని ప్రతి సంవత్సరం చిల్డ్రన్స్ డే ను జరుపుకొన్నారు. ఈ సందర్భంగా నెహ్రూ గొప్పతనాన్ని, వారికి పిల్లల పట్ల ఉన్న ప్రేమను పిల్లలకు వివరిస్తూ. విద్యార్థిని విద్యార్థులందరికీ చిల్డ్రన్స్ డే శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సందవేణి వెంకటేష్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



భారత తొలి ప్రధాని, స్వర్గీయ పండిత జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం హుజురాబాద్ పట్టణం లోని పలు విద్యాసంస్థల్లో బాలల దినోత్సవ వేడుకలు పిల్లలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో బాలల దినోత్సవంను పురస్కరించుకొని స్వయం పరిపాలన దినోత్సవంను నిర్వహించారు. పిల్లలే ఉపాధ్యాయులుగా మారి ఒక్కరోజు ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించారు. పలు పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో జవహర్ లాల్ నెహ్రూ జీవిత చరిత్ర గురించి, పిల్లలంటే ఆయనకు గల ప్రేమ గురించి పిల్లలకు ఉపాధ్యాయులు వివరించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించిన పిల్లలకు బహుమతులు అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్తమ ప్రదర్శన చేసిన వారికి సైతం బహుమతులు అందజేశారు.



# నేదునూర్ లో సైకిల్ ల పంపిణి

**సూర్య, తిమ్మాపూర్**



మోదీ గిఫ్ట్ పేరిట కేంద్ర మంత్రి బండి సంజయ్ 10 వ తరగతి విద్యార్థులకు ఉచితంగా ఇస్తున్నటువంటి సైకిల్ లను శుక్రవారం నేదునూర్ పాఠశాలలో బీజేపీ నాయకులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి మాట్లాడుతూ మండలంలోని అన్నీ పాఠశాల లకు సైకిల్ ల పంపిణి జరిగిందని తెలిపారు.రవాణా సౌకర్యం లేని విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని బండి సంజయ్ పిల్లలకు సైకిల్ ల పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభం చేశారని పేర్కొన్నారు.మంచిగా చదువుకొని పాఠశాల కు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకు రావడమే బండి సంజయ్ మీనుంచి ఆశించేదని పిల్లలతో పేర్కొన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్ పిల్లలకు పెన్నులు,పరీక్ష ప్యాడ్ లను అందించారు. హెచ్ ఎం లక్ష్మణ్ రావు, పాఠశాల సిబ్బంది,సీనియర్ బీజేపీ నాయకులు కరివేద లక్ష్మారెడ్డి,మేడిపల్లి జనార్దన్ రెడ్డి,పార్టీ మండల ఉపాధ్యక్షులు తమ్మనవేణి రాజు యాదవ్, బీజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, కొరెపు లక్ష్మణ్,బూత్ అధ్యక్షులు వర్ల దేవేందర్ రెడ్డి,బండి స్వామి, మారం శివకుమార్,నీలం మహిపాల్ రెడ్డి,శ్రీకాంత్, మల్లెత్తుల చందు, శ్రీకాంత్, మేడిపల్లి నారాయణ రెడ్డి,నీలం మనోహర్ రెడ్డి బూర సతీష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం

## - విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

**సూర్య - మానకొండూర్**

భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకల సందర్భంగా నిర్వహించే బాలల దినోత్సవం మానకొండూర్ మండలంలో ఘనంగా నిర్వహించారు.పలు ప్రభుత్వ పాఠశాలలతో పాటు కేంబ్రిడ్జ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బాలల దినోత్సవాన్ని చేపట్టగా ఉపాధ్యాయులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి సహచరులకు పాఠాలు బోధించారు. విద్యార్థులు ప్రముఖుల వేషధారణలతో అలరించారు. ఆయా పాఠశాలల్లో నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో కరస్పాండెంట్ దుంపటి అంజలి, ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు గీత,చందన,సువర్ణ,మంజుల, నర్మద,మౌనిక, సుధ, సునంద, కే.శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థులు చదువులో ప్రతిభను చూపించాలి

**- డిజిఎం(పర్సనల్) పి. అరవింద్ రావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

విద్యార్థులు చదువులో, ఆట పాటలలో ప్రతిభను కొనసాగిస్తూ పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని డిజిఎం(పర్సనల్) పుప్పాల అరవింద్ రావు అన్నారు. శుక్రవారం 8వ కాలనీలోని సింగరేణి పాఠశాల (సీబీఎస్ఈ)మన దేశ ప్రథమ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని బాలల దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా సింగరేణి యాజమాన్యం, రామగుండం ఏరియా - 2



అధికార ప్రతినిధి, పాఠశాల కరెస్పాండంట్ పుప్పాల అరవింద్ రావు విచ్చేసి బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలు వ్యాస రచన ఉపన్యాస పోటీలతో పాటు ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్ లలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులు ఎలాంటి దురలవాట్లకు లోను కాకుండా చదువు, ఆట పాటలలో ప్రతిభను కొనసాగిస్తూ పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చి సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని కోరారు. సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్. సుందర్ రావు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టీఆర్పీ జిల్లా అధ్యక్షుడిగా కాసిపేట ఉదయ్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



తెలంగాణ రాజ్యాధికార పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా మంథని మండలం ఇప్పట్ల గ్రామానికి చెందిన కాసిపేట ఉదయ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా చల్ల సాయి కృష్ణను నియమిస్తూ ఆ పార్టీ వ్యవస్థాపకులు తీన్మార్ మల్లన్న ఉత్తర్వులు జారీ చేశారు.గతంలో తీన్మార్ మల్లన్న టీమ్‌లో జిల్లా ఉపాధ్యక్షుడిగా విస్తృత కార్యక్రమాలు,పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన అనుభవం ఉదయ్‌కి ఉంది.ఆయనకు ఈ కీలక పదవి కట్టబెట్టడం ద్వారా జిల్లాలో పార్టీ కార్యకలాపాలు మరింత ఊపందుకుంటాయని పార్టీ వర్గాలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.ఈ సందర్భంగా మాట్లాడిన కాసిపేట ఉదయ్,తనపై నమ్మకంతో జిల్లా బాధ్యతలు అప్పగించిన టి.ఆర్.పి వ్యవస్థాపకులు తీన్మార్ మల్లన్నకు కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రత్యేక కార్యాచరణతో జిల్లాలో పార్టీని ముందుకు తీసుకెళ్తానని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ సత్తా చాటే విధంగా మండల స్థాయి కమిటీలతోపాటు సభలు,సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు.ముఖ్యంగా బీసీ రిజర్వేషన్లపై ఉద్యమిస్తామని ఆయన స్పష్టం చేశారు.అనంతరం నూతన అధ్యక్ష కార్యదర్శులను తెలంగాణ రాజ్యాధికార పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు గుండావేణ స్వామి,అద్దూరి గంగారం,శివ దాస్,పోల్ దాసరి రాజయ్య, పూరెల్ల శ్రీనివాస్ గౌడ్,భూపెల్లి ప్రసాద్,బెజ్జంకి రమేష్,కందికట్ల రమేష్,మారుతి,మురళి, సాయి,ప్రవీణ్,నర్ల శ్రీనివాస్,నర్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో రెచ్చిపోతున్న కోతులు

**- కనగర్తిలో వృద్ధురాలిపై దాడి**

**- నివారణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**సూర్య, ఓదెల**



వనాల్లో ఉండాల్సిన వానరాలు గ్రామాల్లోకి చేరి రోడ్లపై గుంపులుగా తిరుగుతూ జనాలపై దాడులు చేస్తున్నాయి. ఓదెల మండలంలోని పలు గ్రామాల్లో కోతుల బెడద తో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో శు క్రవారం బంగారు ముత్తవ్వ అనే వృద్ధురాలిపై కోతులు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడింది.దీంతో కుటుంబసభ్యులు చికిత్స కోసం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ప్రధాన రహదారులపై నిత్యం వందలాది కోతుల గుంపు తిరుగుతూ వాహనదారులను,జనాలపై దాడులకు పాల్పడుతున్నాయి.దీంతో కోతుల భయంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కోతుల గుంపును చూసి వాహనదారులు జంకుతున్నారు.కోతులు పంటల ధ్వంసం చేయడంతో పాటు ,గ్రామాల్లో గుంపుగుంపుగా సంచరిస్తూ తలుపు తెరిచి ఉంటే చాలు ఇళ్లలోకి చొరబడి ఆహార పదార్థాలను,నిత్యావసర సరుకులను చిందరవందర చేసి ఎత్తుకుపోవడంతో పాటు పిల్లలు,వృద్ధులపై దాడులకు పాల్పడుతున్నాయి.కోతుల భయానికి కారణంగా రైతులు కూరగాయలను సాగు చేయడానికి ముందుకు రావడం లేదు. అధికారులు,పాలకులు స్పందించి గ్రామాల్లోని కోతులను పట్టి అడవుల్లో వదిలేసి, నివారణకు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## సిరిసిల్లలో కాంగ్రెస్ సంబరాలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించడానికి హర్షిస్తూ సిరిసిల్లలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు.టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీచేశారు.అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘనవిజయం సాధించడానికి హర్షిస్తూ సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌక్ వద్ద టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న 6 గ్యారంటీల పథకాలకు ఆకర్షితులైన జూబ్లీహిల్స్ ప్రజలు తిరిగి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అన్నారు.ప్రతిపక్ష పార్టీలు ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసిన ప్రజల నమ్మకుండా కాంగ్రెస్ పార్టీ వైపే మొగ్గు చూపారని అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,పీసీసీ కార్యవర్గ సభ్యులు సంగీతం శ్రీనివాస్,ఆకునూరు బాలరాజు,సూరదేవరాజు,ఆడెపు చంద్రకళ,వెళ్ళ లక్ష్మీనారాయణ,వెంగళ లక్ష్మీనారాయణ,గాజుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూ జన్మదిన వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



భారతదేశ తొలి ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన పురస్కరి ంచుకొని సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.ఆయన విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఇవాళ అర్పించారు.భారతదేశ తొలి ప్రధాని స్వర్గీయ జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు.నెహ్రూ పార్కులోని ఆయన విగ్రహానికి పలువురు కాంగ్రెస్ నేతలు పూలమాల లు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు.స్వాతంత్రానికి ముందు,స్వాతంత్ర తర్వాత ఆయన చేసిన సేవలు మర్చిపోలేనివని గుర్తు చేశారు.దేశం ఆర్థిక అభివృద్ధి సాధించడంలో పంచవర్ష ప్రణాళికని అమలు చేయడంలో కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు.నెహ్రూ కుటుంబ భారతదేశానికి సేవలు అభినందనీయమ ని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,పిసిసి కార్యవర్గ సభ్యులు సంగీతం శ్రీనివాస్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరు బాలరాజు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు పాల్గొన్నారు.

## మంత్రి అజారుద్దీన్‌ను కలిసిన మహమ్మద్ యూసఫ్

**సూర్య, వీణవంక**

మైనార్టీ వెల్ఫేర్ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్‌ను నూర్ భాషా (ఏ,బి,ఈ) గ్రూపుల తెలంగాణ రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటి సభ్యులు, జమ్మికుంటకు చెందిన మహమ్మద్ యూసఫ్ శుక్రవారం హైదరాబాద్‌లో కలిశారు. ?అఫ్జల్ గంజ్‌లోని సెంట్రల్ లైబ్రరీలో జరిగిన లైబ్రరీ వారోత్సవాల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి అజారుద్దీన్ హాజరైన సందర్భంగా ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా యూసఫ్, నూర్ భాషా కులస్తులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.?ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనకబడిన నూర్ భాషా కులస్తులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని మంత్రి అజారుద్దీన్ హామీ ఇచ్చారని యూసఫ్ తెలిపారు. మంత్రిని కలిసేందుకు సహకరించిన రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్, నూర్ భాషా (ఏ,బి,ఈ) గ్రూపుల తెలంగాణ రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మహమ్మద్ అం

## పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి

**- జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే.శ్రీధర్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే అన్ని సాధించగలుగు తారని, పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు తగిన శ్రద్ధ వహించాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే.శ్రీధర్ సూచించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆసుపత్రిలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే.శ్రీధర్ పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి దేశ పౌరులని అన్నారు. జీవితంలో బాల్యం ఎంతో గొప్పదని, ఇప్పటి నుంచే తల్లిదండ్రులు పిల్లలకు క్రమశిక్షణ నేర్పించి, మంచి విద్యను అందిస్తే వారు భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. శీతాకాలంలో పిల్లల ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ విజయ్ కుమార్, చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ శ్రీధర్, డాక్టర్ రవి, డాక్టర్ సిరి చందన, జమున, నర్సింగ్, సీనియర్ అసిస్టెంట్ సామంత్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంపై పార్టీశ్రేణుల సంబురాలు

**సూర్య, తిమ్మాపూర్**



జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించడంపై మానకొండూర్ నియోజవకవర్గంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. ఎల్ఎండీ కాలనీలో ప్రజాభవన్ వద్ద ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి సంబురాలు జరుపురున్నారు. స్వీట్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. కేరింతలు కొడుతూ నృత్యాలు చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కూడా స్టెప్పులు వేసి పార్టీ శ్రేణులను మరింత ఉత్సాహపర్చారు. ఈ సంబురాల్లో పార్టీ గోపు మల్లారెడ్డి, మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, శ్రీగిరి రంగారావు, గంకిడి లక్ష్మారెడ్డి, పులి కృష్ణ, సాదిక్, బండి మల్లేశం, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, పోతుగంటి శ్రీనివాస్,ఆశిక్ పాషాతోపాటు వివిధ విభాగాల నాయకులు, కర్యకర్తలు పాల్గొన్నారు. అల్గునూర్ చౌరస్తాలో.. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధించడంపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అల్గునూర్ చౌరస్తా టపాసులు కాల్చి వద్ద సంబురాలు జరుపుకున్నారు. ఈ సంబరాల్లో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని కార్యకర్తలను ఉత్సాహపర్చారు. ఈ సందర్భంగా ప్రజలకు,వాహన దారులకు మిఠాయి పంచారు.

## సిద్ధార్థ విద్యాసంస్థల లో "చాచా నెహ్రూ జన్మదినోత్సవ సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలు

**సూర్య, కొత్తపల్లి**

సిద్ధార్థ విద్యాసంస్థలలో చాచా నెహ్రూ జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఆనందంగా ఈ ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వయం పరిపాలనా దినోత్సవం ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. విద్యార్థులకు ఫ్యాన్సీడ్రెస్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది. వివిధ రకాల వస్త్రధారణతో విద్యార్థులు అలరించారు. విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు, ఏకపాత్రాభినయం పోటీలు నిర్వహించారు.విద్యార్థులు మధ్యాహ్న సమయంలో గాలిలో బెలూన్లు ఎగిరేస్తూ, కేరింతలతో డ్యాన్సు చేయడం చేశారు. పాఠశాల ఉపాధ్యాయులందరూ నృత్యాలతో, నాటికలతో విద్యార్థులను అలరింపజేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ బాల్యం అనేది ఒక మధురాను భూతి అని పెరిగిన తరువాత బాల్యాన్ని నెమరువేసుకుంటూ ఉండడమే కాని, మళ్ళీ సంపాదించలేమని ఈ బాల్యాన్ని ఆనందోత్సాహాల మధ్య తల్లిదండ్రులను, గురువులను గౌరవిస్తూ గడపాలని విద్యార్థులనుద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి డైరెక్టర్ స్వప్న శ్రీపాల్ రెడ్డి ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



సూర్య
శనివారం 15 నవంబర్ 2025

# రూ.2194.05 కోట్లతో...
# నాలుగు గనుల కలయికతో...రామగుండం కోల్ మైన్‌గా నామకరణం

**- 1059.20 హెక్టార్ల భూసేకరణకు నిర్ణయం - ఎలాంటి గ్రామాలను తొలగించరు**

**- చట్టబద్ధమైన ఇబ్బందులు తొలగించడానికి...**

**- డిసెంబర్ -19 న పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ**

**సూర్య, సెంటినరీ కాలనీ 01 :**
సింగరేణి సంస్థలో అతిపెద్ద గని గా పేరొందిన అడ్రియాల గని, ఓసీపీ-1, ఓసీపీ-2 ప్రాజెక్ట్ లు, వకీల్ పల్లి గని, మూతపడ్డ జిడికె-10వ గని కలుపుకొని పక్కపక్కనే ఉన్నాయి. ఈ క్రమంలో ఒక గనికి ఒక గని అనుకోని ఉండడంతో పాటు బౌండరీల విషయంలో చట్టబద్ధమైన ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఈ క్రమంలో సింగరేణి సంస్థ ఆర్జీ-3, అడ్రియాల, ఆర్జీ%-%2 డివిజన్ లలో ఉన్న ఓసీపీలు, భూగర్భ గనుల ను కలుపుకొని "రామగుండం కోల్ మైన్" గా నామకరణం చేసింది. ఓసీపీలు, అండర్ గ్రౌండ్ లు అన్ని పక్క పక్కనే ఉండడంతో బౌండరీల విషయంలో, ఇతరత్రా విషయాలలో స్టాట్యుటరీ(చట్టబద్ధమైన) ఇబ్బందులు తొలిగిపోతాయనే ఉద్దేశంతో యాజమాన్యం ఈ నిర్ణయం తీసుకుంది అని చెప్పవచ్చు.

**- రామగుండం కోల్ మైన్ గనులు ఇవే...**
రామగుండం కోల్ మైన్ కింద పలు ఓపెన్ కాస్ట్ లు, అండర్ గ్రౌండ్ ల సముదాయంతో ఈ మెగా మైన్ ఏర్పడుతుంది. ఆర్జీ-3 పరిధిలో ఓసీపీ-1 ఎక్స్టెన్షన్ ఫేస్-2, ఓసీపీ-2 ఎక్స్టెన్షన్ ప్రాజెక్ట్, అడ్రియాల షాఫ్ట్ అండర్ గ్రౌండ్ కోల్ మైన్ ఎక్స్టెన్షన్ గని, వకీల్ పల్లి గని, మూసివేయబడిన 10 ఇంక్లైన్ గనులతో ఈ మెగా మైన్ ఏర్పడుతుంది. దీనిలో జీడికే-10వ గని, వకీల్ పల్లి మైన్ లను ఓపెన్ కాస్ట్ లుగా మార్చుతారు.

**- ఎలాంటి గ్రామాలను తొలగించారు...**

**- 1059 హెక్టర్ ల భూసేకరణ...**
రామగుండం కోల్ మైన్‌కు ఎలాంటి గ్రామాలను




తొలగించరు. ఒక్క రాజాపూర్ గ్రామాన్ని మాత్రమే తీసుకుంటారు. ఈ మెగా మైన్ ప్రాజెక్టు విస్తీర్ణం 4326 హెక్టార్లుగా నిర్ణయించారు. ప్రస్తుతం సింగరేణి చేతిలో 3266.88 హెక్టార్ల భూమి (అటవీ భూమి 397.9 హెక్టార్లుం అటవీ ఇతర భూమి 2868.98 హెక్టర్లు) ఉంది. 1059.2 హెక్టార్ల భూమి ( అటవీ భూమి 305.33 హెక్టార్లు ం అటవియేతర భూమి 753.87 హెక్టర్లు) సేకరించవలసి ఉంది. దీనికోసం రాజాపూర్, వకీల్ పల్లి తదితర ప్రాంతాల నుంచి భూమి సేకరిస్తారు.

**- ప్రాజెక్టు వ్యయం రూ.2194.05 కోట్లు...**
రామగుండం కోల్ మైన్ ప్రాజెక్టు వ్యయం రూ. 2194.05 కోట్లగా నిర్ణయించారు. ఈ మెగా మైన్ బొగ్గు సామర్థ్యం ప్రతి సంవత్సరానికి 13.74 మిలియన్ టన్నులు కాగా, ప్రతి ఏటా 21 మిలియన్ టన్నులకు పెంచాలని నిర్ణయించారు. సుమారు 600 మిలియన్ టన్నులు నిల్వలు ఉండగా, 30 సంవత్సరాల వరకు బొగ్గు ఉత్పత్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు.

**- ప్రభావిత గ్రామాలు ఇవే:**
రామగుండం కోల్ మైన్ ప్రభావిత గ్రామాలివేగా సింగరేణి గుర్తించింది. రామగిరి మండలం రత్నాపూర్, నాగపెల్లి, పన్నూరు, లద్నాపూర్, బుధవారం పేట,రామయ్య పల్లె, కమాన్ పూర్ మండలం వకీల్ పల్లి, జూలపల్లి, ములకలపల్లి గ్రామాలు ప్రభావిత గ్రామాలుగా నిర్ణయించారు.

**- డిసెంబర్-19వ తేదీన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ**
నూతన గనులలో, ఓసీపీ లలో బొగ్గు తవ్వకాలు చేపట్టేటప్పుడు కచ్చితంగా పర్యావరణ పరిరక్షణకు సింగరేణి అనుమతులు తీసుకోవాలి. ఈ క్లియరెన్స్ లేకపోతే అనుమతినివ్వరు. ఈ క్రమంలో రామగుండం కోల్ మైన్ కోసం డిసెంబర్- 19న సెంటనరీ కాలనీలోని జే.ఎన్.టీ.యూ.హెచ్ ఇంజనీరింగ్ కళాశాలలో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తారు. ప్రజల పరిశీలన నిమిత్తం ప్రాజెక్టు యొక్క సమగ్ర నివేదిక, ప్రాజెక్టు వలన పర్యావరణం పై ప్రభావం, పరిరక్షణ ప్రణాళిక కాఫీలు 14 ప్రాంతాల్లో లభ్యమగును.

**- అపోహాలు వద్దు**

**- నరేంద్ర సుధాకర్ రావు, అర్జీ-3 జీ.ఎం**



రామగుండం కోల్ మైన్ పై ఎలాంటి అపోహాలు వద్దు. ఎలాంటి గ్రామాలను తొలగించము. స్టాట్యుటరీ ఇబ్బందులు లేకుండా మెగ మైన్ ఏర్పాటు చేస్తున్నాం. రాజాపూర్ ఒక గ్రామాన్ని తీసుకుంటాం. డిసెంబర్- 19వ తేదీన సెంటినరీ కాలనీ జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో పర్యావరణ పరిరక్షణకు పబ్లిక్ హియరింగ్ ఏర్పాటు చేశాం. అందరూ సహకరించాలి.

## ఎస్ ఆర్ ఆర్ కళాశాలలో డయాబెటిస్ పై అవగాహన సదస్సు

**సూర్య కొత్తపల్లి**



స్థానిక ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ కళాశాల అటానమస్‌లో డయాబెటిస్ పై డయాబెటిస్ డే సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ పాము నికిత డయాబెటిస్ రావడానికి గల కారణాలు నివారణ ఉపాయాలు డయాబెటిస్ 1 డయాబెటిస్ 2 పై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. విభాగాధిపతి డాక్టర్ కే కిరణ్మయి ప్రస్తుత జీవనశైలి కారణంగా మన భారతదేశ యువతలో కూడా డయాబెటిస్ సంఖ్య పెరుగుతుంది. కావున శారీరక శ్రమ ఆహారపు అలవాట్లు వలన జీవిత కాలంలో ఎప్పుడు డయాబెటిస్ రాకుండా చూసుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రావు టి. జి .సి. జి. టి. ఏ సెక్రటరీ సురేందర్ రెడ్డి డాక్టర్ తోట మహేష్ సమత ప్రీతి సాయి చరణ్ పాల్గొన్నారుకళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ, జువాలజీ విభాగాన్ని అభినందించారు.

## మంచి ఆహార అలవాట్లతో మధుమేహానికి అడ్డుకట్ట

**- హుజురాబాద్ లో ర్యాలీ**

**సూర్య, హుజురాబాద్**




ప్రస్తుత సమాజంలో మధుమేహం వ్యాధి బాగా పెరిగిందని, మంచి ఆహారపు అలవాట్లు, వ్యాయామం ఉంటే దానికి అడ్డుకట్ట వేయవచ్చని హుజురాబాద్ డిప్యూటి డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నల్ల నారాయణ రెడ్డిలు అన్నారు. శుక్రవారం ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని హుజురాబాద్ పట్టణంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పలు నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... షుగర్ వ్యాధి ప్రతి ముగ్గురిలో ఇద్దరికి సోకుతుందని, ఆహారపు అలవాట్లు సక్రమంగా లేకపోవడం వల్ల ఇది సంక్రమిస్తుందని అన్నారు. షుగర్ వ్యాధి సోకిన వారు మితా ఆహారం తీసుకోవాలని, శారీరక వ్యాయామం అవసరమని అన్నారు. వైద్యుల సలహా, సూచనలను తప్పనిసరిగా పాటించి వ్యాధిని అదుపులో పెట్టుకోవాలన్నారు. షుగర్ వ్యాధి అదుపులో పెట్టుకోకుంటే కిడ్నీ, కంటిచూపు, ఇతర ఇబ్బందులు వస్తాయని అన్నారు. ప్రభుత్వం ఉచితంగా మందులు ఇస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య, డాక్టర్ జరీనా, హెచ్ఈఓ విజయేందర్ రెడ్డి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రగతికి ప్రభుత్వ పాఠశాలలే పట్టుగొమ్మలు

**- ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్ 06.**



కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య ఆధ్వర్యంలో పేరెంట్స్ టీచర్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య తల్లిదండ్రులు, గ్రామస్తులనుద్దేశించి మాట్లాడారు. పల్లె ప్రగతికి ప్రభుత్వ పాఠశాలలే పట్టుగొమ్మలని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విలువల ఆధారిత విద్యను అందిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలల ఆధ్వర్యంలో సమానత్వం, సమైక్యతను కాపాడే అనేక వినూత్నమైన, సామాజిక చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఫలితంగా పల్లె ప్రాంతాలు క్రమక్రమంగా అభివృద్ధి బాటలో ప్రయాణిస్తున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రజల సొమ్ముతో నడుస్తున్నాయని, తల్లిదండ్రులు, గ్రామస్తులు తాము కష్టించి, సంపాదించిన డబ్బును వృధా చేసుకోకుండా, తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి గుణాత్మక విద్యను పొందాలన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు తప్పదు

**- సిరిసిల్ల టౌన్ సిఐ కృష్ణ**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదని సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ హెచ్చరించారు. సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 57 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడగా, వారిని శుక్రవారం కోర్టులో ప్రవేశపెట్టారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఇన్చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగ్రవాల్ శుక్రవారం పరిశీలించారు. ధాన్యం నిల్వలు పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఇప్పటిదాకా ఎన్ని క్వింటాల్ల ధాన్యం రైస్ మిల్లులకు తరలించారో అధికారులతో ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మారుతీ రెడ్డి, జిల్లా సమాక్య అధ్యక్షురాలు భాగ్యారెడ్డి ఐకేపీ సీసీ, సిఏలు తదితరులు పాల్గొన్నారు.

## వాణి విద్యాలయంలో ఘనంగా చిల్డ్రన్ డే వేడుకలు

**- ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు**

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలోని వాణి-విద్యాలయం హైస్కూల్‌లో శుక్రవారం పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయ పాత్రను పోషించి, చక్కగా విద్యార్థులకు బాధించారు. ప్రతి రాజు దీపాధ్యాయులు ఏ విధంగా శ్రమిస్తారనే విషయాన్ని గుర్తించామని విద్యార్థులు తెలిపారు. వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థుల వేశాధరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం పాఠశాల కంస్పాండెంట్ బద్ధం అనంతరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా గౌరవంతో కూడుకున్నదని, ఉపాధ్యాయులను గౌరవిస్తూ, క్రమ శిక్షతో మెలగాలని, సంఘంలో మంచి పేరు సంపాదించుకునేలా చదవాలని విద్యార్థులకు సూచించారు. ఈ వేడుకల్లో పాఠశాల డైరెక్టర్ పిల్లి మహేశ్, ఉపాధ్యాయ బృంధం పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశా లల్లో స్వయం పరిపాలన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో చిన్నారులు ఉపాధ్యాయ వృత్తిలో తోటి విద్యార్థులకు పాఠాలను భోదించడం పలువురిని ఆకట్టుకుంది.

## ఉపాధ్యాయ వృత్తి నుంచి ప్రాణదాతగా...

**- 108 ఈఎంటి సతీష్ రెడ్డి సేవకు 18 ఏళ్లు...**

**సూర్య, శంకరపట్నం**



అత్యవసర సేవల్లో ప్రాణాధారంగా నిలిచే 108 అంబులెన్స్ వ్యవస్థలో 18 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్న ఈఎంటి గూడూరి సతీష్ రెడ్డి తన వృత్తి జీవితం గురించి పంచుకున్నారు. ఎమ్మెస్సీ, బీఈడీ పూర్తి చేసిన ఆయన కొంత కాలం స్కూల్ లో టీచర్‌గా, కాలేజీలో కూడా ఉపాధ్యాయుడిగా పని చేశారు. అయితే ప్రజలకు ప్రత్యక్షంగా సేవ చేయాలనే కోరికతో 108 సేవలను ఎంచుకున్నట్లు తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న అనేక మంది రోగు లకు ప్రథమ చికిత్స అందించి వారి ప్రాణాలను కాపాడగలగటం తనకు వృత్తిలో అత్యంత సంతృప్తిని ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. గత 18 ఏళ్లలో అంబులెన్స్‌లోనే 41 నార్మల్ డెలివరీలను విజయవంతంగా నిర్వ హించినట్లు సతీష్ వివరించారు. వీరిలో ఇద్దరు మహిళలు 7వ నెలలోనే ప్రసవించిన ప్రత్యేక కేసులు ఉన్నాయని చెప్పారు. మిగతా డెలివరీలు కూడా కాంప్లికేటెడ్ పరిస్థితుల్లో జరగగా, తగిన శ్రద్ధతో వైద్య సహాయం అందించామని వెల్లడించారు. అంబులెన్స్ సేవలను వినియోగించుకున్న రోడ్డు ప్రమాద బాధితులు, గుండె సమస్యలు, శ్వాస సంబంధిత ఇబ్బందులున్న వారు తరచూ తనను గుర్తు చేసుకుని కృతజ్ఞ తలు తెలియ



జేయడం తన సేవలకు పెద్ద గుర్తిం పని సతీష్ రెడ్డి అన్నారు. 108లో పని చేయడం ద్వారా సమా జానికి సేవ చేయాలనే లక్ష్యం నెరవేరిందనే ఆనందం తనకు మరింత బాధ్యతను కలిగిస్తోందని ఆయన పేర్కొన్నారు.

# కాంగ్రెస్ సంబరాలు

**సూర్య బాన్సువాడ**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన సందర్భంగా వర్ని మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సవాలు నిర్వహించారు.మండల కేంద్రం లోని ప్రధాన చౌరస్తాలో బాణా సంచా పేల్చి, పరస్పరం స్వీట్లు పంచుకుంటూ విజయోత్సవాన్ని నిర్వహిం చారు. భారీగా బైక్ ర్యాలీ నిర్వహిస్తూ విజయభేరీ మోగించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా, పీసీసీ డెలిగేట్ డాక్టర్



కూనీపూర్ రాజారెడ్డి మాట్లాడుతూ, ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగినగుణపాఠం చెప్పారు. అభివృద్ధికి ఓటు వేసిన ప్రజలకు ధన్యవాదాలు. ఈ విజయానికి కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు ప్రత్యేక ధన్య వాదాలు అనిపేర్కొన్నారు.కార్యక్రమంలో నేమాని వీర్రాజు, సొసైటీ చైర్మన్ సాయిబాబా, మహమ్మద్ భారీ, గంగా ప్రసాద్, కళాలగిరి, వెలగపూడి గోపాల్, అజయ్, కిషన్, నరేడ్ల సాయిలు, కొత్తల్ల రాములు, అహ్మద్, చంద దత్తు, బాలాగౌడ్, రమేష్ గౌడ్, గజ్జల సాయులు, మారుతి, భీమాశంకర్, సత్తర్, పెద్ద సాయులు, గఫర్, యునుస్, మొగులయ్య, చందు, కాశీ, కన్నెరామ్, సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి పట్టుబడిన వారికి భారీ జరిమానా

**సూర్య- నవీపేట్**

పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన నలుగురిలో ఇద్దరికీ 7 రోజులు జైలు శిక్ష మరో ఇద్దరికి భారీ జరిమానా విధించినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన తడగాంకు చెందిన నీరడి సాయన్న, రెంజల్ మండలం నీల గ్రామానికి చెందిన పుల్లె సాయిలు, రెంజల్ మండలం వీరన్నగుట్ట గ్రామానికి చెందిన జాదవ్ గణేష్, నిర్మల్ జిల్లా బైంసా కు చెందిన రషీద్ అహ్మద్ లను శుక్రవారం కోర్టులో హాజరుపరచగా స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ బేగం నీరడు సాయన్న, పుల్లెల సాయిలు కు ఏడు రోజుల చొప్పున జైలు శిక్ష విధించగా జాదవ్ గణేష్ కు రూ. 10 వేలు, రషీద్ అహ్మద్ కు రూ. 12 వేల చొప్పున భారీ జరిమానా విధించి నట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నూతన మోటార్ వెహికల్ చట్టం ప్రకారం మొదటిసారి డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే రూ. 10 వేల జరిమాలతో పాటు ఆరు నెలల వరకు జైలు శిక్ష విధించబడుతుందని రెండోసారి పట్టుబడితే రూ. 15 వేల జరిమానా లేదా ఆరు నెలల జైలు లేదంటే రెండింటిని విధించే అవకాశం ఉంటుందని తెలిపారు.

## క్రిసెంట్ స్కూల్లో ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



భారతదేశ తొలి ప్రధాని పండిత్ జవహర్లాల్ నెహ్రూ జన్మదిన సందర్భంగా చిల్డ్రన్స్ డే వేడుకలలో భాగంగా రోల్ మోడల్ డే వేడుకలు కాల్వ శ్రీరాంపూర్ లోని క్రి సెంట్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిసెంట్ పాఠశాలల చైర్మన్ సయ్యద్ వజహతుల్లా ఆయాజ్ సీఈవో సయ్యద్ తహ బిలాల్ ఎండి జమీరుద్దీన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.తదనంతరం చిన్నారులు ప్రముఖ వ్యక్తుల యొక్క వేషధారణలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ జీవితంలో కష్టపడి ఇలాంటి ప్రముఖమైన వ్యక్తుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని వారిలాగా మీరు కూడా ఉన్నతమైన స్థానాన్ని అధిరోహించి సమాజానికి నీతి న్యాయంతో సేవలు అందించాలని విద్యార్థులకు బోధించారు. అలాగే జవహర్లాల్ నెహ్రూ భారతదేశానికి చేసిన సేవలు వెలకట్టలేనివని ఆయనను ఆదర్శంగా తీసుకొని మీరు ఉన్నతమైన స్థానంలో ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు, నృత్యాలు చేసి అందర్నీ ఆకట్టుకున్నారు. వీటితోపాటు ఆట పాటలలో ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎండి జాఫర్,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు

**సూర్య - సుల్తానాబాద్**



స్వతంత్ర పోరాట యోధుడు, భారత దేశ తొలి ప్రదాని పండిత్. జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని నెహ్రూ విగ్రహానికి ఎమ్మెల్యే విజయ రమణారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తొలి ప్రధాని గా భారత దేశ అభ్యున్నతి కోసం కృషి చేసిన గొప్ప నాయకుడు నెహ్రూ అని ఆయన సేవలను కొనియాడారు. పిల్లలంటే నెహ్రూ కు ఇష్టమని, నెహ్రూ జయంతి రోజున బాలల దినోత్సవం జరుపుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, పన్నాల రాములు, సాయిరి మహేందర్, దన్నాయక్ దామోదర్ రావు, కందుకూరి ప్రకాష్ రావు, గాజుల రాజమల్లు, అమిరిశెట్టి తిరుపతి, గాదాసు రవి పాల్గొన్నారు.

## విద్యార్థులకు టి షర్ట్స్ అందజేత

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం మిర్జంపేట్ జెడ్ పి హెచ్ ఎస్ విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన పచ్చిక కేశవరెడ్డి సుమారు రూ 25 వేల రూపాయల విలువచేసే టి షర్ట్స్ లను స్థానిక నాయకులు మాజీ ఎంపీటీసీ పోశాల సదానందం చేతుల మీదుగా అందజేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలని పచ్చిక కేశవరెడ్డికి పుల్లూరి సాగర్ కోరగా 36 మంది విద్యార్థులకు టీ షర్ట్స్ అందించడం పట్ల పలువురు కేశవరెడ్డిని అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పోషాల సదానందం గౌడ్, పుల్లూరి సాగర్, ప్రధానోపాధ్యాయురాలు మాధవి, ఉపాధ్యాయులు లక్ష్మీపతి, రవి, వెంకటేష్, కేక్కర్లా తిరుపతి, పుల్లూరి కుమార్, కోడిదల రాజు, మంద రవి, కునూరి బబ్బులు, మంద సతీష్, కునూరి ప్రదీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో రేకుర్తి ఐ హాస్పిటల్ సౌజన్యంతో మానేర్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ వైద్య శిబిరంలో 85 మందికి కంటి పరీక్షలు చేయగా అందులో 40 మంది కి ఆపరేషన్ అవసరం ఉన్నట్లు టెక్నీషియన్ గుర్తించారు. వారిలో నుండి 10 మందిని రేకుర్తి ఆస్పత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ లయన్ సింహరాజు కోదండ రాములు లయన్ రమేష్ లయన్ ఆర్ సి జగదీశ్వర చారి మానేర్ లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ శంకర్ గౌడ్ లయన్ బొద్దు ల సత్యం ఆరెల్లి రమేష్ సుంకం మల్లారెడ్డి నక్కల కొమురయ్య నాగుల నారాయణ గ్రామ పంచాయతీ కార్యదర్శి శంకర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జూబ్లీ హిల్స్ గెలుపుతో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**సూర్య సుల్తానాబాద్**



జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ బంపర్ మెజార్టీతో గెలవడం పట్ల సుల్తానాబాద్ పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. టపాసులు కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఈ విజయంతో కాంగ్రెస్ పార్టీలో జోష్ పెరిగిందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు స్వీకరించిన జూబ్లీ హిల్స్ ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అన్నారు. ఎమ్మెల్యే విజయ రమణారావు ఆధ్వర్యంలో స్థానిక నాయకులు హైదరాబాద్ లో ప్రచారంలో నిర్వహించారని అన్నారు. ఈ సంబరాల్లో జిల్లా గంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశ్ రావు, సింగిల్విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, నాయకులు వేగోలం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, దన్నాయక్ దామోదర్ రావు, గాజుల రాజమల్లు, సాయిరి మహేందర్, పన్నాల రాములు, అమిరిశెట్టి రాజలింగం, పడాల అజయ్ గౌడ్, అమీనొద్దీన్, గుర్రం రాజయ్య, మూల సత్యం గౌడ్ తో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**సూర్య- సుల్తానాబాద్**



బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో మూడు రోజులపాటు సాంస్కృతిక, కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు పాటలు, నృత్యాలు, నాటికలు, క్విజ్, డ్రాయింగ్ పోటీలు వంటి విభిన్న కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల ఆవరణ లో ఆనందోత్సాహాలతో. ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ఆటపాటలతో సరదాగా గడిపారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ పిల్లలు దేశ భవిష్యత్తు. వారిలోని ప్రతిభను వెలికితీయడం, సృజనాత్మకతను పెంపొందించడం మన అందరి బాధ్యత అని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాలల దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



శ్రీవాణి ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజున బాలల దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గూళ్ళ లక్ష్మణ్ కుమార్, ప్రిన్సిపాల్ గూళ్ళ మానస బాలల దినోత్సవ ప్రాముఖ్యత, భారత తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ సేవల గురించి ప్రసంగించారు.ఈ వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్లో చిన్నారులు శ్రీ మహా విష్ణువు, సరస్వతి దేవి, స్పైడర్మ్యాన్, సోలార్ సిస్టమ్, పండ్లు, కూరగాయలు, చేప, డ్రాగన్, పోలీసు, డాక్టర్ తదితర పాత్రధారణలతో అందర్నీ ఆకట్టుకున్నారు. అనంతరం కొందరు విద్యార్థులు తమ ప్రతిభా ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు.బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో ముందుగా హ్యాండ్రైటింగ్ , డ్రాయింగ్ , స్టోరీ టెల్లింగ్ , షో& టిల్ , రైమ్స్ , మొత్తం 50 పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు, అలాగే SA-I పరీక్షల్లో ప్రతిభ చూపిన వారికి ప్రశంసా పత్రాలు, పతకాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పోషకులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆయిల్ ఫామ్ పంటలపై అవగాహన సదస్సు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ఆయిల్ ఫామ్ పంట సాగు విస్తీర్ణం పెంచదం కోసం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయ ఉద్యాన సహకార శాఖ ఆధ్వర్యంలో కునారం రైతు వేదికలో ఆయిల్ పామ్ పంట సాగు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా కునారం ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ గజవెల్లి పురుషోత్తం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తమ పరిధిలోని గ్రామాల్లో ఈ రబి కాలనికి 100 ఎకరాల్లో పామాయిల్ పంట సాగు చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. రైతులు కొత్తతరం పామాయిల్ పంటను సాగు చేసి అధిక లాభాలు పొందవచ్చని తన సొసైటీ పరిధిలో ఉన్న రైతులు ముందుకు రావాలని కోరారు. ఆయిల్ పంట సాగు చేసే రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని పండించిన పంటను అమ్ముకోవడానికి ఎటువంటి ఇబ్బందులు ఉండని పంట ఆయిల్ పామ్ పంట అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండల్ లో 400 ఎకరాలకు పైగా పామాయిల్ పంట సాగు చేపదుతున్నారని రానున్న రోజుల్లో అధిక మొత్తంలో ఈ పంటను రైతులు సాగు చేయాలని ప్రాథమిక సంఘం చైర్మన్ పురుషోత్తం పేర్కొన్నారు. ఉద్యాన విస్తరణాధికారి రాజశేఖర్ మాట్లాడుతూ ఉద్యానవన శాఖ నుండి రైతులకు 90 శాతం సబ్సిడీతో మొక్కలు అందిస్తున్నామని 100% సబ్సిడీతో ఎస్సీ ఎస్టీ రైతులకు డ్రిప్పు పరికరాలు, బీసీ సన్న చిన్న కారు రైతులకు 90% సబ్సిడీతో ఆయిల్ పామ్ పంటకు డ్రిప్పును అందిస్తున్నామని ఆయిల్ పామ్ పంట సాగు చేసే రైతులకు నాలుగు సంవత్సరాలు ఉద్యాన శాఖ నుండి ప్రతి సంవత్సరం ప్రోత్సాహం అందుతుందన్నారు. పండించిన పంట అమ్ముకోవడానికి 6 నుంచి 8 నెలల్లో ఆయిల్ ఫాం ఫ్యాక్టరీ ప్రారంభమవుతుందని ప్రస్తుతానికి మార్కెట్లో టన్నుకు ఆయిల్ ఫామ్ గెల్ల ధర 19,700 రూపాయలు ఉందని



తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దొంకన మొగిలి, మాజీ ఎంపీటీసీ సాధనవేన కొమురయ్య,మాజీ పిఎసిఎస్ చైర్మన్ సమ్మయ్య, కూనరం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి సంకీర్తన, ప్రాథమిక సహకార సంఘం కార్యనిర్వాహక అధికారి విజేందర్, ఆయిల్ ఫామ్ అధికారి అజయ్, ప్రజా ప్రతినిధులు రైతులు కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

# సహకార సంఘాలతో మెరుగైన రైతుల ఆర్థిక స్థితిగతులు.

## - పిఎసిఎస్ చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

సహకార సంఘాలతో రైతుల ఆర్థిక స్థితిగతులు మెరుగు పడ్డాయని కాల్వ శ్రీరాంపూర్ పిఎసిఎస్ చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ లు అన్నారు. శుక్రవారం అఖిలభారత సహకార వారోత్సవాల సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో 70 వ సహకార సంఘం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ లు హాజరయ్యారు. సహకార సంఘం ఏడు రంగుల జెండాను చైర్మన్ రామచంద్రారెడ్డి ఎగురవేసి సహకార సంఘ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు లేనిదే సహకార సంఘం లేదని రైతుల ద్వారానే సహకార సంఘాలు బలోపేతం అవుతున్నాయన్నారు. అఖిల భారత సహకార వారోత్సవాలు వారం రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. భారత తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ ఆయన



పుట్టినరోజు సందర్భంగా సహకార సంఘాలను స్థాపించారని, నవంబర్ 14 నుండి 20 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామీణ భారత్ సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే సహకార విధానమే చక్కటి మార్గమని అందుకు తగ్గ బడ్జెట్ కేటాయింపుతో సహకార రంగాన్ని చైర్మన్ కొండూరు రవీందర్రావు ఆధ్వర్యంలో అభివృద్ధి వైపు నడుస్తున్నాయన్నారు. సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులందరికీ రుణాలు మరియు బ్యాంకు పరంగా, సొసైటీ పరంగా రైతులకు ఎంతగానో సేవలు అందించామన్నారు. రైతులకు సొసైటీ ఆధ్వర్యంలో ఎరువులు విత్తనాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గాజుల వేన సదయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ కామిడి సంధ్య వెంకట్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, మాజీ సర్పంచులు మాదాసి సతీష్, ఎండి ఖలీముద్దీన్, కే డి సి సి బ్యాంక్ మేనేజర్ కరుణశ్రీ, మాజీ మార్కెట్ చైర్మన్ జిన్న రామచంద్రారెడ్డి, డైరెక్టర్ కేతిపల్లి నరసింహారెడ్డి,సీఈవో కొల్లేటి శ్రీనివాస్, పింగిలి మల్లారెడ్డి, ఆరెల్లి శ్రీనివాస్, యాట శ్రావణ్ కుమార్, ముస్కు రాజు, ఎరబాటి రవి, పైడిపెల్లి ఆశ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ లో ఘనంగా పిల్లల దినోత్సవ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ పాఠశాలలో శుక్రవారం జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాలలో నెహ్రూ వేషధారణ లో ఉన్న పిల్లలతో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పిల్లలకి మరింత జ్ఞానం ఇవ్వడం కోసం బాగా ప్రిపేర్ అవుతారని, అప్పుడు మాత్రమే తరగతి గదులలో మరింత బాగా బోధిస్తారని అన్నారు. స్వయం పాలన దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయుల కష్ట నష్టాలు మీకు అర్థమైతాయని అన్నారు. ఈ సందర్భంగా పరీక్ష ఫలితాల్లో మంచి ఫలితాలు సాధించిన పిల్లలకు, కరాటేలో పతకాలు, అండర్ - 14 షాట్ పుట్ లో రాష్ట్రస్థాయికి ఎంపికైన 9వ తరగతి చిట్యాల శ్రేయస్ లను సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రగతి పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

**సూర్య,రాయికల్**

రాయికల్ లోని ప్రగతి పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి సుధవేణి నాగరాజు పాఠశాల యాజమాన్యానికి పాదపూజ చేసి గురువుల పట్ల గల గౌరవాన్ని చాటుకున్నారు.పాఠశాల పదో తరగతి విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా తరగతులు నిర్వహించడం ఆకర్షణగా నిలిచింది.బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల ఆధ్వర్యంలో 30 మంది పేదవారికి అన్న ప్రసాదం పంపిణీ చేయగా,చిన్నారుల కోసం వెల్ బేబీ షో, మ్యాజిక్ షో అందరిని ఆకట్టుకున్నాయి.విభిన్న పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులు ప్రిన్సిపాల్ బాలె శేఖర్, కరస్పాండెంట్ జయశ్రీ,అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్ చేతుల మీదుగా ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ బాలల దినోత్సవం మా పాఠశాలలో కేవలం వేడుక మాత్రమే కాదు,పిల్లల్లో సేవాభావం,క్రమశిక్షణ, సృజనాత్మకత పెంపొందించే మంచి అవకాశం అన్నారు.పూర్వ విద్యార్థులు తిరిగి వచ్చి పాఠశాలకు గౌరవం చాటడం గర్వకారణం అన్నారు.భవిష్యత్తులో మరింత నూతన కార్యక్రమాలతో పిల్లల్లో ప్రతిభను వెలికితీయడానికి కృషి చేస్తాం అని ఆయన అన్నారు.వేడుకల్లో ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రెడ్డిపల్లి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

### - దాతల చేయూత..!

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం రెడ్డిపల్లి ఎంపియుపిఎస్ పాఠశాలలో భారతదేశ మొదటి ప్రధాని చాచా నెహ్రూ జయంతి సందర్భంగా స్వయం పరిపాలన దినోత్సవంను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ?ఈ సందర్భంగా విద్యార్థులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు దాతలు ముందుకు వచ్చారు. పోతుల నర్సయ్య, మాడ కరుణ, మాజీ ఉప సర్పంచ్ మాడ విజయేందర్ రెడ్డి ముగ్గురు కలిసి సుమారు రూ. 50 వేల విలువైన వస్తువులను పాఠశాలకు అందించా రు.?వాటర్ ప్యూరిఫైయర్ (త్రాగునీటి శుద్ధి యంత్రం), ?విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు, ?షూస్, ?బెల్టులు, ?ఐడీ కార్డులు అందజేసి వాటర్ ప్యూరిఫైయర్‌ను ఈ సందర్భంగా ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ లో పాఠశాల అధ్యాపకులు దాతలను శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ రెడ్డిపల్లి పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ అంది స్తామని, అవసరాలుంటే సంప్రదించవచ్చని తెలిపారు. రాబోయే రోజుల్లో పాఠశాల అభివృద్ధిని తమ బాధ్యతగా తీసుకుంటామని పేర్కొన్నారు.? ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం దేవసాని పద్మ, విశిష్ట అతిథులుగా ఎంఈఓ శోభారాణి, శ్రీనివాస్, కాంప్లెక్స్ హెచ్‌ఎం. అకాడమిక్ మానిట రింగ్ కో ఆర్డినేటర్ అశోక్ రెడ్డి, కరీంనగర్ విలీన విద్య కో ఆర్డినేటర్ (సమగ్ర శిక్ష) ఆంజనేయులు, (ఏపిపిసి) అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రమణ, అతిథులుగా రెడ్డిపల్లి కార్యదర్శి హరీష్ పాల్గొన్నారు.

## చికెన్ మార్ట్ ను ప్రారంభించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల పట్టణంలోని తీన్ ఖని చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన జగిత్యాల చికెన్ మార్ట్ ను మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా టిడబ్ల్యూజెఎఫ్ అధ్యక్షులు మహ్మద్ ఇమ్రాన్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా జగిత్యాల చికెన్ మార్ట్ నిర్వాహకులు ఆసిమ్ సవాన్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జగిత్యాల జిల్లా టిడబ్ల్యూజెఎఫ్ అధ్యక్షులు మహ్మద్ ఇమ్రాన్ లను నిర్వాహకులు ఆసిమ్ సవాన్ శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మోసిక్ 99టీవీ రిపోర్టర్ నాయకులు బారీ, నేహాల్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మొలంగూర్ సెంటర్‌లో బాలల దినోత్సవం నిర్వహణ

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండలంలోని మొలంగూర్ సెంటర్‌లో శుక్రవారం సూపర్ వైజర్ పద్మ ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, వారి ఆరోగ్యం కోసం సరైన పోషకాహారం అత్యంత అవసరమని పేర్కొన్నారు. తల్లులు పిల్లలను అంగన్ వాడికి నిరంతరం పంపించాలని, అక్కడ ఆటపాటల ద్వారా పిల్లలకు ప్రాథమిక విద్య అందుతుందన్నారు.అంగన్ వాడిలో లభించే కార్యకలాపాలు పిల్లల మానసిక వికాసానికి తోడ్పడతాయని ఆమె తెలిపారు. హెల్త్ సూపర్ వైజర్ సరోజన మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం కుటుంబ ఆరోగ్యానికి పునాది అని చెప్పారు. మహిళలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం, అంగన్ వాడి టీచర్, ఆశా వర్కర్లు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు

**సూర్య, మల్యాల**

జూబ్లీహిల్స్ లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీ తో విజయం సాధించడంతో మండల కేంద్రం అంగడి బజార్లో శుక్రవారం కాంగ్రెస్ శ్రేణులు టపాకాయలు కాల్చి మిఠాయిలు పంపిణీ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి కాంగ్రెస్ పార్టీ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ మల్యాల సింగిల్ విండో చైర్మన్ ముత్యాల రామలింగారెడ్డి కాంగ్రెస్ నాయకులు దారం ఆదిరెడ్డి వెల్మ లక్ష్మారెడ్డి యువజన మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి నేరెళ్ల సతీష్ రెడ్డి మ్యాక లక్ష్మణ్ ముత్యాల నరసింహారెడ్డి తాళ్ల హరినాథ్ దూడం రామాంజనేయులు బట్టు విజయ్ యువజన మండల ఉపాధ్యక్షులు నాగులపేట సంజీవ్ తదితరులుపాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ గెలుపు కాంగ్రెస్ అభివృద్ధికి మలుపు

**సూర్య, వీణవంక**

జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ బంపర్ విక్టరి సాధించిన సందుకుగాను వీణవంక మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ సెంటిమెంట్ తో బిఆర్ఎస్ ఎన్ని రాజకీయాలు చేసినా జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని, జూబ్లీహిల్ ఎన్నికల్లో గెలవడం ద్వారా అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ మరింత బాధ్యత పెరిగిందని, రాష్ట్రంలో అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని మరోసారి రుజువైందని తెలిపారు.